వరద..గో'దారి'

సముద్రంలోకి 1,82,034 క్యూసెక్కుల నీరు... 5లో



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
సోమవారం 21 ఆగస్టు 2017 • 12



ఎన్నికల స్పెషల్ 7

బ్రదర్! విజయం మనదే!

కాకినాడలో మున్సిపల్ ఎన్నికల సందడి

7 రోజుల్లో..

ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ

29న ఎన్నికలు..
27న ప్రచారానికి ఆఖరిరోజు..
21-8-17.. నేడు సోమవారం..
ఓటర్లకు ఎవరు ఏమి చెప్పుకుంటారో..
ఎవరు ఏమి హామీలిస్తారో..
ఎవరు ఎవరిని తీసుకువస్తారో..
ఏ సెంటర్‌లో..సభలు పెడతారో..
ఎలక్షన్ ఫైట్‌కి. ఇక
7.. రోజులే మిగిలి ఉంది..

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో ప్రధాన రాజకీయపార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు ప్రచారంలోకి దిగారు. ఆదివారంఉదయం 10వ వార్డులో పౌర సరఫరాలశాఖ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, చినరాజప్ప టీడీపీ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించారు. 9వ వార్డులో దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు, జిల్లా మంత్రి చినరాజప్ప బీజేపీ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించారు. 39వ వార్డులోనూ మాణిక్యాలరావు ప్రచారం చేశారు.

ఈనెల 29న ఎన్నికలు జరుగుతుండగా.. 27వ తేదీ నాటికే ప్రచారానికి గడువు ముగుస్తుంది. అంటే ఇంకా కేవలం వారం రోజులే ప్రచారానికి అవకాశం ఉండటంతో ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులతోపాటు.. బీఎస్పీ, ఇండిపెండెంట్లు తమ వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

కాకినాడలో జోరందుకున్న ఎన్నికల ప్రచారం

ఇంటింటికి వెళుతున్న టీడీపీ, వైసీపీ అభ్యర్థులు

17 వార్డులకే పరిమితమైన కాంగ్రెస్

అభివృద్ధే టీడీపీ ఎజెండా.. స్మార్ట్‌సిటీగా కాకినాడను ఎంపిక చేయించడంలో, రూ 400 కోట్ల వరకు అభివృద్ధికి నిధులు రప్పించడంలో టీడీపీ ప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరించిందని.. గతంలో ఎన్నడూలేనిరీతిలో కాకినాడ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామంటూ అభ్యర్థులు ప్రచారం చేసుకుంటున్నారు. స్మార్ట్‌సిటీగా ఉన్న కాకినాడలో ఈ అభివృద్ధి కొనసాగాలన్నా, మరింత అభివృద్ధి జరగాలన్నా టీడీపీకి ఓటేయాలంటూ అభ్యర్థులు వ్యక్తిగతంగా, నేతలు పార్టీ తరపున విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.

విమర్శలే ప్రధానాస్త్రాలుగా వైసీపీ.. టీడీపీ హయాంలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువ జరిగిందంటూ వైసీపీ విమర్శనాస్త్రాలతో ప్రచారం సాగిస్తోంది. టీడీపీ ప్రజాప్రతినిధులు,వారి బంధువులు అక్రమాలకు పాల్పడుతున్నారని,పేదలకు దక్కాల్సిన సంక్షేమ (మిగతా 11)



సంక్షేమ పథకాలను..క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలి..

విలేకరుల సమావేశంలో ఆర్థికమంత్రి యనమల



అన్నీ సానుకూల పవనాలే..సమన్వయంతో పనిచేయాలి

9వ డివిజన్‌లో మంత్రి మాణిక్యాలరావు ప్రచారం



వర్షం వచ్చినా.. ప్రచారంలో ముందడుగు

హోంమంత్రి చినరాజప్ప



అమ్మా! మీరే గెలిపించాలి

వైసీపీ ప్రచారంలో విజయసాయిరెడ్డి

లోపలి పేజీల్లో



ప్రచారం తప్ప..ఆదరణ లేని

మట్టి..గణపతి

పూజలు అందుకోవడానికి రెడీ అవుతున్న వినాయక విగ్రహాలు మట్టితో చేసే తయారీదారులకు ఉపాధి కరువు... 6లో



పోలవరం ప్రాజెక్టు నమూనా

పోలవరం పునరావాసంపై ..

భరోసా ఏది?

ఐటీడీఏ పీవోకు ప్రాజెక్టు పరిపాలన అప్పగించడంతో
గిరిజనుల్లో సన్నగిల్లిన విశ్వాసం
పునరావాస ప్రణాళికపై స్పష్టత లేకపోవడంతో ఆందోళన
ఎవరికి తమగోడు చెప్పుకోవాలి: గిరిజన నిర్వాసితుల ఆవేదన

రంపచోడవరం.. వివరాలు..11

ఇదే భగవత్ సేవ..



రెండుచేతులూ లేని భక్తురాలికి ప్రసాదం తినిపిస్తున్న ఆలయ సేవకుడు నాని

నిజమైన 'సేవకుడు'

అతని పేరు నాని.. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి సేవకుడు.. రెండూ చేతులూ లేని ఒక భక్తురాలు.. ప్రసాదం తినలేకపోతుంటే.. నాని.. ముందుకు వచ్చి ప్రసాదం తినిపించి అందరి అభినందనలు అందుకున్నాడు..

వివరాలు..11 లో



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో ఆదివారం 1771 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.16లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.87వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.
- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	20
ఓల్డ్‌సీసీ	47	16
న్యూసీసీ	47	11
ప్రకాశ్‌సదన్	86	22
ఎస్‌జీహెచ్	59	25
హరిహరసదన్	140	105
సత్యనికేతన్	60	35
వనదుర్గ	12	6



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి ఆదివారం 955మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.47154 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.19823 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	84
రిటైల్	99
విత్‌స్కిన్	139
స్కిన్‌లెస్	163

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.59
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.59

‘ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీస్’ యాప్

డౌన్ లోడ్ చేసుకోండి!

- ‘లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్’తో దొంగతనాలకు అడ్డుకట్ట
- యాప్‌లో పోలీస్ వాచ్ రిక్వెస్ట్‌తో సీసీ కెమెరాల అమరిక
- నేరాలు తగ్గించవచ్చంటున్న పోలీసులు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం అర్బన్ జిల్లాలో విపరీతంగా పెరుగుతున్న ఇళ్ల దొంగతనాలను అరికట్టేందుకు ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ వినియోగంపై అర్బన్ జిల్లా పోలీసులు దృష్టి కేంద్రీకరించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఈ యాప్‌ను ఎక్కడికక్కడ ఆయా జిల్లాల ఎస్పీలు అధికారికంగా ప్రారంభించారు. రాజమహేంద్రవరం అర్బన్‌లో కూడా ఇటీవల ఎస్పీ రాజకుమారి ‘లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్’ను ప్రారంభించారు. ఆశించినస్థాయిలో రిజిస్ట్రేషన్లు కాకపోవడంతో ఇప్పుడు అర్బన్ జిల్లా పోలీసుల దృష్టి ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతివ్యక్తి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నారు. అర్బన్ జిల్లా పరిధిలో ఉన్న 11 పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో సగటున నెలకు 10 నుంచి 15 దొంగతనాల కేసులు నమోదవుతున్నాయి. వీటిలో ఇళ్ల దోపిడీలవే ఎక్కువ ఉంటున్నాయి. ప్రజలకు ఎన్నిసార్లు అవగాహన కల్పించినా ఊరు వెళ్లే సమయంలో పోలీసులకు సమాచారం అందించకపోవడంవల్ల ఆ ఇంటిపై నిఘా కొరవడి దోపిడీలు జరిగే పరిస్థితి. వీటన్నింటికీ అడ్డుకట్ట వేసేందుకే ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను ప్రవేశపెట్టారు. ఇప్పుడు పోలీస్ కానిస్టేబుల్స్ ఎల్‌హెచ్‌ఎంఎస్ రిజిస్ట్రేషన్‌లపై దృష్టి కేంద్రీకరించారు. ఒక్కొక్క కానిస్టేబుల్ సగటున 20మందితో ఈ యాప్ డౌన్‌లోడ్ చేయించి రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. ఎవరికి వారు బాధ్యతాయుతంగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అర్బన్ ఎస్పీ రాజకుమారి కోరుతున్నారు.

ఇప్పటివరకు అర్బన్ జిల్లాలో 250 రిజిస్ట్రేషన్లు అయినట్టు తెలిసింది. మరిన్ని రిజిస్ట్రేషన్‌లు చేయించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్‌లు లేనివారు ఊరు వెళ్తే వారి ఇంటిపై పోలీసులు నిఘా ఉంచేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 94932 06335 నెంబరుకు ఫోన్ చేసి సమాచారమివ్వాలని పోలీస్‌లు కోరుతున్నారు. ఇది కేవలం అర్బన్ జిల్లాలో మాత్రమే.



ఇళ్లలో అమర్చే సీసీ కెమెరాలు

● యాప్ డౌన్‌లోడ్ చేసుకునే విధానం

ఆండ్రాయిన్ ఫోన్ కలిగిన వారు ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అందులోని సంబంధిత ఇంటి యజమాని, అద్దెకున్న వారి పేరు, డోర్ నెంబరు, పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును ఆన్‌లైన్‌లో ఫిల్ చేసి ఎంటర్ చేయాలి. అప్పుడు ఒక ఐడీ నెంబర్ వస్తుంది. ఆ నెంబర్‌ను గుర్తుంచుకోవాలి. రిజిస్ట్రేషన్ అయిపోగానే సంబంధిత వ్యక్తి పోలీస్ ఎల్‌హెచ్‌ఎంఎస్ సిస్టమ్‌లోకి ఎంటర్ అయినట్టే. వారు ఎప్పుడైనా ఊరు వెళ్లేటప్పుడు రిక్వస్ట్ పోలీస్ వాచ్ అనే ఆప్షన్ ద్వారా ఎప్పటినుంచి ఎప్పటివరకు ఊళ్లో ఉండరో సమాచారమిస్తే సీసీ కెమెరాను సంబంధిత వ్యక్తి ఇంట్లో విలువైన వస్తువులు ఉన్న బీరువా, లాకరుకు సమీపంలో ఉచితంగా పోలీసులే ఏర్పాటు చేస్తారు. ఇల్లు లాక్ చేసి ఉండగా ఈ సీసీ కెమెరా ఉన్న గదిలో ఎటువంటి కదలిక జరిగినా వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో బజర్ మోగుతుంది. పోలీసులు అలెర్ట్ అయి ఐదు నిమిషాల్లో సంఘటనా స్థలానికి చేరుకుంటారు. దీనివల్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేయవచ్చు.

ముద్రగడను మళ్లీ అడ్డుకున్న పోలీసులు

మూడోరోజు నిరసన దీక్షలో కూర్చున్న పద్మనాభం.. తండోపతండాలుగా తరలివచ్చిన కాపులు

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఛలో అమరావతి నిరవధిక పాదయాత్రను ఆదివారం కూడా పోలీసులు యథావిధిగా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ముద్రగడ మూడోరోజు నిరసన దీక్షా శిబిరంలో కూర్చుని ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉదయం నుంచి ఇతరజిల్లాలనుంచే కాకుండా భారీ సంఖ్యలో కాపులు కిర్లంపూడి వచ్చి నిరసన దీక్షలో కూర్చుని మద్దతు పలికారు. కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి డాక్టర్ దట్టా రామచంద్రరావు, సాంబశివరావు, గాంధీ ముద్రగడను కలిశారు. రాజుపాలెం నుంచి భారీ సంఖ్యలో మహిళలు చంద్రబాబు వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ కిర్లంపూడి చేరుకున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ధర్మవరం కాపులు చక్కపల్లి సత్తిబాబు, సానా నూకరాజు నాయుడు, జువ్వల సత్తిబాబు, కొండబాబు, సోమరాజు తదితరులు కిర్లంపూడిలో మెయిన్‌రోడ్డుపై ధర్నా చేపట్టారు. మలకల చంటి ఆధ్వర్యంలో నల్లజెండాలతో కాపు యువత బైక్ ర్యాలీ చేపట్టింది. రెండెడ్ల బండిపై కూడా కిర్లంపూడి వచ్చి ముద్రగడకు మద్దతు తెలిపారు. అనంతరం కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, గౌతు స్వామి, ఆరేటి ప్రకాశ్, గుండా వెంకటరమణ, తాతాజీ, నల్లా విష్ణుమూర్తి మాట్లాడుతూ కాపులంతా 13 నియోజకవర్గాల్లో పలు వినూత్నమైన నిరసనలు తెలపాలని సూచించారు.




మద్దతుదారులనుద్దేశించి మాట్లాడుతున్న ముద్రగడ

చంద్రబాబు కుర్చీ కింద కాపు ఉద్యమ సెగ ఉండాలి: ముద్రగడ

సీఎం చంద్రబాబు మంచం, కుర్చీ కింద నిత్యం కాపు సెగ తగులుతుండాలని ముద్రగడ పద్మనాభం అన్నారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరసన దీక్షలో కూర్చున్న ముద్రగడ సాయంత్రం 5గంటల అనంతరం మాట్లాడారు. చింతనిప్పు మంటలా ఉండాలని, తాటాకు మంటలా కాకూడదన్నారు. చంద్రబాబు తప్పుడు ఆలోచనలు చేయవద్దని, 2014లో ఆయన ఇచ్చిన హామీ మరిచిపోయి పోలీసులతో ఎదురుదాడి చేయడం, కాపు జాతిని అణిచివేయడం, బ్రిటిష పాలనలో కూడా ఈవిధమైన పరిపాలన లేదని అలా ఉంటే బ్రిటిషువారి కాళ్ల కింద బతికేవారమని జాతిపిత మహాత్మగాంధీ స్వాతంత్ర్యంకోసం జెండా ఎగురవేస్తే వారు దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించారన్నారు. కాపు జాతిలో జనాభా తక్కువ ఉన్నట్లు జాతిలో చాలామందికి ఆస్తులున్నాయి, ఉద్యోగాలున్నాయని తప్పుడు నివేదికలు వచ్చినట్లు అక్కడక్కడ వార్తలు వినిపిస్తున్నాయన్నారు. వారు జాతిని ఎక్కువ మొత్తంలో చూపించి తమ జాతిని తక్కువగా చూపించే ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. రాబోయేరోజుల్లో చంద్రబాబుకు బుద్ధి చెప్పాలంటే ఉద్యమ తీవ్రత పెంచాలన్నారు. రాజుపాలెం గ్రామం నుంచి మహిళలు భారీసంఖ్యలో ర్యాలీగా ముద్రగడను కలిసి సంఘీభావం తెలిపారు. గణేశుల లక్ష్మణరావు ఆధ్వర్యంలో మహిళలు దేవాలయాల్లో ముద్రగడ పాదయాత్ర అనుమతి కోరుతూ పూజలు నిర్వహించారు.

పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని వ్యక్తి మృతి

తుని: విశాఖ జిల్లా బయ్యవరం, నరిశింగబిల్లి మధ్యలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి ఆదివారం మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. అతడికి 60ఏళ్ల వయస్సు ఉంటుందని వారు చెప్పారు. రైలు రావడాన్ని గమనించ కుండా అతడు పట్టాలు దాటే సమయంలో ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆస్పత్రిలో భద్రపర్చామన్నారు. మృతుడి వివరాల కోసం స్థానిక జీఆర్పీ పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని రైల్వే హెచ్‌సీ సింహాచలం తెలిపారు.



గుర్తుతెలియని మృతదేహం

కారు ఢీకొని మహిళ మృతి

ఆలమూరు: ఆలమూరు మండలం చెముడులంక వద్ద జాతీయ రహదారిపై ఆదివారం కారు ఢీకొని మహిళ మృతి చెందింది. నవాబుపేట గ్రామానికి చెందిన గ్రంధి వీరరాఘవమ్మ(60) చెముడులంకలో ఉన్న తన కుమార్తె ఇంటికి వస్తోంది. డివైడర్ దాటుతుండగా రాజమహేంద్రవరం నుంచి రావులపాలెం వైపు వెళ్తున్న కారు ఆమెను ఢీకొట్టింది. ఆమెను హైవే అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ఆస్పత్రికి తరలించగా అక్కడ మృతి చెందింది. ఆలమూరు ఎస్ఐ పి.దొరరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్తను హతమార్చిన అల్లుడు

స్నేహితుడితో కలిసి బంగారు ఆభరణాలు కాజేసి.. ఆపై గొంతునొక్కి హత్య

రాజానగరం: బంగారు ఆభరణాల కోసం ఓ ఇంటి అల్లుడు ఏకంగా అత్తనే హతమార్చాడు. రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోలమూరు గ్రామంలో జరిగిన ఈ సంఘటనను పోలీసులు సకాలంలో చాకచక్యంగా చేధించారు. రాజమహేంద్రవరం తూర్పు మండల డీఎస్పీ కె.రమేష్‌బాబు రాజానగరం పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు సమావేశంలో వివరాలను వెల్లడించారు. కోలమూరు గ్రామానికి చెందిన జాగు కాత్యాయిని(51) ఈనెల 9న బంగారు ఆభరణాలు తాకట్టుపెట్టేందుకు రాజమహేంద్రవం వెళ్లింది. ఆమె సాయంత్రం అయినప్పటికీ ఇంటికి రాలేదు. దీంతో ఆందోళన చెందిన భర్త సత్యనారాయణ బంధువులు, తెలిసిన వారి ఇళ్ల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. రాజమహేంద్రవరం వెళ్లిన తన భార్య ఇంటికి రాలేదని ఆచూకీ తెలపాలంటూ మరుసటిరోజు రాజానగరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాత్యాయిని అల్లుడు కోటి రత్నరాజు బంగారు ఆభరణాల కోసం ఆమెను చంపాలని అప్పటికే పథకం పన్నాడు. ఇదే అదునుగా భావించిన అతడు తన స్నేహితుడైన పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన చెరుకూరి అనిల్‌కుమార్ సహకారంతో ఇంటి స్థలం తక్కువకు వస్తుందని, కొనిపెడతామంటూ కాత్యాయినికి మాయమాయలు చెప్పి నమ్మ బలికించాడు. 9వతేదీన సాయంత్రం పథకం ప్రకారం అనిల్ కుమార్(ఏపీ09ఏవై8059) కారులో కాత్యాయినిని ఎక్కించుకుని గామన్ బ్రిడ్జ్ మీదుగా కాసేపు అటు, ఇటు తిప్పుతూ కాతేరు పొలాల్లోకి కారును మళ్లించారు. చీకట్లో కారును ఆపాడు. ఇంతలో వెనుక సీట్లో కూర్చున్న అత్తను అల్లుడు గొంతు నొక్కిపెట్టాడు. ఆమె కేకలు వేయకుండా ఉండేలా అనిల్‌కుమార్ నోరు మూశాడు. దీంతో కాత్యాయిని ఊపిరి ఆడక ప్రాణాలు విడిచింది. చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత ఆమె ఒంటిపై ఉన్న బంగారు పస్తెలతాడు సూత్రాలతో, చెవిదిద్దులు, రెండు ఉంగరాలు, నల్లపూసల గొలుసు, చేతి గాజులుతోపాటు హేండ్ బ్యాగ్‌లో ఉన్న నగదు దోచుకున్నారు. అనంతరం మృతురాలిని రాజమహేంద్రవరంలోని గోదావరిలో పడేసి పరారైనట్లు డీఎస్పీ తెలిపారు. దర్యాప్తులో భాగంగా నిందితులను అరెస్టు చేసి దోపిడికి గురైన బంగారు ఆభరణాలను రికవరీ చేశామన్నారు. సమావేశంలో సీఐ కె.వరప్రసాద్, ఎస్ఐ రాజేష్ ఉన్నారు.



పోలీసుల సమక్షంలో నిందితులు

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

సామర్లకోట: సామర్లకోట రైల్వేపోలీస్‌స్టేషన్ పరిధి పిఠాపురం లైనులో ఐదుతూముల వద్ద ఆదివారం వేగంగా వెళ్తున్న రైలు కింద తలపెట్టి స్థానిక వీర్రాఘవపురానికి చెందిన గుణ్ణం శ్రీనివాస్ అనే వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నలుగురు కుటుంబ సంతానం కలిగిన శ్రీనివాస్ చుట్టల తయారీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అతడికి దీర్ఘకాల వ్యాధి సోకడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ టి.విజయ్‌కుమార్ సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆదివాసీల పునర్జీవనం కోసమే రేలా పండూం

ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ



ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ

చింతూరు: తరం మారుతున్న కొద్ది ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు పరాయికరణ అవుతున్నాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ పేర్కొన్నారు. ఆదివారం చింతూరులో ఏర్పాటుచేసిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీల పునర్జీవనం కోసమే తమ సంఘం ఆధ్వర్యంలో రేలా పండూం నిర్వహిస్తున్నామన్నారు. భావి తరాలకు ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలు అందించడం తమ సంఘం ఓ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పరాయీకరణ, పాశ్చాత్య సంస్కృతుల ప్రలోభాలతో తమ జాతి మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ఇది గుర్తించిన తమ సంఘం జాతీయ ఆదివాసీ సాంస్కృతిక సమ్మేళనమంటూ ప్రతి మూడేళ్లకు రేలా పండూం నిర్వహిస్తున్నామన్నారు. 2018 జనవరి 27,28,29 తేదీలలో చింతూరులో రేలా పండూం ఏర్పాటుకు సన్నాహాలు మొదలు పెట్టామన్నారు. ఆమేరకు సమావేశంలో తీర్మానించామన్నారు. జేఎన్‌యూ, కేయూ, ఏయూ, ఏయూ, హెచ్‌సీయూ, హంపి, ఇందిరా గాంధీ గిరిజన యూనివర్సిటీల నుంచి మేధావులు, డాక్టరేట్స్, ప్రొఫెసర్లు కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమానికి విద్యార్థులు, ఉద్యోగులు, ఆదివాసీ శ్రేయోభిలాషులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి సున్నం వెంకటరమణ, ఉద్యోగ సంఘ నాయకుడు మడివి నెహ్రూ, ఏటీపీ రాష్ట్ర నాయకుడు కారం దారయ్య, కుర్సం వీరయ్య, సంఘ నాయకులు బొడ్డు రమేష్, రాజేష్, కణితి సారయ్య, దూబి లక్ష్మయ్య పాల్గొన్నారు.

పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం



చేతిపంపుల వద్ద అపరిశుభ్ర పరిస్థితి

ఎటపాక: గిరిజన పల్లెల్లో పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తోంది. గ్రామాల్లో ప్రధానంగా చేతి పంపులు, నీటి కుళాయిలు, ఓవర్ హెడ్ ట్యాంకుల వద్ద అపరిశుభ్ర వాతావరణం ఏర్పడటంతో తాగునీరు కలుషితం అవుతోంది. ఈక్రమంలో అక్కడే ఈగలు, దోమలు వృద్ధి చెందుతు న్నాయి. దీంతో ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. మండలంలోని పలు ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో ఎక్కడా క్లోరినేషన్ చేపట్టిన దాఖలాలు కన్పించడంలేదు. తూతూ మంత్రంగా ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తా చెదారాలు వేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. డ్రైనేజీ వ్యవస్థ పూడుకుపోయి, మురుగునీరు ఇళ్లలోకి చేరే పరిస్థితి ఉంది. ఈసీజన్‌లో వ్యాధులు వ్యాపించక ముందే అధికారులు పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సాయి అన్నపూర్ణ వార్షికోత్సవం

తుని: సాయి అన్నపూర్ణ సేవా సంస్థ వార్షికోత్సవ స్థానిక పెంటకోట రోడ్డులోని వృద్ధాశ్రమంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కలిదిండి సత్యనారాయణ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు బుచ్చిరాజు హాజరై మాట్లాడారు. సాయి అన్నపూర్ణ సేవా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరింత మందికి సేవలందించాలని వారు ఆకాంక్షించారు. కేక్‌ను కట్‌చేసి అందరికి పంచారు. కార్యక్రమంలో టీవీ శ్రీనివాసరావు, కిషోర్‌రెడ్డి, సూరిపండు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

రాయవరం: ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని ఆ ధ్యాత్మిక చింతన ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాకినాడ త్రిశక్తిపీఠం త్రినాథ్ గురుజీ పిలుపునిచ్చారు. శనివారం రాత్రి రాయవరంలో ఓంశక్తి సత్సంగం 22 వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్వతీ సమేత రాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో తొలుత అమ్మవారికి శుభదుర్గా వ్రతం అర్చనలు, లలితా సహస్ర నామ సామూహిక పారాయణం జరిపారు. త్రినాథ్ గురుజీ మాట్లాడుతూ దుర్గాదేవిని పూజించడం వల్ల కలిగే శుభాలను వివరించారు. కార్యక్రమంలో సత్సంగం సభ్యులు వాడ్రేవు శ్రీనివాసరావు, మేడపాటి సూర్యనారాయణ రెడ్డి, కొండపల్లి విజయలక్ష్మి, కర్రి రామలక్ష్మి సత్సంగం భక్తులు పాల్గొన్నారు.

వివాహిత మృతిపై మలేరియా బృందం విచారణ



వధువు మృతిపై గ్రామంలో విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రాజవొమ్మంగి: మండలంలోని అమీనాబాద్‌లో వధువు జ్వరంతో మృతి చెందిన సంఘటనపై రంపచోడవరం ర్యాపిడ్ యాక్షన్ బృందం విచారణ చేపట్టింది. 'అమీనాబాద్ కాలనీలో జ్వరంతో వధువు మృతి' అనే శీర్షికన ఈనెల20న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై అధికారులు చర్యలు తీసుకున్నారు. రంపచోడవరం మలేరియా అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో ఓ బృందం గ్రామంలోని మృతిచెందిన నేశం శిరీష(22) ఇంటి వద్ద వారి కుటుంబీకుల నుంచి సమగ్ర వివరాలు సేకరించారు. శిరీషకు మలేరియా సోకిందీ, లేనిదీ రిపోర్టులు వస్తే గాని నిర్ధారించలేమన్నారు. ఇదే గ్రామంలో రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు జ్వరంతో మృతి చెందిన విషయం 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకురావడంతో ప్రత్యేక శిబిరం నిర్వహించి 60మంది వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. విచారణలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ స్వామిబాబు, వైద్యులు దుర్గాప్రసాద్, సందీప్, సిబ్బంది ఉన్నారు.

స్థానికంగానే పట్టుదారం

సెంట్రల్ సిల్క్‌బోర్డు డైరెక్టర్ మది అలగన్



పట్టు దారం తీయడంలో శిక్షణ ఇస్తున్న అధికారులు

చింతూరు: పట్టు సాగు చేస్తున్న రైతులు, మహిళలు ఇకపై స్థానికంగానే పట్టు దారం కూడా తీయవచ్చని సెంట్రల్ సిల్క్ బోర్డు డైరెక్టర్ మది అలగన్ పేర్కొన్నారు. ఆదివారం చింతూరులో పట్టుదారం శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సెంట్రల్ సిల్క్ బోర్డు డైరెక్టర్ మదిఅలగన్ పట్టు రైతులకు పలు సూచనలిచ్చారు. పట్టుదారం తీసే యంత్రం విలువ రూ.10 వేలు ఉందని, గిరిజన రైతులకు 75శాతం సబ్సిడీ ఇస్తామన్నారు. రైతులు ఒక పట్టు కాయ విక్రయిస్తే రూపాయి నుంచి ఒక రూ.1.10 వరకు ఆదాయం వస్తుందన్నారు. అదే రైతులు ఒక పట్టుకాయ నుంచి దారం తీసిస్తే రూ.3 వరకు ఆదాయం వస్తుందన్నారు. పట్టుదారం కొనుగోలు కేంద్రం తెలంగాణలోని మహదేవ్ పూర్‌లో ఉందన్నారు. ఈఅవకాశాన్ని పట్టు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

నిండుగా ప్రవహిస్తున్న శబరి



చింతూరు వద్ద నిండుగా ప్రవహిస్తున్న శబరి నది

చింతూరు: ఎగువ రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, ఒడిసాలో వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో శబరి నది నిండుగా ప్రవహిస్తోంది. సోకిలేరు, చంద్రవంక, కుయుగూరు వాగుల్లోకి శబరి ఎగపోటు నీరు చేరింది. సమీప ప్రాంతాల్లోని సాగు భూములు నీట మునిగాయి. ఈక్రమంలో వాగుల వెంబడి ఉన్న జామాయిల్ తోటలు వరద నీటిలో మునిగాయి. ఆదివారం ఉదయం శబరి ఉధృతి అధికంగా ఉండటంతో సోకిలేరు వాగులోకి ఒక్కసారిగా నీరు చేరడంతో చింతూరు -వరరామచంద్రపురం మండలాల మధ్య మూడు గంటలు రాకపోకలు నిలిచిపోయాయి. క్రమంగా శబరి ఉధృతి తగ్గడంతో వాగుల్లోకి చేరిన ఎగపోటు నీరు కూడా తగ్గింది. చింతూరు, వరరామచంద్రపురం మండలాల నడుమ రాకపోకలు పునరుద్ధరించారు.

లిబరేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



దొడ్డివాకలో వైద్య శిబిరం

అడ్డతీగల: మండలంలోని దొడ్డివాక గ్రామంలో సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, ఆంధ్రప్రదేశ్ జనసాంస్కృతిక మండలి డాక్టర్ నార్మన్ బెతూన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ చిన్నిబిల్లి సత్యనారాయణ వైద్య శిబిరంలో 243 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. లిబరేషన్ జిల్లా కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు గిరిజనులకు బట్టలు, చెప్పులు, ప్లాస్టిక్ సామాన్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఎస్‌ప్రసాదరావు, శామ్యూల్, నాగమణి, అప్పలరాజు, శ్రీను, రాజు, అప్పారావు, సింహాచలం, అర్జునుడు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వరినాట్లు ప్రారంభం

వరరామచంద్రాపురం: వారం రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలకు వరినాట్లు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పది రోజుల క్రితం వరకూ వర్షాలు లేక నిరుత్సాహానికి గురైన రైతులు వర్షాలు పడడం, చెరువులు, కుంటలు, వాగులు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో వరినాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. మండలంలో సుమారుగా 1,600 హెక్టార్లలో వరినాట్లు వేయాల్సి ఉండగా, ఇప్పటి వరకూ 800 హెక్టార్లలో రైతులు నాట్లు వేశారు. లోతట్టు ప్రాంతాల్లోనే కాకుండా వర్షాధారంపై ఆధారపడే పొలాల్లో నాట్లు వేస్తున్నారు. మండలంలోని గిరిజన, గిరిజనేతరులు వీఆర్‌.పురం, వడ్డిగూడెం, రేఖపల్లి, అన్నవరం, పెద్దపట్టపల్లి, సీతంపేట, సున్నవారిగూడెం, చింతరేవుపల్లి, తదితర గ్రామాల్లో రైతులు వరినాట్లు వేసే పనిలో ఉన్నారు.



వరినాట్లు వేస్తున్న దృశ్యం

నేటి నుంచి ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్

గంగవరం: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 21,22,23 తేదీల్లో ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో వై.మల్లేశ్వరరావు తెలిపారు. 21న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 50శాతం మంది ఉపాధ్యా యులకు, 22న మరో 50శాతం ఉపాధ్యా యులు, 23న ఉన్నత పాఠశాలల ఉపాధ్యా యులకు టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగు, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులకు సంబంధించి టెలీకాన్ఫరెన్స్ నిర్వ హిస్తారన్నారు. ఉదయం 8.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగే టెలీకాన్ఫరెన్స్‌కు స్కూల్ కాంప్లెక్స్ సమా వేశంలో అడిగిన పూర్తి వివరాలతో హాజరు కావాలన్నారు.

పేదల ప్రాణాలతో పరాచకాలు ఆడుతున్న పాలకులు

ఆంధ్రప్రదేశ్ జన సాంస్కృతిక మండలి అధ్యక్షుడు చిన్నిబిల్లి

అడ్డతీగల: జిల్లాలో పేదప్రజల ప్రాణాలతో ప్రభుత్వాలు పరాచకాలు ఆడుతున్నాయని ఆంధ్రప్రదేశ్ జన సాంస్కృతిక మండలి అధ్యక్షుడు డాక్టర్ చిన్నిబిల్లి సత్యనారాయణ ఆరోపించారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాణ్యమైన వైద్యం అందక ఎక్కడో ఒక చోట ప్రతిరోజూ పేద, మధ్య తరగతి ప్రజలు చనిపోతున్నారన్నారు. పాలకులు మాత్రం ఆ మరణాలను తేలిగ్గా తీసుకుని మసిబూసి మారేడుకాయ చేసి ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. చాపరాయి ఘటనలో వైద్యం అందక 16మంది మరణిస్తే ప్రభుత్వం తన అసమర్థతను ఒప్పుకోక కుళ్లిన మాంసం తినడం వల్ల, కలుషిత నీటిని తాగడం వల్ల ఆదివాసీలు మృతి చెందారని ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందన్నారు. ఏజెన్సీలో వర్షాకాలం ప్రారంభం కాకముందే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'గణితం, హిందీ బోధకులు దరఖాస్తు చేసుకోండి'

చింతూరు: చింతూరు జూనియర్ కళాశాలలో పొరుగు సేవల పద్ధతిన గణితం, హిందీ సబ్జెక్టులలో బోధించేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అంబేద్కర్ అన్నారు. గణితం, హిందీలో పీజీ చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్టీ అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో కళాశాలలో సంప్రదించాలన్నారు.

హైవే హోటల్స్‌లో తనిఖీలు

తునిరూరల్: మండలంలో 18 కిలోమీటర్లు మేర విస్తరించి ఉన్న జాతీయరహదారిపై నిర్వహిస్తున్న భోజన హోటల్స్, దాబాలలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో రూరల్ ఎస్.ఐ సుధాకర్ తనిఖీలు నిర్వహించారు. ఎర్రకోనేరు సమీపంలో ఒక హోటల్‌లో తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. రాత్రి వేళల్లో నిర్దీతకాలంలో విక్రయాలు ముగించుకుని హోటల్స్‌ను మూసివేయాలన్నారు. హోటల్స్ ముందు నిలిపిఉన్న వాహనాలు కారణంగానే జాతీయరహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాల పార్కింగ్‌లకు వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

వివాహిత ఆత్మహత్య

తుని: స్థానిక రాజీవ్ గృహకల్పలో నివాసముంటున్న నాగమణి(25) ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొంది. నాగమణి పట్టణంలోని నాగలక్ష్మి ఆసుపత్రిలో పనిచేస్తోంది. మూడు రోజులుగా ఆమె పనికి వెళ్లడం లేదు. ఆదివారం ఉదయం నాగమణి భర్త లోవరాజు పనికి వెళ్లిన అనంతరం ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుంది. ఉదయం నుంచి నాగమణి బయటకు రాకపోవడంతో స్థానికులు గమనించి కిటికీలోంచి చూడగా ఆమె ఉరి వేసుకున్నట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న ఎస్సై జగన్మోహనరావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పోలవరంతో ఐదు గ్రామాలే మిగిలి వుంటాయి!

కాంగ్రెస్ నాయకుడు మంగేశ్వరరావు


సమావేశంలో మాట్లాడుతున్న మంగేశ్వరరావు

ఎటపాక: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో మండలంలో కేవలం నాలుగైదు గ్రామాలు మాత్రమే ముంపు లేకుండా మిగిలి ఉంటాయని, పోలవరం ప్రాజెక్టుతో గోదావరి పరివాహక గ్రామాలన్నింటికి ముంపు ప్రమాదం పొంచి ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతు మంగేశ్వరరావు అన్నారు. ఆదివారం గౌరిదేవిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎటపాక మండలంలో 90శాతం కూలీ,నాలీ చేసుకునే జీవించే పేదప్రజలే ఉన్నారని, పోలవరంతో వారి బతుకులు చిన్నాభిన్నం కానున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వారికి ప్రభుత్వమే జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. పోలవరం ముంపు పేరుతో గ్రామాల్లో రోడ్లు, మరుగుదొడ్ల మంజూరు నిలుపుదల చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రాజెక్టు మొదటి కాంటూరు లెవల్, రెండో కాంటూరు లెవల్ అంటూ ముంపు గ్రామాల నిర్వాసితులను గందరగోళానికి, గురిచేస్తున్నారని మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా కుక్కునూరు, వేలేరుపాడులో ఇలాంటి నిబంధనలు లేకుండా మండలాన్ని యూనిట్‌గా పరిగణించి పరిహారం, ఆర్ఆర్ ప్యాకేజీకి సర్వేలు పూర్తి చేశారన్నారు. ఇక్కడ మాత్రం సర్వేల్లో ఎటువంటి కదలిక లేదని, ఉన్నతాధికారులు పట్టనట్లు వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. పోలవరం భూసర్వేకు, ఆర్అండ్ఆర్ సర్వే కొరకు ఇక్కడ ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. మండలంలో కొందరు భూయజమానులు అధికారులకు ముడుపులిచ్చి సర్వేలు నిర్వహించుటకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారిం చాలన్నారు. పోలవరం నిర్వాసితులకు కేటాయించే పునరావాస ప్రదేశాల్లో ప్రభుత్వం తప్పకుండా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. గౌరిదేవిపేట, నల్లకుంట గ్రామాల్లో తక్షణమే ఆర్అండ్ఆర్ సర్వే చేసి మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని ముంపు గ్రామాల నిర్వాసితులందరికి ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. లేకుంటే తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గుండిపూడి రమేష్, కాటిబోయిన నాగయ్య, బి.కృష్ణార్జునరావు, ఆకుల బాల భాస్కర్, మొగిలి వెంకన్న, ఆకుల వెంకట్రావ్, ఆకుల నాగేంద్ర, ముక్కెర భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ సేవలు మరువరానివి

కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కే అహ్మద్అలీ

చింతూరు: దివంగత ప్రధానిమంత్రి రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువ రానివని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కే అహ్మద్అలీ పేర్కొన్నారు. ఆదివారం చింతూరులో రాజీవ్‌గాంధీ 73వ జయంతి ఘనంగా నిర్వహించారు. సెంటర్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పిదప అహ్మద్అలీ మాట్లాడుతూ పేదల అభ్యున్న తికి రాజీవ్‌గాంధీ పలు సంక్షేమ కార్యక్ర మాలు ప్రవేశపెట్టారన్నారు. సాంకేతి రం గంలో కూడా మన దేశం రాజీవ్‌గాంధీ హయాం నుంచే అభివృద్ధి చెందడం ప్రారం భమైందన్నారు. రాజీవ్‌గాంధీ పాలనలో దళిత, గిరిజన సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు ఎస్‌కే అక్బర్, ఎస్.రవి, జి.శ్రీను, ఎం.రాములు, కె.కన్నారావు, నరేష్, డి.రవి, రమణ, జి.విష్ణు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్థాంతరంగా నిలిచిన వంటషెడ్డు నిర్మాణం


అసంపూర్తిగా నిలిచిపోయిన వంటషెడ్డు నిర్మాణం

గంగవరం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భోజన పథకం నిర్వహణ కోసం చేపట్టిన వంటషెడ్డు నిర్మాణం మూడేళ్లుగా అసంపూర్తిగా ఉంది. ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకం నిమిత్తం వంటలు చేసేందుకు సర్వశిక్షా అభియాన్ సుమారు మూడేళ్ల క్రితం రూ.1.50లక్షలు మంజూరు చేసింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో నిధులు మంజూరు కాగా నిర్మాణం చేపట్టారు. మొదటి విడతగా రూ.75వేలు మంజూరు కావడంతో రూ.50వేలతో గోడల వరకు వంటషెడ్డు నిర్మించారు. మూడేళ్లు అయినా వంటషెడ్డు నిర్మాణం పూర్తికాకపోవడంతో మొండిగోడలు దర్శనమిస్తున్నాయి. వంటషెడ్డు నిర్మాణం పూర్తికాకపోవడంతో చిన్న తాటాకు పాకలో ఈపథకాన్ని కొనసాగిస్తున్నారు. వంటషెడ్డు నిర్మాణం పూర్తి చేయడానికి సర్వశిక్షాభియాన్ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

27న నెల్లిపాకలో అఖిలపక్ష సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న పూసం రాఘవయ్య

ఎటపాక: ఈనెల 27న నెల్లిపాక గ్రామంలో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు అఖిలపక్ష నాయకుడు పూసం రాఘవయ్య తెలిపారు. ఆదివారం గన్నవరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం జరుగుతుందన్నారు. నిర్వాసితులకు పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ విషయంపై అఖిలపక్ష సమావేశంలో చర్చిస్తామన్నారు. మండలంలోని వివిధ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా అఖిలపక్ష సమావేశానికి తరలిరావాలని రాఘవయ్య పిలుపునిచ్చారు. సమష్టి పోరాటంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరగడంతో పోలవరం సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈవిషయాన్ని నిర్వాసితులు, అఖిలపక్ష నాయకులు గమనించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బొల్లా నర్సింహారావు, సీపీఐ రాష్ట్ర నాయకులు కందుకూరి మంగరాజు, రత్నాకర్, వల్లభనేని సత్యనారాయణ, ములిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి ప్రభుత్వాసుపత్రిలో మందుల కొరత

● రోగుల ఇక్కట్లు ● పట్టించుకోని అధికార యంత్రాంగం


ఆసుపత్రి వద్ద మందుల కోసం పడిగాపులు పడుతున్న రోగులు

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత ఉంది. ఐపీహెచ్‌సీ పేరుకే 24గంటల ఆసుపత్రి. కాంట్రాక్ట్ పద్ధతిలో ఇక్కడ ముగ్గురు వైద్యులు పని చేస్తున్నారు. రెగ్యులర్ డాక్టర్ లేకపోవడంతో ఆసుపత్రికి కావలసిన మందులు తీసుకురావడంపై కాంట్రాక్ట్ వైద్యులు పట్టించుకోవడం లేదు. దీంతో ఈ ఆసుపత్రిలో మందుల కొరత ఏర్పడింది. గ్రామానికి దూరంగా ఉన్న ఈప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకు రెండు వందల మందికి పైగానే రోగులు వైద్య సహాయం పొందుతున్నారు. లోతట్టు ప్రాంతాలు, వయస్సు పైబడిన వారు ఈఆసుపత్రికి వస్తున్నారు. వైద్యులు ఇంజక్షన్లు, మందుల చీటిలో రాస్తున్నారు. ఇంజక్షన్ చేయడానికి సిరంజ్‌లు లేవు. వీటిని కొనడానికి మందుల షాపునకు వెళ్లలేక వారిచ్చిన మాత్రలు రోగులు తీసుకుని వెళ్తున్నారు. ఇదేతంతు కొంత కాలంగా జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. సిరంజ్‌లు, ర్యాంటెక్, పాంటాప్, సిప్రో ఫ్లెక్సిన్, ఐడ్రాప్స్ జంటామైసిన్ ఇయర్ డ్రాప్స్ సిట్రోజన్ తదితర మందులు కొంత కాలం నుంచి లేవు. రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి మందుల కొరతను తీర్చాలని రోగులు కోరుతున్నారు.

నేలకొరిగిన ఇళ్లు


నేలకొరిగిన ఇళ్లును పరిశీలిస్తున్న ఎంపీపీ

గంగవరం: మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు గ్రామాల్లో భూములు ముంపునకు గురవుతున్నాయి. ఆదివారం మండలంలోని బైనపల్లి గ్రామంలో అన్నిక బుచ్చమ్మకు చెందిన తాటాకిల్లు ఊటెక్కి కూలిపోయింది. ప్రక్కనే ఉన్న అన్నిక ఎర్రమ్మ పెంకుటింటిపై గోడపడడంతో ఆ ఇల్లు కూడా ధ్వంసమైంది. రంపచోడవరం- గంగవరం ప్రధాన రహదారిలో గంగవరం గ్రామ శివారున చెట్టు కూలడంతో ఈరహదారిలో రవాణా స్తంభించింది. రంపచోడవరం, మారేడుమిల్లి వెళ్లాల్సిన బస్సులు నెల్లిపూడి, కొత్తపల్లి మీదుగా మళ్లించారు. పలు కొండవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

వినియోగదారులకు నాణ్యమైన సరుకుల పంపిణీ

డీలర్లకు లాభం చేకూర్చేలా మినీమాల్స్: పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి

కరప: రాష్ట్రంలోని 1.42కోట్ల రేషన్‌కార్డులకు నాణ్యమైన సరుకులను నిర్ధిష్టమైన పరిమాణంలో అందించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు పౌరసరఫరాలశాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కరప మండలం వేళంగిలోని ఎమ్ఎల్ఎస్ పాయింట్‌ను ఆదివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో ఉన్న పీడీఎస్ బియ్యం, కందిపప్పు, పంచదార నిల్వలను పరిశీలించి వాటి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో రేషన్ సరుకుల నాణ్యతపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపడుతున్నామన్నారు. అన్ని ఎమ్ఎల్ఎస్ పాయింట్ల వద్ద ఎలక్ట్రానిక్ కాటాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సరుకుల తూకాల్లో తేడాలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా జీపీఎస్ విధానం అమల్లోకి తీసుకువస్తున్నామన్నారు. ఈ విధానం వల్ల ఎమ్ఎల్ఎస్ పాయింట్ నుంచి సరుకులు ఎక్కడకు వెళ్లినా తెలిసిపోతుందన్నారు. రేషన్‌షాపులతోపాటు మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాలు, అన్న అమృతహస్తానికి సోనామసూరి బియ్యం సరఫరా చేయాలనే ఆలోచనలో ఉన్నామన్నారు. సీఎం చంద్రబాబు ప్రతి పేదవాడి కడుపు నింపాలనే ధ్యేయంతో ఈ వ్యవస్థను మరింత పరిపుష్టం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని 29వేల మంది డీలర్లకు ఆదాయం సమకూర్చేందుకు డిపోలను విలేజ్‌మాల్స్‌గా రూపొందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మినీమాల్స్ ద్వారా విక్రయించే సరుకులు బయట మార్కెట్ కంటే 20శాతం తక్కువ ధరకు లభిస్తాయన్నారు. రేషన్‌షాపుల్లో సరుకులను నగదురహితంగా కొనుగోలు చేయాలన్న నిబంధనను తొలగించామని స్పష్టం చేశారు. నంద్యాల, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ విజయఢంకా మోగిస్తుందన్నారు. జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి వి.రవికిరణ్, డివిజనల్ అధికారి ఎ.కృష్ణారావు, ఎమ్ఎస్‌వో వైహెచ్‌ఎస్ సతీష్, ఏఎస్‌వో పీతల సురేష్, తూనికలు, కొలతలశాఖాధికారిణి మాధురి, వేళంగి ఎమ్ఎల్ఎస్ పాయింట్ టీఏ ఖాదర్‌వల్లీ పాల్గొన్నారు.



వేళంగి ఎమ్ఎల్ఎస్ పాయింట్‌లో పీడీఎస్ బియ్యం నాణ్యతను పరిశీలిస్తున్న మంత్రి పుల్లారావు

రేపు ఆదిశైవ అర్చక రాష్ట్ర సదస్సు

ఐ.పోలవరం: ఈనెల 22న పెదపూడి మండలం జి.మామిడాడలో ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చక రాష్ట్ర ఆత్మీయ సదస్సు నిర్వహించనున్నట్టు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు యనమండ్ర సత్యసీతారామశర్మ తెలిపారు. మురమళ్ల వీరేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గొల్లల మామిడాడ వీఆర్ఎస్ఏ ఫ్యామిలీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ఆదిశైవ అర్చక ఆత్మీయ సదస్సుకు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు హాజరవుతున్నట్టు తెలిపారు. రాష్ట్ర అర్చకసంఘం గౌరవాధ్యక్షుడు కొల్లిపర సుబ్బారావు ఆధ్వర్యంలో యలమంచిలి కృష్ణమూర్తి నిర్వహణలో సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి సకుటుంబ సపరివార సమేతంగా ఆదిశైవ అర్చక స్వాముల కుటుంబాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని సీతారామశర్మ పిలుపునిచ్చారు.



యనమండ్ర సత్యసీతారామశర్మ

గణపతి నవరాత్రులకు ప్రభుత్వ శాఖల అనుమతి తప్పనిసరి: ఎస్పీ

కాకినాడ క్రైం: గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఉత్సవ నిర్వాహకులు ప్రభుత్వశాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని సూచించారు. 9రోజులపాటు జరిగే ఉత్సవాల్లో పూర్తి బాధ్యత ఉత్సవ కమిటీల నిర్వాహకులదేనని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని ఉత్సవ పందిళ్ల నిర్వాహకులకు కొన్ని సలహాలు, సూచనలు చేశారు. విగ్రహ ప్రతిష్ట చేసే ముందు పోలీసుశాఖ అనుమతితోపాటు ఆయా పంచాయతీ, మున్సిపాల్టీ, నగరపాలకసంస్థ అనుమతులు, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ వారు వారి ఫోన్ నెంబర్లు తదితర వివరాలు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలన్నారు. కమిటీసభ్యులు కనీసం ఇద్దరు విగ్రహాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. ప్రతిరోజు విగ్రహాల వద్ద ఎలక్ట్రికల్ షార్టేజ్‌లు ఏమీ లేకుండా ఎప్పటికప్పుడు విద్యుత్‌వైర్లు తనిఖీ చేస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఇతర మతాలకు చెందిన వారి కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా రోడ్లపై వెళ్లే ప్రయాణికులను ఆపి చందాలు వసూలు చేసే పేరుతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదన్నారు. ఉత్సవ పందిళ్లలో మైక్ ఉపయోగించాలన్నా, సాంస్కృతిక కార్యక్రమాలు జరిపించాలన్నా సంబంధిత సబ్‌డివిజన్ పోలీస్ అధికారి అనుమతి పొందాలన్నారు. నిమజ్జన సమయంలో బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్స్ బోర్డులు అనుమతించబోమని, మైక్ శబ్ధం పది డిసైబుల్ మించరాదని శబ్ధకాలుష్యం చేయరాదని అన్నారు. అసభ్యకరమైన పాటలు, నృత్యాలు తదితర అసాంఘిక కార్యక్రమాలు జరపరాదన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ విశాల్ గున్ని



గోదావరికి స్వల్పంగా పెరుగుతున్న

వరద ప్రవాహం

కాటన్ బ్యారేజ్‌నుంచి లక్షా82వేల క్యూసెక్కుల ప్రవాహం సముద్రంలోకి..

ధవళేశ్వరం: మూడురోజులుగా పరివాహక ప్రాంతాల్లో విస్తారంగా కురిసిన వర్షాలవల్ల గోదావరికి ఒక మోస్తరు వరద ప్రవాహం తరలి వస్తోంది. ఎగువన తాలిపేరు ప్రాజెక్టు నుంచి మిగులు ప్రవాహాన్ని విడుదల చేయడంతో దుమ్ముగుడెం వద్ద, ఉపనది సబరి నుంచి వస్తున్న వరద ప్రవాహంతో కుంట వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. దీంతో ధవళేశ్వరం వద్ద ఆదివారం ఉదయానికి లక్షా28వేల130 క్యూసెక్కుల ప్రవాహాన్ని దిగువకు విడిచిపెట్టగా సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ మొత్తం 175గేట్లను 30మిల్లీమీటర్ల మేర పైకి ఎత్తి లక్షా82వేల క్యూస్కెల ప్రవాహాన్ని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఆదివారం సాయంత్రానికి ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం 9.50 అడుగులుగా నమోదైంది. ఎగువన భద్రాచలం వద్ద 23.10 అడుగులకు పెరిగిన నీటిమట్టం ఆపై నిలకడగా కొనసాగుతోంది. వ్యవసాయ అవసరాల కోసం తూర్పుడెల్టాకు 4.500 క్యూసెక్కులు, మధ్యడెల్టాలకు 1900 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 2000 క్యూసెక్కుల చొప్పున సాగునీటిని విడుదల చేస్తున్నారు.

రావయ్యా.. గణపయ్యా



కులాలకు, మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ వినాయక చవితి. ఆ బొజ్జ వినాయకుడిని పూజించేందుకు పిల్లాపెద్దా అనే తేడా లేకుండా అందరూ ముందుకు వస్తారు. ఎవరి స్తోమత తగ్గట్టు వారు మండపాలు రూపొందించి విగ్రహాలను కొలువుదీర్చుతారు. ప్రస్తుతం మార్కెట్‌లో రంగు రంగుల విగ్రహాలు కనువిందు చేస్తున్నాయి.రాజస్థాన్ నుంచి కళాకారులు వచ్చి ఎనిమిది నెలలు నుంచి విగ్రహాల తయారీలో నిమగ్నమయ్యారు. 25న చవితిని పురస్కరించుకుని పదిరోజుల ముందు నుంచే అమ్మకాలు ప్రారంభమయ్యాయి. పలు కుటుంబాలు అందమైన విగ్రహాలను వివిధ ఆకృతుల్లో తయారు చేస్తున్నారు.

పూజలందుకోవడానికి వినాయక విగ్రహాలు రెడీ!

మండపేట: ఇటీవల పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన పెరగడంతో తయారీదారులు కూడా జాగ్రత్తపడ్డారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో విగ్రహాలను తయారు చేయడం దాదాపు మానేశారు. ప్రస్తుతం సున్నం మట్టితో విగ్రహాలను తయారు చేస్తున్నారు. సహజ రంగులు మాత్రమే వాడుతున్నట్లు చెబుతున్నారు. విగ్రహాలు నిమజ్జనం చేసేటప్పుడు అవి నీటిలో పూర్తిగా కరిగిపోయేలా తయారు చేస్తున్నట్లు తయారీదారులు చెబుతున్నారు. మండపేట ఆలమూరురోడ్డులో ఒకటి, మండపేట రామచంద్రపురం రోడ్డులో ఒకటి తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఈ రెండు కేంద్రాల్లో రెండు వందల నుంచి మూడు వందల వరకు విగ్రహాలను తయారు చేస్తారు. రాజమహేంద్రవరానికి చెందిన ఒక వ్యాపారి రాజస్థాన్ వారిని తీసుకువచ్చి విగ్రహాలను తయారు చేయిస్తున్నారు. మూడు అడుగులు విగ్రహం నుంచి 14 అడుగుల విగ్రహం వరకు తయారు చేస్తుంటారు. ఎక్కువ విగ్రహాలను ఆర్డర్ మేరకు తయారు చేస్తారు.

రాజస్థాన్ కళాకారులది ఎనిమిది నెలల కష్టం..



రాజస్థాన్ నుంచి వచ్చే కుటుంబాలు ఇక్కడే ఎనిమిది నెలలు పాటు జీవిస్తాయి. అక్కడ ఉపాధి దొరక్కపోవడంతో వారంతా ఇక్కడకు వస్తున్నారు. వారికి కావాల్సిన వసతులను యజమాని చూసుకుంటాడు. రోజుకు వారు ఎనిమిది నుంచి పది గంటల పాటు పనిచేస్తారు. బొమ్మ తయారీకి రెండు రోజుల నుంచి మూడు రోజులు పడుతుందని తయారీదారులు నింబార్, ఇంద్ర దంపతులు తెలిపారు. రాజస్థాన్ లోని పారి జిల్లాలో ప్రతిఘాడ్‌జీ గ్రామానికి చెందిన పలు కుటుంబాలు విగ్రహాల తయారీలో నిమగ్నమవుతాయి. 8 నెలలకు గాను రూ.50 వేలు వరకు ఇస్తారని వాటిని తీసుకుని తమ రాష్ట్రానికి వెళ్లి నాలుగు నెలల పాటు అక్కడ ఉండి తిరిగి వస్తామని తయారీదారులు చెప్పారు.



రంగు..రంగుల్లో..వివిధ ఆకృతుల్లో

ప్రత్తిపాడు: రంగు, రంగు విగ్రహాలు రమ్యమైన విగ్రహాల తయారీలో రాజస్థాన్ కళాకారులు నిమగ్నమయ్యారు. ప్రత్తిపాడు, ధర్మవరంతో పాటు రాజమహేంద్రవరం వరకు జాతీయ రహదారి వెంబడి విగ్రహాలను అమ్మకాలకు సిద్ధం చేశారు.

అడుగు నుంచి 12 అడుగుల విగ్రహం వరకు...

చిన్న చిన్న విగ్రహాల నుంచి పెద్ద పెద్ద సైజు విగ్రహాల వరకు తయారు చేస్తున్నారు. వివిధ రంగుల్లో, వివిధ దేవతా విగ్రహాలు తయారు అవుతున్నాయి. 12 అడుగుల విగ్రహాన్ని రూ.15 వేలు, పదడుగుల విగ్రహాన్ని రూ.13 వేలు, తొమ్మిది అడుగుల విగ్రహాన్ని రూ.11 వేలు, ఎనిమిది అడుగుల విగ్రహాన్ని రూ.10 వేలు, ఐదారు అడుగుల విగ్రహాలను రూ.6 వేలు, రెండు మూడడుగుల విగ్రహాలను రూ.4 వేలు వరకు విక్రయిస్తున్నారు. కాకినాడ, రాజమహేంద్రవరంతో పాటు మున్సిపల్ పట్టణాల్లో విగ్రహాల కొనుగోళ్లు అధికంగా ఉండడాన్ని దృష్టిలో ఉంచి ఆయా ప్రాంతాలకు వ్యాన్లు, లారీలపై విగ్రహాలను అమ్మకాల కోసం తరలిస్తున్నారు. జిల్లా నుంచే కాకుండా విశాఖజిల్లా నుంచి కూడా వినాయక విగ్రహాలు మార్కెట్‌లోకి దిగుమతి చేస్తున్నారు. విశాఖలోని నర్సీపట్నం, యలమంచిలి, కొత్తకోట, పాయకరావుపేట, కోటనందూరు తదితర ప్రాంతాల నుంచి కూడా వినాయక విగ్రహాలను జిల్లాలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు.



తుది మెరుగులు దిద్దితూ..





పోటాపోటీగా విగ్రహాల ఏర్పాటు

గండేపల్లి: వినాయక విగ్రహాల తయారీతోనే చవితి సందడి మొదలవుతుంది. యువజన సంఘాలు వారు పోటాపోటీగా విగ్రహాలు నెలకొల్పుతుంటారు. వివిధ ఆకారాల్లో ఉన్న విగ్రహాలను కొనుగోలు చేసి తమ ప్రత్యేకతను చాటుకుంటారు. తొమ్మిది రోజులు పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అందరూ కలిసి ఒక చోట ఆనందంగా గడుపుతారు. వీధుల్లో ఏర్పాటు చేసే గణపతి విగ్రహాలకు భారీ డిమాండ్ ఉంటుంది. ఒక సంవత్సరం పదడుగులు విగ్రహం ఏర్పాటుచేస్తే మరుసటి సంవత్సరం పదకొండు అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తుంటారు. ఇలా సంవత్సరం సంవత్సరం విగ్రహాల అడుగులు పెంచుతూ పక్క వీధుల వారితో పోటీ పడుతుంటారు. ఈ సంవత్సరం కూడా అదే వాతావరణం కనపడుతుంది. పోటీ మరింత పెరగడంతో ఇప్పటికే భారీ విగ్రహాల తయారీకి ఆర్డర్లు ఇస్తున్నారు. ఇంకా వినాయక చవితికి కొన్ని రోజులు ఉండడంతో యువకులు కొంత సొమ్మును విగ్రహ తయారీదారులకు ఇచ్చి తమకు నచ్చిన విగ్రహాన్ని తయారు చేయిస్తారు.

మట్టి విగ్రహాల తయారీదారులకు ఉపాధి కరువు



మట్టి వినాయకుల తయారీ

కిర్లంపూడి: ఎక్కడ చూసినా రంగు రంగుల వినాయక విగ్రహాలను కొనుగోలు చేసేందుకే అంతా ఆసక్తి కనబరుస్తుండడంతో మట్టి విగ్రహాలను తయారు చేసే వారికి ఉపాధి కరువైంది. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలనే వాడాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్నా ఆదిశగా ఎవరూ ఆలోచించడం లేదు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మల కొనుగోలుకే మొగ్గు చూపుతున్నారు. దీంతో మట్టి వినాయక విగ్రహాల తయారీపైనే ఆధారపడి జీవించే వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మట్టి విగ్రహాలకు డిమాండ్ తగ్గిపోయింది. కిర్లంపూడి మండలం జగపతినగరంలో కొత్తచెట్టు గట్టు వద్ద నివసిస్తున్న కింతాడ చంటి కుటుంబం పూర్వం నుంచి మట్టి బొమ్మల తయారీపైనే ఆధారపడి జీవనం సాగిస్తోంది. ప్లాస్టిర్ ఆఫ్ పారిస్ బొమ్మలు వచ్చాక మట్టి వినాయక విగ్రహాలను కొనుగోలు చేసే వారి సంఖ్య తగ్గిపోయిందని కళాకారుడు చంటి తెలిపాడు. సీజన్ లో 20 బొమ్మల వరకు తయారు చేసే వాళ్లమని ప్రస్తుతం మూడు మాత్రమే తయారు చేస్తున్నామన్నారు. మట్టిబొమ్మల తయారీనే నమ్ముకుని జీవిస్తున్న తమ కుటుంబానికి జీవనోపాధి లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.



పెట్టుబడులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి..



మల్లి చినసాంబమూర్తి, కార్మికుడు

ఏటా మూడు నెలల పాటు వినాయక విగ్రహాల తయారీని నిర్వహిస్తున్నాం. పెద్దపెద్ద షెడ్లు ఏర్పాటు చేసుకుని కూలీల సహాయంతో విగ్రహాలు తయారు చేస్తున్నాం. భారీ పెట్టుబడులు అవసరమైన దృష్ట్యా ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు అందించి ఆదుకోవాలి.

మూడు నెలలు పాటు ఉపాధి..

ఎం.గోవిందు, కార్మికుడు



మూడు నెలల పాటు వినాయక బొమ్మల తయారీ పనులతో ఉపాధి పొందుతున్నాం. కుటుంబంలోని అందరికీ ఉపాధి దొరుకుతోంది. అయితే ఎంత కష్టపడి పనిచేసినా రోజుకు రూ.300 నుంచి రూ.400 రావడం కూడా గగనమవుతోంది.

కాకినాడ 'స్మార్ట్' పోల్-2017



మేము సైతం ప్రచారం..



9వ డివిజన్‌లో బైక్‌పై ప్రచారానికి వెళుతున్న ఉపముఖ్యమంత్రి రాజప్ప





40వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి ప్రచారం. పక్క చిత్రంలో 33వ డివిజన్‌లో టీడీపీ నాయకుల ప్రచారం



38వ డివిజన్ బీజేపీ ప్రచారంలో మంత్రులు చినరాజప్ప, మాణిక్యాలరావు, ఎమ్మెల్యేలు కొండబాబు, సత్యనారాయణ



9వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఉపముఖ్యమంత్రి రాజప్ప ప్రచారం



లక్ష్మీనగర్ 4వ వీధిలో మంత్రులు చినరాజప్ప, మాణిక్యాలరావు ప్రచారం



మాట్లాడుతున్న ఆర్థికమంత్రి యనమల, ఎన్నికల ఇన్‌చార్జ్ ప్రత్తిపాటి పుల్లారావు

సమన్వయంతో పనిచేయాలి

● టీడీపీ నేతల సమావేశంలో ఆర్థిక మంత్రి యనమల ● ప్రచార కార్యక్రమాల నిర్వహణపై ఎన్నికల ఇన్‌చార్జ్, మంత్రి ప్రత్తిపాటి సమీక్ష

కాకినాడ సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాల ద్వారా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో సంబంధిత పథకాల ప్రచారాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్ళాలని సూచించారు. ఆదివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో మంత్రి యనమల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలు చర్చించారు. సమావేశంలో ఎన్నికల ఇన్‌చార్జ్, పౌరసరఫరాల శాఖా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఎన్నికల ప్రచారం నిర్వహణ, ఇతర అంశాలను సమీక్షించారు. నగరపాలక సంస్థ జరిగే ఎన్నికలకు సమర్థమైన నాయకులను ఎంపిక చేశామని, అభ్యర్థులను ప్రచార కార్యక్రమాల్లో పూర్తి సమయం కేటాయిస్తూ ఇన్‌చార్జ్‌లు పాల్గొనాలని యనమల సూచించారు. బీజేపీ, టీడీపీ సమన్వయంతో పని చేయాలన్నారు. నగరంలో ఉన్న సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత కులాలకు చెందిన టీడీపీ నేతలు అభ్యర్థులను వెంట తీసుకెళ్ళి ఓట్లను అభ్యర్థిస్తే లబ్ధి చేకూరుతుందన్నారు. వైసీపీ నేతల వ్యూహాలను తిప్పి కొడుతూ ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. వైఎస్ జగన్ అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. సీఎం చంద్రబాబు విధానాలను ఓటర్లకు వివరించాలన్నారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ టీడీపీ పోటీ చేస్తున్న 39 డివిజన్లలో బీజేపీ బరిలో ఉన్న 9 డివిజన్లలో ప్రచారాన్ని ఉధృతంగా చేపట్టి సమన్వయంతో వ్యవహరించాలన్నారు. సానుకూలమైన అంశాలన్నీ ప్రజల్లోకి వెళ్ళితే విజయం టీడీపీదేనన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మండల ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, టీడీపీ జిల్లా అధ్యక్షులు నామన రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, ఎమ్మెల్యేలు దాట్ల బుచ్చిరాజు, పిల్లి అనంతలక్ష్మి, వనమాడి కొండబాబు, నాయకులు వరుపుల రాజా, యనమల కృష్ణుడు, కటకంశెట్టి వెంకట సత్యప్రభాకర్, బోళ్ళ వెంకట కృష్ణమోహన్, మందాల గంగసూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





40వ డివిజన్‌లో వైసీపీ అభ్యర్థుల ప్రచారం



కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

డైరీఫారం సెంటర్ (కార్పొరేషన్): కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ ఓటర్లను కోరారు. 13వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పిశెట్టి సోమశేఖర్‌కు మద్దతుగా ఆదివారం సాంబమూర్తినగర్ రెండవవీధిలో నానాజీ ప్రచారం నిర్వహించారు.

సెగలు .. పొగలు ..!

● చల్లని వాతావరణంలో వేడిగాలులు ● ఓటరు నాడి పట్టుకోవడంలో తలమునకలు ● గెలుపోటములపై అభ్యర్థుల మల్లాగుల్లాలు

ఆంధ్రజ్యోతి, కాకినాడ: కాకినాడ నగరపాలక సంస్థకు జరుగుతున్న ఎన్నికల్లో రోజు, రోజుకు వేడి పెరుగుతోంది. చల్లని వాతావరణంలో కూడా అభ్యర్థులకు వేడి పుట్టిస్తోంది. ఓటరు నాడి పట్టుకోవడంలో వారంతా తలమునకలవుతున్నారు. గెలుపోటములపై ప్రధాన పార్టీల అభ్యర్థులు మల్లాగుల్లాలు పడుతున్నారు. విజయంపై రెండు పార్టీల అగ్రనేతలు తమకు అగ్ని పరీక్షగా భావిస్తున్నారు. వివిధ కోణాల నుంచి సమాచారాన్ని సేకరించి ఎన్ని చోట్ల విజయావకాశాలు ఉంటాయో బేరీజు వేసుకుంటున్నారు. తమకు ఎన్ని రావచ్చు, ప్రత్యర్థికి ఎన్ని దక్కుతాయనే గణాంకాల్లో నేతలు నిమగ్నమయ్యారు. గెలుపు సాధ్యం కాదని అనుమానం ఉన్న డివిజన్‌లలో సర్వశక్తులు ధారబోసి తెరచాటు మంతనాలు నెరపడానికి వ్యూహాత్మకంగా అడుగులేస్తున్నారు. ఈ ఎన్నికలు తమకు రెఫరెండమని ఒక పార్టీ భావిస్తుంటే, గెలుపు సునాయసమని మరో పార్టీ భావిస్తోంది. జిల్లాలో రాజమహేంద్రవరంతో పాటు మునిసిపాల్టీల్లో పాలకవర్గం అంతా టీడీపీ చేతుల్లోనే ఉండడంతో, ఇక్కడ ఫలితం కూడా టీడీపీ వైపే ఉంటుందని కచ్చితమైన అంచనాలో నేతలు ఉన్నారు.

టీడీపీ

అభివృద్ధి, సంక్షేమం అంటేనే తెలుగుదేశం పార్టీ అని, రాష్ట్రంలో అధికారం చేపట్టాక బడుగు, బలహీన వర్గాలకు అందించిన చేయూత కాంగ్రెస్ పార్టీ హయాంలో జరగలేదని, అందువల్ల గెలుపు తమదేనని టీడీపీ నాయకత్వం ధీమాగా ఉంది. ప్రత్యర్థి పార్టీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రమాదం ఉందని, దీనిపై కార్యకర్తలు నిఘా పెట్టి ఎప్పటికపుడు పరిస్థితిని ఇన్‌చార్జ్‌లకు చేరవేయాలని ఆదేశించింది

వైసీపీ

అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీలు నెరవేరలేదని, దీంతో ప్రజలు టీడీపీపై విసిగి వేసారిపోయారని, ప్రత్యామ్నయాన్ని కోరుకుంటున్నారని, ఈ దశలో కాకినాడ నగరపాలక సంస్థను కైవసం చేసుకోవాలని వైసీపీ యత్నిస్తోంది. టీడీపీ పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తోంది. అధికార పార్టీకి చెందిన అభ్యర్థుల ప్రచారశైలి గమనిస్తూ, ఇందుకు భిన్నంగా ప్రచారాన్ని చేయాలని తమ అభ్యర్థులకు సూచించింది.

జగన్నాథపురంలో గట్టెక్కితే

నగరంలో అధికంగా పాత కాకినాడ (జగన్నాధపురంలో) డివిజన్లు ఉన్నాయి. 48 డివిజన్‌లలో దాదాపు 19 డివిజX లు అక్కడే ఉన్నాయి. ఈ డివిజన్‌లన్నింటిలో ఏ పార్టీ అధిక స్థానాలు కైవసం చేసుకుంటుందో ఆ పార్టీ నగరపాలక సంస్థ మేయర్ పీఠాన్ని దక్కించుకుంటోంది. ఇప్పుడు ఇరు పార్టీల నాయకులంతా ఈ డివిజన్‌లపై కన్నేశారు. ఒకటి, రెండు స్థానాలు కోల్పోయిన మెజార్టీ స్థానాలను దక్కించుకోడానికి పావులు కదుపుతున్నారు

అస్త్రశస్త్రాలతో సిద్ధం

తాము ఎక్కడ బలహీనంగా ఉన్నామో, అక్కడ విజయం సాధించడానికి టీడీపీ, వైసీపీ నేతలు అస్త్రశస్త్రాలతో సిద్ధమయ్యారు. విజయావకాశాలు ఎక్కువగా లేని చోట్ల గెలిచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎన్నికల కోడ్ నియమావళికి దొరక్కుండా తెరచాటు మంత్రాంగంలో నిమగ్నమవుతున్నారు. ఒక్కో అభ్యర్థి ప్రచారంలో రూ. 1.50 లక్షలకు మించి ఖర్చు చేయకూడదనే నిబంధనను ఉల్లంఘించకుండా కనిపించేందుకు అభ్యర్థులు ఖర్చు పెడుతోన్న ప్రతీ లెక్కకు బిల్లులు దగ్గర పెట్టుకుంటున్నారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▶ ....
2. NGKI ▶ ....
3. DMBU ▶ ....
4. MEUT ▶ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▶ ....
2. తణంక్ష ▶ ....
3. త్రిడిఒ ▶ ....
4. సంవికా ▶ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?


సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.



మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాX్స నేషనల్ పెవిలియX డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాX్స కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాX్స మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజX (సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాX్స నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాX్స కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిX్స ఉపయోగపడతాయి.

రోబోట్‌డ్యాX్స

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాX్స'. మైఖేల్ జాక్సX తో ఈ డ్యాX్స బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిX ' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాX్స' చేశారు. 'బిల్లి జీX ' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాX్స' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాX్స' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మానవ హక్కుల చైర్మన్‌గా ఏడుకొండలు



గోకవరం: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మానవ హక్కుల డిపార్ట్‌మెంట్ చైర్మన్‌గా గోకవరం మాజీ జడ్పీటీసీ గుల్లా ఏడుకొండలు నియమితులయ్యారు. పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి నుంచి ఆదివారం నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. ఏడుకొండలు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో కష్టించి పనిచేసే ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. తనను ఎన్నిక చేసిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రఘువీరారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



జ్యోత్స్నకు ఆర్థిక సాయమందిస్తున్న చిత్రం

పేదల కోసమే 'పేదల సంఘం'

గోకవరం: నిరుపేదలను ఆదుకునేందుకు గోకవరంలో పేదల సంఘం ఏర్పాటైంది. రమాసత్యనారాయణస్వామి ఆలయంలో ఆదివారం సంఘానికి సంబంధించిన కార్యవర్గం ఏకగ్రీవమైంది. గౌరవ అధ్యక్షుడిగా దాసరి ధర్మరాజు, అధ్యక్షుడిగా వరసాల ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా బొర్రా రాజేష్, కార్యదర్శిగా అల్లాడ హరికృష్ణ, కోశాధికారిగా కొలపాకుల ప్రకాష్, జాయింట్ కోశాధికారిగా జయవరపు శ్రీనువాస్ ఎన్నికయ్యారు. ప్రసాద్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం తమ సంఘం పాటుపడుతుందన్నారు. గ్రామానికి చెందిన గుర్రం జ్యోత్స్న అనే ఇంటర్ విద్యార్థినికి రూ.2 వేలు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దాసరి ధర్మరాజు, బొర్రా రాజేష్, ప్రకాష్, అల్లాడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలరాజుపేట కాలనీలో మౌలిక వసతుల లేమి





మౌలిక వసతులు లేకుండా ఉన్న బాలరాజుపేట కాలనీ

కిర్లంపూడి: మండలంలోని జగపతినగరం శివారు బాలరాజుపేట కాలనీ ఏర్పాటైంది. కాలనీకి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం మరిచింది. ఈ కాలనీలో 225 ఇళ్ల స్థలాలు ఉండగా 50 కుటుంబాలు ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నాయి. వర్షం కురిస్తే కాలనీలో నీరు నిలిచిపోవడంతో ఎన్నో అవస్థలు పడుతు న్నారు. రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో ఉన్న రెండు చేతి పంపుల నుంచి కలుషిత నీరు వస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు మార్గంలో కల్వర్టు లేక రాకపోకలకు ఇబ్బందిపడుతున్నామని కాలనీవాసులు తెలుపుతున్నారు. ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు బాలరాజుపేటలో మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.







కిర్లంపూడిలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడంతో ఆయన మద్దతుదారులు ఆందోళన బాట పట్టారు.
- కిర్లంపూడి

రోడ్లు ఊడ్చి నిరసన తెలిపిన కాపులు



రోడ్డు ఊడుస్తున్న కాపు నాయకులు

జగ్గంపేట/కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మ నాభా నికి మద్దతుగా ఆదివారం జగ్గంపేటలో కాపులు ఆందోళన చేశారు. కాపు జేఏసీ నేత తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట సెంటర్‌లో రోడ్డును చీపుర్ల తో ఊడుస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలి పారు. కార్యక్రమంలో గందం పెద్దకాపు, కురుమళ్ల నాగే శ్వర రావు, మాదారపు వీరబాబు, నీలం శ్రీను, కర్రి గంగాధర్, మండపాక అప్పన్నదొర, పొనగంటి కామరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రత్తిపాడు: మండలంలోని మురారి జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన అద్ది దుర్గారావు తలకు తీవ్ర గాయమైనట్టు స్థానికులు తెలిపారు. అద్ది దుర్గారావు జాతీ యరహదారి మీదుగా సైకిల్‌పై వెళుతుండగా రాజమహేంద్రవరం నుంచి జగ్గంపేట బైక్‌పై వస్తున్న బలివాడ కిరణ్‌మహేష్ సైకిల్‌పై వెళుతున్న దుర్గారావును ఢీకొట్టాడు. దుర్గారావు తీవ్రంగా గాయపడగా కిరణ్ మహేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.



కేక్ కట్ చేస్తున్న రవికుమార్

'మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలి'

జగ్గంపేట: దళితుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని దళిత ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షుడు మురారి రవికుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో నిర్వహించిన కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక దళితుడని మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. భారతదేశంలోనే అత్యధిక దళితులు ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నతమైన పదవుల్లో అధికారులుగా ఉన్నారన్నారు. టీడీపీ నాయకులు దళితులకు అండగా ఉన్నామని చెపుతూ వాళ్ల నాయకులతో కలిసి దళితులపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. తక్షణం మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పులి ప్రసాద్, నూకతట్టు వెంకటరమణ, కాకర శేషారావు, కాకర శ్రీనివాస్, వైసీపీ నాయకులు అడబాల పెదబాబు, కృపావరం, దున్నా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా విజేతలకు బహుమతుల ప్రదానం

గండేపల్లి: మండలంలోని మల్లేపల్లి, కొత్తూరులో ఈ నెల 19,20 తేదీల్లో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ కాకినాడ ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. పది టీమ్‌లు పాల్గొనగా ఫైనల్స్‌లో కబడ్డీలో సుబ్బ య్యమ్మపేట టీమ్, వాలీబాల్‌లో మల్లేపల్లి టీమ్ గెలు పొందింది. ఈ ఇరుజట్లకు నెహ్రూ యువ కేంద్ర వలం టీర్ గొల్లపిల్లి సత్తిబాబు బహుమతులు అందించారు. గ్రామ స్థాయిలో క్రీడాకారుల్లో ప్రతిభ వెలికితీసేందుకు ప్రభుత్వం ఖేల్ ఇండియా వంటివాటిని ప్రవేశపెడుతుందన్నారు. ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేస్తుందని సత్తిబాబు అన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న చిత్రం

● సినిమా గైడ్

జగ్గంపేట

స్లీనిx -1	ఆనందోబ్రహ్మ
స్లీనిx -2	జయ జానకి నాయక
రాజవేణి	ఫిదా
కృష్ణవేణి	గౌతమ్‌నంద
వెంకటరత్నం	మోహనరంగా
శ్రీ నాగేశ్వరా	నేనే రాజు నేనే మంత్రి

బ్రాందీషాపు తొలగించాలని ఆందోళన

జగ్గంపేట: గోకవరం రోడ్డులో సాయిబాబా ఆలయం పక్కనే ఉన్న బ్రాందీషాపును తొలగించాలని ఆదివారం వ్యాపారులు, గృహిణులు ఆందోళన నిర్వహించారు. బ్రాందీ షాపు ఎదుట దీక్షా శిబిరం ఏర్పాటుచేసుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో మరో బ్రాందీషాపు ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారని వెంటనే నిలుపుదల చేయాలన్నారు. ఈ దారిలో నాలుగు దేవాలయాలున్నాయన్నారు. మద్యంషాపు మీదుగా నెహ్రూ కాలనీ, టీచర్స్‌కాలనీ, అన్నపూర్ణ పోల్ట్రీ కాంప్లెక్స్‌కు వెళ్లే మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బంగారు, వస్త్ర దుకాణాలు, ఇతర ఫ్యాన్సీ, స్టేషనరీ షాపులు కూడా ఉన్నాయి. మద్యంషాపు వల్ల దుకాణాలకు వచ్చే కొనుగోలుదారులు, ఆలయాలకు వెళ్లే భక్తులు తగ్గిపోతున్నారని ఆందోళనకారులు తెలిపారు. తక్షణం బ్రాందీషాపు తొలగించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు జగ్గం పేట సీఐ, ఎస్ఐకు వినతి పత్రం అందించారు. కార్య క్రమంలో టీఎస్ సుందరం, ఎ.దుర్గారావు, ఎ.వెంకట రమణ, గంగరాజు, సూరిబాబు, పి.వెంకట్, వాసు, రాజు, శ్రీను, సూరిబాబు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న వ్యాపారులు, మహిళలు

ప్రమాదభరితంగా మలుపులు



రౌతులపూడి: మండల గ్రామాలకు వెళ్లే పలు రహదారి మలుపులు ప్రమాదంగా మారాయి. గిడజాం, బలరామపురం, ఏజెన్సీ గ్రామాలకు వెళ్లే పలు రహదారి మలుపులు ప్రమాదాలకు చిరునామాగా మారాయి. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడంతో వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



ప్రత్తిపాడులో ముద్రగడకు మద్దతుగా ధర్మవరం కాపుల ఆందోళన



కత్తిపూడిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపునేతలు



రౌతులపూడిలో గిడజాం చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాపు నాయకులు

ముద్రగడకు మద్దతుగా కొనసాగుతున్న ఆందోళన

ప్రత్తిపాడు: ముద్రగడకు మద్దతుగా కాపు నాయకులు ఆదివారం కూడా ఆందోళన చేపట్టారు. ధర్మవరం జేఏసీ నాయకులు జువ్వల చినబాబు, సానా నూకరాజునాయుడు, చక్కపల్లి సత్తిబాబు, బొల్లు సీతారామరాజు, ఆధ్వర్యంలో కాపు యువత, కార్యకర్తలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ధర్మవరం నుంచి ర్యాలీగా కిర్లంపూడి వెళ్లి ముద్రగడకు సంఘీభావం తెలిపారు. రహదారిపై బైఠాయించి ముద్రగడకు మద్దతుగా ఆందోళన జరిపారు. ఈ ఆందోళనలో జువ్వల సత్యనారాయణ, సిద్దా విజయబాబు, చల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం

శంఖవరం: కాపులకు రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం సాగిస్తామని కాపునేతలు గౌతు సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం కత్తిపూడి కోర్దమ్మ అమ్మవారి ఆలయం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. పాదయాత్రకు అనుమతి ఇవ్వకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గౌతు అర్జీబాబు, గౌతు గోవిందరాజులు, రావూరి వెంకటేశ్వరరావు, గౌతు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పాదయాత్రను ఎన్ని రోజులు అడ్డుకుంటారని జేఏసీ మండల నాయకులు కూరగాయల వెంకటరమణ ప్రశ్నించారు. గిడజాం గ్రామంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కొంతమంది కాపు నాయకులు పదవుల కోసం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వనిమి కూటయ్య, దాసరి దొంగయ్య, అల్లాడ రాజు, యర్రా నాగరాజు, బండారు దొంగబాబు, యర్రా గోవింద తదితరులు పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం

ఎం.అశోక్, ప్రత్తిపాడు ఎస్ఐ

● శాంతిభద్రతల విషయంలో తీసుకునే చర్యలేమిటి?

మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చి పనిచేస్తున్నాం.

● జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు తీసుకునే చర్యలేమిటి?

హైవే వెంబడి ప్రమాదాలు జరిగే ప్రదేశాల వద్ద తారు పీపాలు ఏర్పాటుచేసి వాహనాలు నెమ్మదిగా వెళ్లేందుకు చర్యలు. వాహనదారులు సీటుబెల్టు, హెల్మెట్ వినియోగించేలా అవగాహన కల్పిస్తున్నాం.

● ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలేమిటి ?

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే ఆటోల నుంచి వారిని దింపేసి తిరిగి ఆర్టీసీ బస్సుల్లో తరలిస్తున్నాం. ఆటోడ్రైవర్లు రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండకపోతే కేసులు నమోదు చేపడుతున్నాం.

● దొంగతనాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

స్టేషన్ పరిధిలో నైట్‌బీట్‌ల నిర్వహణ, పెట్రోలింగ్ తనిఖీలు చేస్తున్నాం.

● అల్లూరి సెంటర్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలేమిటి?

ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. సాయంకాలం సమయంలో పోలీస్ కానిస్టేబుల్‌తో పర్యవేక్షిస్తున్నాం.

● ప్రత్తిపాడు



రాజీవ్‌గాంధీ సేవలు మరువురానివి

ప్రత్తిపాడు: దివంగత రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలు మరువురానివని కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు ధర్నాలకోట శ్రీను అన్నారు. రాజీవ్ గాంధీ 73వ జయంతిని ఆదివారం ఆ పార్టీ మండల నాయకులు నిర్వహించారు. అంబేద్కర్ కళామందిరం సెంటర్ వద్ద రాజీవ్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో దాసరి సత్తిబాబు, ఇల్లంకి వీరబాబు, కడుగుల చంటి, శెట్టిబత్తుల అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ఏలేశ్వరం:	
వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి
కత్తిపూడి:	
సత్యనారాయణ	లై
రౌతులపూడి:	
శ్రీమహాలక్ష్మి	గురు



నిరుపేద చిన్నారులకు పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్న బ్యాంకు అధికారులు

సామాజిక సేవకు తోడ్పడాలి

ప్రత్తిపాడు: సామాజిక సేవకు ప్రతీ ఒక్కరూ చేయూతనందించి తోడ్పడాలని ప్రత్తిపాడు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి అధికారి కెవి నాయుడు కోరారు. ఆత్మీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేద విద్యార్థులకు పోషకాహార కిట్లు పంపిణీ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్రాంచి అధికారి నాయుడు మాట్లాడుతూ ఆత్మీయత సేవా సంస్థ నిరుపేద విద్యార్థులు నిస్సహాయులుగా ఉన్న మహిళలు, పలు కుటుంబాలకు సామాజిక దృక్పథంతో సేవ చేయడం అభినందనీయమన్నారు. ప్రతీ ఒక్కరూ సేవ చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆత్మీయత సేవా సంస్థ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ధర్నాలకోట ఓంనమశ్శివాయ, సలాది కృష్ణ, ఆత్మీయత సేవా సంస్థ సభ్యులు బేరి రాంబాబు, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

పోతులూరు రహదారి అధ్వానం

ప్రత్తిపాడు: మండలంలోని పోతులూరు రహదారి అధ్వానంగా తయారైంది. 16వ నెంబరు జాతీయరహదారి వన్నెపూడి సెంటర్ నుంచి మొదలుకుని కొడవలి, పోతులూరు, వాకపల్లి మీదుగా శాంతిఆశ్రమం జంక్షన్‌కు ఈ రహదారి కలుస్తుంది. పదికిలోమీటర్లు పైబడి ఉండే ఈ రహదారి పదిహేనేళ్లుగా మరమ్మతులు జరగకపోవడంతో శిథిలమైంది. అడుగుకో మడుగు మాదిరిగా పెద్దపెద్ద గోతులతో వాహనాలు నడిపేందుకు వీల్లేకుండా తయారైంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలు తరచూ మరమ్మతులకు గురై మొరాయిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు వంటివి ఈ మార్గంలో గోతుల్లోపడి ప్రమాదాల బారిన పడుతున్నాయి. గొల్లప్రోలు, ప్రత్తిపాడు మండలాల్లోని 15 గ్రామాలకు పైబడి అందుబాటులో ఉండే ఈ మార్గాన్ని అధికారులు, పాలకులు దృష్టిసారించి అభివృద్ధి పరచాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.



నీరుగారిన ప్రభుత్వ లక్ష్యం...

నెల్లిపూడిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి

శంఖవరం: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. కొన్నిచోట్ల లబ్ధిదారుడు నిర్మించుకోలేకపోవడంతో ఆ బాధ్యతను గుత్తేదార్లకు అప్పగించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ఒక్కో మరుగుదొడ్డికి ప్రభుత్వం రూ.15వేల నిధులు మంజూరు చేయగా గుత్తేదారుడు చేతివాటం చూపించి లబ్ధిదారుని దగ్గర అదనపు సొమ్మును వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో 277 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు కాగా 250 కి పైగా గుత్తేదార్లు నిర్మించారు. వాటి నిర్మాణానికి నిధులు సరిపోవడం లేదంటూ గుత్తేదారు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై విచారణ జరిపించి అదనంగా తీసుకున్న సొమ్మును ఇప్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

డబ్బులిస్తేనే నిర్మాణం చేస్తామన్నారు

బెండుకుర్తి విజయలక్ష్మి



తనకు వ్యక్తిగత మరుగుదొడ్డి మంజూరైందని సమాచారం వచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన సొమ్ము సరిపోదని రూ.4 వేలు ఇస్తేనే నిర్మాణం చేస్తామని గుత్తేదారుడు తెలిపాడు. దీంతో చేసేదేమీ లేక అప్పుచేసి గుత్తేదారుడికి డబ్బు చెల్లించాను.

మరుగుదొడ్డిలోకి వర్షపునీరు చేరుతోంది

గోపన కామేశ్వరి



ప్రభుత్వం మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్డిని గుత్తేదారుడి ద్వారా నిర్మించుకున్నాము. నిధులు సరిపోవని రూ.3వేలు అదనంగా సొమ్ము తీసుకున్నారు. నిర్మించి నెల కాకముందే వర్షపునీరు కారుతుండటంతో ఉపయోగించడానికి ఇబ్బందులు పడుతున్నాము.

దీనిపై పిర్యాదు అందలేదు

ఎంపీడీవో మల్లపురెడ్డి శ్రీను



నెల్లిపూడిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకి గుత్తేదారుడు అదనపు సొమ్ము వసూలు చేసినట్లు పిర్యాదు అందలేదు. ప్రభుత్వం అందిస్తున్న రూ.15వేలతోనే ఏ గుత్తేదారుడైనా నిర్మాణాలు సాగించాల్సి ఉంటుంది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు చేపడతాం.

పేదలకు దుస్తుల పంపిణీ

ఏలేశ్వరం: శ్రీజ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సీఈవో ఐఎస్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ కార్యదర్శి సత్యలక్ష్మీప్రసన్న అధ్యక్షతన లింగవరం కాలనీలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్‌పర్సన్ చేతుల మీదుగా 200 మంది పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ ఏడాది సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టుశిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించామని లక్ష్మీప్రసన్న వెల్లడించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు దాడిశెట్టి వీరబాబు, కె.త్రిమూర్తులు, బస్వా లక్ష్మి, టీడీపీ నేత కొప్పాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పోలవరం పునరావాసంపై భరోసా ఏది?

రంపచోడవరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిష్ఠాత్మకంగా మారిన పోలవరం ప్రాజెక్టు అనివార్యాన్ని వివరిస్తూ, నిర్వాసితులకు చట్టరీత్యా అందించే మెరుగైన పునరావాసంపై భరోసా కల్పించడంలో అధికార యంత్రాంగ వైఫల్యం ప్రభుత్వానికి శిరోభారమవుతోంది. 2018-19 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తుంటే పునరావాసం అంశమే అవాంతరంగా మారకుండా చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం చొరవ చూపలేకపోతోంది. 2013 పునరావస చట్టం ప్రకారమే నిర్వాసితులకు పునరావాసం కల్పించాలన్న డిమాండే అన్ని ప్రాంతాల నిర్వాసితుల ఉంచి సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంటే, సదరు చట్టం ప్రకారమే పునరావాస ప్రణాళికను అమలు చేస్తున్నామని విశ్వాసం కల్పించడంలో రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ అధికార యంత్రాంగం సర్వత్రా విఫలమవుతోంది. నిర్దేశిత పునరావాస చట్టం ప్రకారమే పోలవరం ప్రాజెక్టు కింద భూ సేకరణ, పునరావాస చర్యలు అమలులో ఉన్నాయని అధికార యంత్రాంగం చెపుతున్నా, ఆమేరకే అవి అమలవుతున్నాయన్న విశ్వాసం నిర్వాసితుల్లో కలగడం లేదు. కారణమేమంటే ముంపు ప్రాంతాలకు సంబంధించి పునరావాస, పునర్నిర్మాణ పథకాన్ని రూపొందించే విధానంలో సమగ్రంగా పారదర్శకత లోపించడమే ఇందుకు కారణమవుతోంది. అంతే కాకుండా తాము రూపొందించి ఖరారు చేసిన పునరావాస పథకాన్ని ఆయా ప్రాంతాలలోనే కాకుండా మండలస్థాయి, డివిజన్‌స్థాయి, ఐటీడీఏ స్థాయిలలో ప్రచారం చేయలేకపోవడం కారణమవుతోంది.

ముఖ్యంగా నిర్వాసితులను పూర్తిస్థాయి పునరావాసం కల్పించకుండానే తరలించి వేస్తారన్న ఆందోళన కూడా నిర్వాసితుల్లో కలుగుతోంది. దీనిని నివృత్తి చేసి పూర్తి స్థాయి పునరావాసం కల్పించడంతోనే నిర్వాసితులను తరలిస్తామని భరోసా కల్పించే పరిస్థితి లేదు. జిల్లాలోని ఐదు మండలాలలోని 234 ముంపు గ్రామాలను తక్షణం తరలించేస్తున్నారన్న అపోహను కూడా తొలగించలేకపోతున్నారు. పోలవరం ప్రాజెక్టు కింద తొలుత గ్రావటీతో నీటిని తరలించేందుకు వీలుగా 41.15 మీటర్ల కాంటూరు స్థాయిలోనే నీటిని నిల్వ చేస్తారని, ఈ దశలో ఐదు మండలాలలో కేవలం మూడు మండలాలలోని 50 గ్రామాలు మాత్రమే ముంపునకు గురవుతాయని, అవి కూడా దేవీపట్నం మండలంలో 38 గ్రామాలు, వి.ఆర్.పురం మండలంలో 11 గ్రామాలు, కూనవరం మండలంలో 1 గ్రామం మాత్రమే ముంపునకు గురవుతాయని వివరించిన అధికారి ఎవరూ లేరు. ఎక్కడికక్కడ జిల్లా స్థాయి కమిటీ సమావేశాలను కలెక్టర్‌రో లేక జాయింటు కలెక్టర్‌రో నిర్వహిస్తున్నా అది కేవలం మొక్కుబడి సమావేశాలు మాదిరిగానే సాగుతుండటంతో క్షేత్ర స్థాయిలో ఈ అంశాన్ని వివరించగలిగే వ్యవస్థ పునరావాస విధానంలో లేదు.

గతంలో పాక్షికంగానూ, లేక పూర్తిగానో కొందరికి పునరావాస, పరిహారాలు అందినా మారిన తాజా పరిస్థితులకు అణుగుణంగా ఇపుడు అందించే పునరావాస ఫలాలనే వారికి కూడా అందించాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది. అయితే చట్టంలో కూడా ఇందుకు సంబంధించి సానుకూల అంశం ఉన్నప్పటికీ అది ఆయా ప్రాంతాలలో ఎలా వర్తిస్తుందో? లేక ఎలా వర్తించదో? వివరించడంలో కూడా అధికారులు విఫలమే అవుతున్నారు. పాత చట్టం ప్రకారం భూ సేకరణ జరగకపోయినా, ఆ మేరకు అవార్డు మంజూరు కాకపోయినా, ఒక వేళ అవార్డు మంజూరైౖ ఐదేళ్లు దాటి భూమిని ఇంకా స్వాధీనం చేసుకోపోయినా పాత చట్టం ప్రకారం తీసుకున్న చర్యలన్నీ నిష్ప్రయోజనమే అయ్యి, ఖచ్చితంగా కొత్త చట్టం ప్రకారమే భూ సేకరణ, పునరావాసాలు అమలు చేయాల్సి ఉంటుంది. ఇక ఓ గ్రామానికి సంబంధించి పాత చట్టం ప్రకారం అవార్డు మంజూరు చేసినా కొందరికి చెల్లించి మెజారిటీ రైతాంగానికి పరిహారం చెల్లించని పరిస్థితుల్లో కూడా సదరు అవార్డు రద్దు అవుతుంది. విచిత్రమేమంటే ఈ అంశంలో అమాయకులైన నిర్వాసితులకే కాదు, అధికారులకు కూడా అవగాహన లేకపోవడమే ఇక్కడి సమస్యలకు కారణమవుతోంది. గతంలో పునరావాసాన్ని పొందిన దేవీపట్నం మండలంలోని ఏడు గ్రామాలకు అక్కడి నిర్వాసితుల డిమాండ్‌ను జిల్లా కలెక్టరు, పునరావాస కమీషనర్ సిఫార్సులతో పరిగణలోకి తీసుకుని రూ.55 కోట్ల ఉదార సహాయాన్ని ప్రభుత్వం 2016లో అందించింది. అదే తరహా సహాయాన్ని పలు గ్రామాలకు అందించే విషయాన్ని ఇక్కడి అధికారులు ప్రభుత్వానికి నివేదించడం ద్వారా కూడా ప్రయోజనాలు కలుగుతాయి.

సాధారణంగా గిరిజనులు తమ సమస్యల పరిష్కారానికి తమకు అండగా ఐటిడిఎ ఉంటుందన్న ధీమాతోఉంటారు. పునరవాస చర్యల విషయంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారినే ప్రాజెక్టు పరిపాలకుడిగా నియమించడంతో పునరావాస విభాగం ద్వారా ఎదురయ్యే సమస్యలను తీర్చాలని ఐటిడిఎను ఆశ్రయించడానికి గిరిజనులు వెనుకాడుతున్నారు. సదరు ప్రాజెక్టు అధికారి ప్రాజెక్టు పరిపాలకుడిగా తనపైనా తాను గిరిజనుల కోసం పోరాడుకోవాల్సిన పరిస్థితిని ఎలా ఎదుర్కొనగలరన్న సమస్య గిరిజన వర్గాలకు ఐటిడిఎపై విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేస్తోంది. ఈ పరిస్థితులను ప్రభుత్వంలోని ఉన్నత అధికార యంత్రాంగం గానీ, సంబంధిత ఆమాత్యులుగానీ ముఖ్యమంత్రి దృష్టికి ఇక్కడి సమస్యను తీసుకువెళితే ఆయనే తగిన పరిష్కారం చూపగలరన్న విశ్వాసం పలువురిలో వ్యక్తమవుతోంది.

7 రోజులే..

(మొదటి పేజీ తరువాయి) పథకాలలో చేతివాటం ప్రదర్శిస్తున్నారంటూ వైసీపీ ప్రచారం సాగిస్తోంది.

గెలుపు-ఓటమిల నిర్ణయంలో కీలకం కానున్న కాంగ్రెస్..

నగరంలో 17 వార్డులలో పోటీ చేసిన కాంగ్రెస్ ఈ ఎన్నికలలో తమ అభ్యర్థులకు చెప్పుకోదగ్గ ఓట్లు రాబట్టుకోవాలని ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఉనికిని మళ్లీ తెరపైకి తేవాలని ఆ పార్టీ నాయకులు, కేంద్రమాజీ మంత్రి పళ్లంరాజు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ తదితరులు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించుకున్నారు. పళ్లంరాజు కూడా వార్డులలో ప్రచారం చేపట్టడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు.

వైసీపీకి రెబల్స్ బెడద..

వైసీపీ అభ్యర్థులు రెబల్స్ బెడద తప్పేలాలేదు. 25 వార్డులలో రెబల్స్ ప్రభావం కన్పిస్తున్నా.. కనీసం 10వార్డులలో గెలుపు ఓటమిలను నిర్ణయించే ప్రభావిత శక్తిగా రెబల్స్ తమ ప్రతాపం చూపవచ్చని ఆ పార్టీ నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు. వైసీపీ బలంగా ఉన్న వార్డులలో రెబల్స్ ప్రభావంవల్ల ఆ పార్టీ అభ్యర్థులకు ఇబ్బందులు తప్పేలాలేవు. ఈ వారం రోజులలో తమ తమ ప్రచారాస్త్రాలకు మరింత పదుపు పెట్టి జనంలోకి వెళ్లేందుకు ప్రధాన పార్టీలు తమ నాయకులను రంగంలోకి దించుతున్నారు. ఈ వారంలో టీడీపీ తరపున ప్రచారం చేసేందుకు సీఎం చంద్రబాబు, వైసీపీ అభ్యర్థులకు ప్రచారం చేసేందుకు ఆపార్టీ అధినేత జగన్ కాకినాడ వచ్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.

భవనంపైనుంచి పడి కార్మికుడికి తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక కోటగుమ్మంవద్ద నిర్మాణంలో ఉన్న భవనంనుంచి కిందకు పడి ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక దానవాయిపేట గానుగుల వీధికి చెందిన కొయినపు నాగేశ్వరరావు రాడ్‌బైండ్ వర్కు చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో కోటగుమ్మం వద్ద నిర్మితమౌతున్న ఐదంతస్తుల భవనంలో పైఅంతస్తులో ఆదివారం పనిచేస్తుండగా ప్రమాదవశాత్తూ కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో స్థానికులు అతడిని హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాగేశ్వరరావుకు రెండు కాళ్లు విరిగిపోయి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్తున్నారు.

నిజమైన సేవకుడు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏడు వారాల నోము ఆచరించిన భక్తురాలికి రెండు చేతులూ లేవు. ఏడు వారాలు నోముపూర్తిచేసుకుని స్వామివారిని దర్శించుకుంది.

స్వామివారి అన్నప్రసాదం స్వీకరించేందుకు ఆమెకు తోడు ఎవరూ లేరు. ఈవిషయాన్ని గమనించిన వెంకన్న సన్నిధిలో సేవకుడు నాని గుర్తించాడు. వెంటనే ప్లేటులో స్వామివారి అన్నప్రసాదాన్ని తీసుకువచ్చి ఆమెకు తినిపించాడు. అమ్మభక్తిని ఆ యువకుడు చాటుకుని ఔరా అనిపించాడు.

పుష్కరాల రేవు వద్ద అధికారులు, ఉత్సవ కమిటీ మధ్య వాగ్వివాదం

రాజమహేంద్రవరం సిటీ: గణపతి నవరాత్రుల ఉత్సవాలకు అనుమతిలేకుండా పందిరి వేస్తున్నారంటూ రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ అధికారులు ఆదివారం రాత్రి స్థానిక పుష్కరాలరేవు వెలుపల ఉత్సవాల ఏర్పాట్లను అడ్డుకున్నారు. డిప్యూటీ కమిషనర్ ఫణిరామ్, సిటీ ప్లానర్ రామ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాసరావు కార్పొరేషన్ సిబ్బందితో వెళ్లి పందిరి నిర్మాణ పనులను ఆపారు. దీంతో విషయం తెలుసుకున్న ఉత్సవ కమిటీ సభ్యులు జక్కంపూడి రాజా, సుంకరచిన్ని, కార్పొరేటర్ బొంతా శ్రీహరి, వైసీపీ ఫ్లోర్‌లీడర్ షర్మిళా రెడ్డి తదితరులు అక్కడికి చేరుకుని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. రాజమహేంద్రవరంలో అనుమతి లేకుండా వేసిన వాటిని అన్నింటినీ వదిలి పుష్కరాలరేవు వెలుపల ఉత్సవాల ఏర్పాట్లను అడ్డుకోవడం సరైన విధానం కాదని మండిపడ్డారు. అనుమతులు లేని వాటిని తొలగిస్తున్నామని ఇక్కడ కూడా పందిరి నిర్మాణాన్ని నిలపుదల చేయాలని అధికారులు అన్నారు. దీంతో ఉత్సవ కమిటీకీ అధికారులకు మధ్య వాగ్వివాదం జరిగింది. త్రీటౌన్‌పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏదిఏమైనా పందిరి నిర్మాణం చేసి తీరతామని ఉత్సవ కమిటీ ప్రకటించింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.



పుష్కరాలరేవు వెలుపల అధికారులకు ఉత్సవ కమిటీకి వాగ్వివాదం దృశ్యం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమలు బెడిసికొట్టే అవకాశం వుంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఒక బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వాట్సాప్‌లో మిత్రులు.. సేవల్లో ప్రథములు..

సన్నిధానం ఆప్తులు

రాజమహేంద్రవరం మేయర్ పంతం రజనీశేషసాయి



మేయర్ రజనీ శేషసాయిని సన్మానిస్తున్న సన్నిధానం ఆప్తులు

కోరుకొండ: వాట్సాప్‌లో ఫ్రెండ్స్ గ్రూపులు ఉండడం సహజం. గుడ్ మార్నింగ్‌లతో మొదలై సరదా సంగతులెన్నో పంచుకుంటారు. ఇలాంటి స్నేహ భావంతోపాటు సేవా రంగంలో కలిసి పనిచేస్తున్న వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులతో ఏర్పడిన సన్నిధానం గ్రూపు సభ్యులు కోరుకొండ మండలం బూరుగుపూడి సమీపంలో ఉన్న కన్నాఆశ్రయ ఫౌండేషన్ మానసిక వికలాంగుల పాఠశాలలో ఆదివారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా కవి, రచయితల సన్నిధానం ఆప్తుల సమ్మేళనం జరిగింది. రాజమహేంద్రవరం బ్రౌన్ మందిరం నిర్వాహకులు సన్నిధానం శాస్త్రి అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా రాజమహేంద్రవరం మేయర్ పంతం రజనీశేషసాయి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంఘిక స్వచ్ఛంద సాహితీ కార్యక్రమాల ద్వారా సమాజంలో చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కన్నా ఆశ్రయ ఫౌండేషన్‌ను తాను మేయర్ అయిన వెంటనే సందర్శించానన్నారు. సన్నిధానం కుటుంబానికి మా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. ఈ వాట్సాప్ బృందంలో కార్పొరేటర్ కోసూరి చండీప్రియ, ఎస్ బ్యాంక్ మేనేజర్ ఘంటసాల శ్యామలాకుమారి, కన్నాఆశ్రయ ఫౌండేషన్ చైర్మన్ గండి శకుంతలాదేవి, కన్నాఆశ్రమ ఫౌండేషన్ నిర్వాహకుడు కోరం రాజబాబు, ప్రముఖ పారిశ్రామిక వేత్త కంటిపూడి సర్వారాయుడు తదితరులు ప్రసంగించారు. అనంతరం గోదారోళ్లమండి పాటతో సంచలనం సృష్టించిన నూజిళ్ల శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కె.శ్రీలక్ష్మి, ప్రసాద్, గోపీచంద్, తాడోజు హరికృష్ణ, బీవీఎస్ ఫణికుమార్, కాకినాడకు చెందిన నారాయణ తదితరులు పాల్గొన్నారు.


కూచిపూడి నృత్యం చేస్తున్న లక్ష్మీదీపిక

భిన్నత్వంలో ఏకత్వమే..

జుగల్ బందీ

శ్రీరాధాకృష్ణ కళాక్షేత్ర ఆధ్వర్యంలో ఒకే వేదికపై కూచిపూడి, కథక్ ప్రదర్శనలు

గోదావరి సిటీ: దక్షిణ భారతదేశపు కూచిపూడి, ఉత్తర భారతదేశపు కథక్ నృత్యాలను మేళవించి జాతీయ సమైక్యతను చాటి చెప్పే విధంగా వందేమాతరం అంటూ ధవళేశ్వరం శ్రీరాధాకృష్ణ కళాక్షేత్ర విద్యార్థి, ప్రముఖ కూచిపూడి నర్తకి లక్ష్మీదీపిక, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ప్రముఖ కథక్ నృత్యకారుడు సౌరబ్ చౌహాన్ వారివారి నృత్యాలను అభినయించి జగల్‌బందీ కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. రాజమహేంద్రవరం స్థానిక శ్రీవెంకటేశ్వర ఆనంకళాకేంద్రంలో శ్రీరాధాకృష్ణ కళాక్షేత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన జుగల్‌బందీ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఈసందర్భంగా ప్రముఖ నృత్యకారుడు సౌరబ్‌చౌహాన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అందరూ చిరునవ్వుతో ఆప్యాయంగా పలుకరిస్తారని, ఈ ఆతిథ్యాన్ని ఎప్పటికీ మరువలేనని, భాష, సంస్కృతి వేరైనప్పటికీ మనమంతా భారతీయులమన్నారు. ఈసందర్భంగా రాధాకృష్ణ కళాక్షేత్ర వ్యవస్థాపకుడు జీబీ నారాయణ మాట్లాడుతూ పూర్వ ఆచార వ్యవహారాలు, ఆ రాష్ట్ర గొప్పదనాన్ని వారి కళారూపాల ద్వారా చాటి చెప్పేవారని, కాలక్రమేణా ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత ఆ విధానం జుగల్‌బందీగా రూపాంతరం చెందిందన్నారు. వివిధ సంస్కృతి సంప్రదాయాలను సనాతన ధర్మాలను, దేశగౌరవాన్ని, ఖ్యాతిని తెలియజెప్పే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. తెలుగు ప్రత్యేకతలిడి రాష్ట్ర ఆస్థాన శిల్పి రాజ్‌కుమార్ వడయార్, సౌరబ్‌చౌహాన్, జి.బి.నారాయణ జ్యోతి ప్రజ్వలన చేశారు. జీబీ నారాయణ, ఉమాజయశ్రీ, లక్ష్మీదీపిక, బద్రి కృష్ణలను సౌరబ్‌చౌహాన్ వారి సంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. లక్ష్మీదీపిక స్వామి రారా యదువంశసుధాంబుధి చంద్ర అని ఆ నందగోపాల్‌ను స్తుతించి, భామనే సత్యభామనే అంటూ తన హావభావాలతో అలరించింది. సౌరబ్‌చౌహాన్ కథక్ నృత్యాన్ని వారి సంప్రదాయ విధానంలో అభినయించి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో జ్ఞానసరస్వతీ పీఠం అధ్యక్షుడు తోట సుబ్బారావు, శ్రీప్రకాష్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఏఎస్ఎన్ మూర్తి, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు. అతిథుల్ని నారాయణ జ్ఞాపికలతో సత్కరించారు.



జుగల్‌బందీలో లక్ష్మీదీపిక, సౌరబ్ చౌహాన్ ప్రదర్శన

ఈవీఎంలలో బ్యాలెట్ పేపర్ల పరిశీలన

కార్పొరేషన్: కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ వారి నియమ నిబంధనల ప్రకారం ముద్రించిన బ్యాలెట్ పేపర్లను ఆదివారం కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణలో పరిశీలించారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో చేపట్టిన ఈ ప్రక్రియను నగరపాలక సంస్థ కార్యదర్శి కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.రమేష్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సూర్యనారాయణ, మేనేజర్ కె.సత్యనారాయణలు పర్యవేక్షించారు. ఎన్నికలలో పోటీ చేసేందుకు అర్హత సాధించిన 241మంది అభ్యర్థులకు సంబంధించి 48డివిజన్ల పోలింగ్ స్టేషన్ల ఈవీఎంలలో అమర్చేందుకు ముద్రించిన బ్యాలెట్ పేపరులను పరిశీలించారు. సదరు బ్యాలెట్‌పేపరు సక్రమంగా ముద్రించినది, లేనిది చూసేందుకు ఈ బ్యాలెట్ పేపరు పరిశీలనా కార్యక్రమం చేపట్టారు. బ్యాలెట్ పేపరు పరిశీలనా కార్యక్రమంలో అందరు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.


బ్యాలెట్ పేపరులను పరిశీలిస్తున్న అధికారులు

గృహ నిర్మాణాలకు

చర్యలు చేపట్టండి : జేసీ

కలెక్టరేట్: ఎన్టీఆర్ గ్రామీణ పథకం కింద త్వరితగతిన గృహనిర్మాణాలు ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున హౌసింగ్, రెవన్యూ, మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జేసీ తన క్యాంపు కార్యాలయంలో అమలాపురం ఆర్డీవో, హౌసింగ్ పీడీ, మండల స్పెషల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అమలాపురం డివిజన్‌లో మందకొడిగా ఉన్న ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ గ్రామీణ్ 2016-17 కార్యక్రమం కింద 14189 గృహాలు జిల్లాకు కేటాయించగా ఇందులో ఎక్కువ మంజూర్లు అమలాపురం డివిజన్‌లో జారీచేయడం జరిగిందన్నారు. సమావేశంలో అమలాపురం ఆర్డీవో గణేష్‌కుమార్, హౌసింగ్ పీడీ విశ్వేశ్వరప్రసాద్, స్పెషల్ ఆఫీసర్లు డేవిడ్‌రాజు, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలకు అయినవిల్లిలో ఏర్పాట్లు


సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ

అయినవిల్లి: అయినవిల్లి సిద్ధివినాయకుని ఆలయంలో వినాయకచవితి ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. ఆదివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్సవం తొమ్మిది రోజులు భక్తుల సౌకర్యార్థం చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లు, మంచినీరు అందజేస్తామన్నారు. పోలీసు బందోబస్తు ఏర్పాటుచేస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఐదువేల మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి అధికసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశమున్నందున ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయాలను రంగులతో సుందరీకరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ ఇండియా జట్టుకు జిల్లా నుంచి ఇద్దరి ఎంపిక

రామచంద్రపురం: బాస్కెట్‌బాల్ అండర్-17 ఇండియా జట్టుకు రాష్ట్రం నుంచి ఇద్దరు ఎంపికవ్వగా ఆ ఇద్దరూ మన జిల్లా వాసులే కావడం విశేషం. ఈసందర్భంగా ఆదివారం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గన్నమని చక్రవర్తి విలేఖరులతో మాట్లాడుతూ ఈ జట్టుకు రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఏ విద్యార్థి అవారీ సాయిపవన్‌కుమార్, అనపర్తికి చెందిన ఎం.మణికంఠలు ఎంపికైనట్టు చెప్పారు. ఎంపికైన ఇండియా జట్టు ఈనెల24నుంచి మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరిగే శిక్షణకు హాజరవుతుందని శిక్షణ అనంతరం సెప్టెంబర్ 27నుంచి ఇండోనేషియాలో జరిగే ఏషియన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటుందని చక్రవర్తి తెలిపారు. ఈసందర్భంగా శ్రీకృత్తివెంటి క్రీడాప్రాంగణంలో ఎంపికైన సాయిపవన్‌కుమార్‌ను అసోసియేషన్ నాయకులు చెలికాని స్టాలిన్, పిల్లా వీరవెంకటసత్యనారాయణ, చెలంకూరి నాగేశ్వరరావు, జె.దుర్గాప్రసాద్, జి.జానకిరామయ్య, వై.ప్రసాద్ తదితరులు అభినందించారు.


ఎంపికైన క్రీడాకారుడిని అభినందిస్తున్న అసోసియేషన్

వైభవంగా వీరేశ్వరస్వామికి

లక్ష రుద్రాక్షార్చన



ఐ.పోలవరం: మురమళ్ల భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామికి లక్ష రుద్రాక్షార్చన పూజా కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. బ్రహ్మశ్రీ యనమండ్ర సత్యసీతారామశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పూజాకార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలుత ప్రముఖ పుణ్యక్షేత్రం కాశీ నుంచి తీసుకొచ్చిన రుద్రాక్షలకు మురమళ్ల పవిత్ర గోదావరి నదిలో వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ సంప్రోక్షణచేసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా ఆలయ సన్నిధికి చేరుకుని పూజాకార్యక్రమాలు ప్రారంభించారు. గణపతిపూజ, పుణ్యాహవచనం, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం వంటి పూజాకార్యక్రమాలు జరిపించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జంపన బాబు, ఈవో వై.సత్యనారాయణతోపాటు ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో అర్చకులు యనమండ్ర సుబ్బారావు, పేటేటి సుబ్బారావు, పేటేటి చంటిబాబు, కల్యాణబ్రహ్మ నాగాభట్ల రామకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ కరారి శ్రీనివాసరాజు, వేదపండితులు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

★★★
ఆంధ్రజ్యోతి
అమలాపురం
4
సోమవారం 21/8/2017
అమలాపురం । అమలాపురం టౌన్ । అమలాపురం రూరల్ । ఉప్పలగుప్తం । అల్లవరం

విద్యార్థులు పాదయాత్రల్లో పాల్గొనవద్దు

అమలాపురం టౌన్: పట్టణంలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున విద్యార్థులెవ్వరూ ఎటువంటి అనుమతులులేని పాదయాత్రల్లో పాల్గొనవద్దని పట్టణ సీఐ వైఆర్కే శ్రీనివాస్ విజ్ఞప్తిచేశారు. సెక్షన్ 30 అమలులో ఉన్నందున సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించేందుకు పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవల్సి ఉంటుందన్నారు. అనుమతిలేని పాదయాత్రల్లో విద్యార్థులు పాల్గొని బంగారు భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని హితవుపలికారు. పాఠశాల, కళాశాల యాజమాన్యాలు కూడా పరిస్థితులను వివరించాలని కోరారు.

కోతకు గురవుతున్న తీరభూమి

రైతుల భూములు సముద్రగర్భంలోకి
కనుమరుగైన అటవీ భూములు

అల్లవరం: వాతావరణంలో ప్రతికూల మార్పులు, తుపాన్లు కారణంగా సముద్ర అలలు ఎగసిపడి తీరభూమి కోతకు గురైంది. గడిచిన రెండు దశాబ్దాల్లో సుమారు 800 మీటర్ల మేర భూమి సముద్రగర్భంలో కలిసిపోయింది. తీరం వెంబడి అటవీశాఖ భూములు, రైతుల భూములు సముద్రకెరటాల ఉధృతికి కరిగిపోయి ఆ భూముల్లోని సరుగుడు, కొబ్బరిచెట్లు, తాడిచెట్లు కనుమరుగయ్యాయి. గతంలో ఓఎన్జీసీకి చెందిన రెండు బావులు సముద్రంలో కలిసిపోయాయి. అల్లవరం మండలం ఓడలరేవు, కొమరగిరిపట్నం, నక్కారామేశ్వరం వరకు తీరం వెంబడి భూమి కోతకు గురై సముద్రంలో కలిసిపోయింది. ప్రతినెలా అమావాస్యకు కెరటాల తాకిడి పెరిగి తరచూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా భూమి కోతకు గురై సముద్రపు నీరు ముందుకొస్తుంది. గత ప్రభుత్వ హయాంలో వైనతేయ నదీకోత నుంచి రక్షణకు కోట్లాది రూపాయల వ్యయంతో రక్షణ చర్యల్లో భాగంగా గ్రోయన్లు, పిచ్ రివిట్‌మెంట్లు ఏర్పాటుచేశారు. ఓడలరేవునుంచి ఎస్.యానాం మీదుగా చిర్రయానం సరిహద్దు వరకు ఓఎన్జీసీ నిధులతోకోత నివారణకై రక్షణచర్యలు తీసుకుంటామని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రకటించారు. రానున్న అమావాస్య, సూర్యగ్రహణం రోజున తీరభూమి మరింత కోతకు గురయ్యే ప్రమాదముంది. ఇప్పటికైనా రక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



పారా లీగల్ వలంటీర్లకు శిక్షణ

అమలాపురంటౌన్: మండల లీగల్ సెల్ ఆథారిటీ చైర్మన్, అమలాపురం రెండవ అదనపు జిల్లా జడ్జి బీఎస్‌వీ హిమబిందు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు పారా లీగల్ వలంటీర్ల శిక్షణ కార్యక్రమం స్థానిక కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. శని, ఆదివారం జరిగిన శిక్షణలో ప్రోగ్రాం చైర్మన్ బీఎస్‌వీ హిమబిందుతో పాటు సీనియర్ సివిల్ జడ్జి వై.నాగరాజు, మేజిస్ట్రేట్ ఎం.పవన్‌కుమార్, ఆర్డీవో జి.గణేష్‌కుమార్ అవగాహన కల్పించారు. లోక్‌అదాలత్ సభ్యులు కాట్రు సత్యచంద్రమోహన్, వీకేఎస్ భాస్కరశాస్త్రి, నక్కా వెంకట్రాజు, సీనియర్ న్యాయవాదులు మట్టపర్తి మురళీకృష్ణ, వీరా నాగేశ్వరరావు, పీవీ రమణమూర్తి, కముజు వీరవెంకటశ్రీనివాసరావు, ఎం.అచ్యుతానందరావులు అనేక చట్టాలపై అవగాహన కల్పించారు.

దొరబాబుకు పదవిపై హర్షం

అల్లవరం: నంగవరం గ్రామానికి చెందిన న్యాయవాది, బహుజన సమాజ్‌పార్టీ నాయకుడు యాళ్ల దొరబాబును బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పట్టపు రవి ప్రకటించడంతో పార్టీ జిల్లా కన్వీనర్ జిత్తుగ సత్యనారాయణ, పెచ్చెట్టి రామకృష్ణ, మెండి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.

ప్రయాణం ప్రమాదకరం



అల్లవరం: దశాబ్దాల క్రితం డ్రైన్లపై నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈవంతెనలపై ప్రయాణం ప్రమాదం అని తెలిసినా గత్యంతరం లేక వ్యవసాయకూలీలు, ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అల్లవరం మండలం యెంట్రికోన పంచాయతీ మొల్లిపొలం వద్ద లోయర్ కౌశిక మేజర్ డ్రైన్‌పై ఉన్న కాలిబాట వంతెన రైలింగ్ ఊడిపోయి ప్రమాదభరితంగా మారింది. పాత రైలింగ్ ఊచలతో కొత్తగా రైలింగ్ ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు. తాడికోన సమీపాన దేశికోడు డ్రైన్‌పై మరో శిథిల వంతెనది అదే పరిస్థితి. వాహనాల రాకపోకలకు వీలుగా అక్వా రైతులే రైలింగ్ ధ్వంసం చేశారు. శిథిల వంతెనల వద్ద ప్రమాదాలు జరగకుండా రైలింగ్ నిర్మించాలని మండల పరిషత్ ఇంజనీరింగ్ అధికారులను పలువురు కోరుతున్నారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి
స్క్రీన్-1 లై
స్క్రీన్-2 ఆనబెల్
గణపతి నిన్నుకోరి
రమా నేనే రోజు నేనే మంత్రి
శేఖర్ స్క్రీన్-1 ఆనందోబ్రహ్మ
స్క్రీన్-2 దర్శకుడు
శ్రీలలిత ప్రతిక్షణం
వెంకటరామ జయ జానకి నాయక
వెంకటరమణ ఫిదా

గాయకుడు రామకృష్ణ జయంతి



రామకృష్ణకు నివాళులర్పిస్తున్న దృశ్యం

అమలాపురం టౌన్: సినీ నేపథ్య గాయకుడు వి.రామకృష్ణ జయంతి వేడుకలను అమలాపురంలో చేతివృత్తుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవాదుల సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో తొలుతు రామకృష్ణ చిత్రపటానికి ముచ్చల పల్లంరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, దానవీరశూరకర్ణ సినిమాలో రామకృష్ణ పాడిన పాటలు నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో వియ్యూరి నాగసుబ్రహ్మణ్యం, దామిశెట్టి సత్యనారాయణ, కందాల సూర్యనారాయణ, మోర్త శ్యామ్, గున్నేపల్లి భీమశంకర్, పొలమూరి రామకృష్ణ, ధవళేశ్వరపు ప్రకాష్, దేవాదుల గాయత్రిదేవి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కార్మికులు సంఘటితమవ్వాలి



మాట్లాడుతున్న నాయకుడు డీబీ లోక్

అమలాపురం టౌన్: ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు, కార్మికులు తమతమ యూనియన్లకు రాజీనామాలు చేసి ఏపీఎస్ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పరిధిలోకి వచ్చి సంఘటితంగా పనిచేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అమలాపురం త్రిరత్న బుద్ధ విహార్‌లో ఆదివారం సంఘ డిపో గౌరవాధ్యక్షుడు డీబీ లోక్, ఎస్టీ ఎస్సీ సంఘం రాష్ట్రనాయకుడు కేఈ శాస్త్రి, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.అబ్రహం, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.థామస్‌రావు, అదనపు ప్రధాన కార్యదర్శి ఎ.థామస్, జాయింట్ సెక్రటరీ పి.శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎస్సీ ఎస్టీ కార్మికులు, ఉద్యోగులు ఒకే సంఘం పరిధిలోకి రావడం ద్వారా సమస్యల పరిష్కారం సుగమమవుతుందని వక్తలు పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఆర్టీసీ ఎన్నికల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేయనున్న ఎస్టీ ఎస్సీ ఉద్యోగుల సంక్షేమసంఘం ద్వారానే పోటీచేయాలని నిర్ణయించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎంవీవీఎస్ నారాయణ, డిపో కార్యదర్శి బీఎస్ నారాయణ, డిపో అధ్యక్షుడు ఎంఎస్ నారాయణ, మసేనురావు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

అమలాపురంటౌన్: దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన ఘనత దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీకే దక్కుతుందని పలువురు వక్తలు అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ, పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాఖల ఆధ్వర్యంలో ఆదివారం రాజీవ్ జయంతి వేడుకలను నిర్వహించారు. గ్రామ పంచాయతీలకు జవసత్వాలు నింపి నిధులు, విధులు కల్పించిన ఘనత రాజీవ్‌దేనని పలువురు అన్నారు. తొలుత నల్లవంతెన దిగువన ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు అయితాబత్తుల సుభాషిణి, పీసీసీ కార్యదర్శులు కొత్తూరి శ్రీను, వంటెద్దు బాబిలతోపాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు యార్లగడ్డ రవీంద్ర, తోపెల్ల సుబ్రహ్మణ్యం, వక్కా బాబు, అరళ్లపల్లి ముత్యం, జోగి అర్జునరావు, మహమ్మద్ షకీలా, వర్రే శేషు, పులుసుగంటి ప్రకాష్, పఠాన్ ఇబ్రహీంఖాన్, పేరి శర్మ, అరిగెల శ్రీరామమూర్తి, దంగేటి వెంకటరమణ, కోటిపల్లి బాపన్న పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన రాజీవ్ జయంతి వేడుకల్లో నాయకులు ములపర్తి సత్యనారాయణ, ముషిణి శివప్రసాద్, కడలి సత్యనారాయణ, రాయుడు గంగాభవాని, యల్లమిల్లి వెంకటేశ్వరరావు, పి.రామలక్ష్మి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

తపాలా ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం

అమలాపురం టౌన్: గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. కేంద్ర ప్రభుత్వంతో పాటు తపాలాశాఖ గ్రామీణ తపాలా ఉద్యోగులను పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర తపాలా ఉద్యోగుల సమన్వయసమితి ఆధ్వర్యంలో ఈనెల 23న ఒకరోజు సమ్మెకు దిగుతున్నట్టు సంఘ చైర్మన్ సీహెచ్ కోటేశ్వరరావు, కన్వీనర్ కె.వెంకటేశ్వర్లు ప్రకటించారు. అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని రాష్ట్ర వికలాంగ మహాసంఘటన్ నాయకులు నిమ్మకాయల సురేష్, చిక్కాల రవిశంకర్‌లు సందర్శించి సంఘీభావం తెలిపారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెతో గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ లావాదేవీలు స్తంభించిపోయాయన్నారు. గ్రామీణ డాక్ సేవక్స్ న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 23న గ్రామీణ తపాలా ఉద్యోగులకు మద్దతుగా సమ్మెకు దిగుతున్నట్టు అమలాపురం డివిజన్ కార్యదర్శి కె.మధుసూదనరావు తెలిపారు. సమన్వయసమితి పరిధిలోని అన్ని వర్గాల ఉద్యోగులు, సిబ్బంది సమ్మెలో పాల్గొంటారన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగులకు సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, 8 గంటల పనివిధానం కల్పించి డిపార్ట్‌మెంటల్ ఉద్యోగులుగా గుర్తించి అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని, కమలేష్‌చంద్ర కమిటీ నివేదికను అమలుచేయాలని నినాదాలుచేశారు. సమ్మె శిబిరంలో జీడీఎస్ రాష్ట్రసంఘ కోశాధికారి వీవీ రామకృష్ణ, సీహెచ్‌వీవీ ప్రసాదరాజు, కె.జాన్సన్, సీహెచ్ సత్తెన్న, సీహెచ్ కోటయ్య పాల్గొన్నారు.



సమ్మె శిబిరంలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని
రక్తదాన శిబిరం ఏర్పాటు

అమలాపురం టౌన్: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వరుణ్‌తేజ ఫ్యాన్స్ అధ్యక్షుడు పిండి రాజా ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అమలాపురంలో జరిగిన కార్యక్రమానికి డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్, పట్టణ సీఐ వైఆర్కే శ్రీనివాస్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అభిమానులు ఏర్పాటుచేసిన కేక్‌ను డీఎస్పీ ప్రసన్నకుమార్ కట్ చేసి మెగా అభిమానులకు పంచారు. అనంతరం మెగా అభిమానులు చేస్తున్న సేవాకార్యక్రమాలను వారు కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు నల్లా చిట్టిబాబు, బ్లడ్‌బ్యాంకు కన్వీనర్ నల్లా నాయుడు, బోనం మల్లేష్, గునిశెట్టి బాబు, నల్లా వెంకటేశ్వరరావు, లింగోలు కృష్ణ, పెద్దిరెడ్డి రాజా, వర్రే ఫణి, టీడీపీ నాయకుడు పిండి సాయిబాబుతోపాటు అధికసంఖ్యలో మెగా అభిమానులు పాల్గొన్నారు.



శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

కాపులకు బీసీ రిజర్వేషన్‌ కల్పించాలి

అమలాపురంలో కాపు నేతల నిరసనలు



మొక్క నాటుతున్న అజయ్

అమలాపురంటౌన్: ఆరునెలల్లో హామీలు అమలుచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులకు ఇచ్చిన హామీలను విస్మరించారని రాష్ట్ర కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ అన్నారు. దున్నపోతుపై వర్షం కురిసినట్టుగా కాపుల గోడును పట్టించుకోని స్థితిలో రాష్ట్రప్రభుత్వం ఉందని ఆరోపించారు. కాపులకు ఇచ్చిన హామీలను అమలుచేసి బీసీ రిజర్వేషన్లు కల్పించాలని నినాదాలతో హోరెత్తించారు. ఆదివారం అమలాపురంలో జరిగిన నిరసన ప్రదర్శనలో కాపునాయకులు వాకపల్లి శ్రీను, సుంకర పెదకాపు, కొమ్మూరి త్రిమూర్తులు, గండు రాజు, నలాది చక్రి, యేడిద శ్రీను, సాధనాల మురళి, అరిగెల్లపల్లి ముత్యం,వర్రే శేషు, అరిగెల శ్రీరామమూర్తి, నల్లా శ్రీను, బండారు సత్తిబాబు, చిక్కం కిట్టు, మన్నే కృష్ణ, కొలగాని నాయుడు పాల్గొన్నారు.



దున్నపోతు వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

ప్రకృతికి మొక్క..సమాజానికి కాపు రక్ష

ప్రకృతికి మొక్క...సమాజానికి కాపు రక్ష అంటూ దివంగత కాపు ఉద్యమనేత నల్లా సూర్యచంద్రరావు తనయుడు అజయ్ నినాదాలు చేశారు. ఆయన నేతృత్వంలో కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలంటూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. స్థానిక రాతిబడి వద్ద మొక్కలు నాటారు. కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించడం ద్వారా కాపులు సమాజానికి రక్షణగా నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సూదా గణపతి, బండారు రామ్మోహనరావు, గుర్రాల చంద్రశేఖర్, సుంకర కృష్ణారావు, రవణం వేణు, వాండ్రపు లక్ష్మణరావు, రంకిరెడ్డి రాజా, కరాటం ప్రవీణ్, గుర్రాల వీరబాబు, పోలిశెట్టి కన్నా, నల్లా వెంకటేశ్వరరావు, మామిడిపల్లి ప్రవీణ్, ఆశెట్టి పవన్‌రత్నాజీ, మామిళ్లపల్లి రాజారావు, సాధనాల సుబ్రహ్మణ్యం, గోకరకొండ గోవింద్, అయ్యల బాషా పాల్గొన్నారు.

ముద్రగడకు మద్దతుగా భారీ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న కాపులు

ఉప్పలగుప్తం: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా ఆదివారం గొల్లవిల్లిలో టీబీకే జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సిరిపల్లి-మునిపల్లి ఆర్‌అండ్‌బీ రహదారిపై గొల్లవిల్లి సెంటర్ నుంచి ఓఎన్జీసీ సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. గరిటెలు, కంచాలతో ధ్వనిచేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చీకట్ల అబ్బాయి, ఎంపీపీ శిరంగు రాజా, మోటూరి సాయి, ఆకుల సూర్యనారాయణమూర్తి, శిరంగు సత్తిరాజు, బద్రి బాబ్జి, నిమ్మకాయల నాగేంద్రప్రసాద్, జిన్నూరి వెంకటేశ్వరరావు, చిక్కం గురుప్రసాద్, చిక్కం సూర్యమోహన్, నలాది శివాజీ, దామిశెట్టి జయ, బెండా సతీష్,ఆకుల వెంకటరెడ్డినాయుడు, సూదా లక్ష్మీనారాయణ, దూలం సూరిబాబు, సుంకర బుజ్జి, నాగులపల్లి పరశురామ్, బద్రి రాజేష్, నిమ్మకాయల మను, చిక్కం బాలయ్య, కంఠంశెట్టి చిన్ని, నల్లా విజయ్,గనిశెట్టి కిశోర్ పాల్గొన్నారు.

రాజీవ్ జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న నాయకులు

ఉప్పలగుప్తం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం జరుపుకున్నారు. గొల్లవిల్లి సెంటర్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీసీసీ కార్యదర్శి చీకట్ల అబ్బాయి, మండలశాఖ అధ్యక్షుడు పండు వీరవెంకటసత్యనారాయణ, బ్లాక్ టు అధ్యక్షుడు చిక్కం సూర్యమోహన్, డీసీసీ ఉపాధ్యక్షుడు దామిశెట్టి జయ, శిరంగు సత్తిరాజు, నిమ్మకాయల నాగేంద్రప్రసాద్,బద్రి వెంకటేశ్వరరావు, దోనిపాటి విజయలక్ష్మి,ఆకుల వెంకటరెడ్డినాయుడు పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఉప్పలగుప్తం: చల్లపల్లి సెంటర్‌లో దళితుల ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రొక్కాల సత్యనారాయణ, కాట్రు ఆనందరావు, జంగా శ్రీనివాసరావు, కొల్లి వెంకటేశ్వరరావు, మోర్త సుబ్బారావు, బడుగు అర్జునరావు, కుంచే వెంకటేశ్వరరావు, బీర బాబూరావు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

వైసీపీ పాలనలోనే పేదల సంక్షేమం సాధ్యం

మాజీ మంత్రి పినిపే విశ్వరూప్

ఉప్పలగుప్తం: వైసీపీ పాలనలో మాత్రమే బడుగు, బలహీన వర్గాల సంక్షేమం సాధ్యమని మాజీ మంత్రి, వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ అన్నారు. ఎస్.యానాంలో పార్టీ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వైసీపీ నాయకుడు లంకే శ్రీను స్వగృహం వద్ద జరిగిన సమావేశంలో ఎస్సీబీసీ వర్గాలకు చెందిన పలువురు వైసీపీలో చేరారు. విశ్వరూప్‌వారికి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు ర్యాలీ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, ఎంపీపీ శిరంగు రాజా, మోటూరి సాయి, జిన్నూరి వెంకటేశ్వరరావు, చిక్కం బాలయ్య, స్థానిక నాయకులు పొగాకు శ్రీను, జోగి రామ్మోహన్‌రాజారావు, లంకే శ్రీను, పెట్టా అప్పారావు, అయితాబత్తుల సూరిబాబు, ఒలేటి రమణ, పలచోళ్ల కోటి, ఏపీ నాయుడు, అడబాల సాయి, ముత్తాబత్తుల సురేష్, కొల్లు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న విశ్వరూప్

ఫ్లెక్సీల ఏర్పాటుపై వివాదం

గ్రామంలో ఒక ప్రాంతంలో టీడీపీ నాయకుల ఫ్లెక్సీలకు అడ్డుగా వైసీపీ ఫ్లెక్సీలు ఏర్పాటుచేయడంపై వివాదం నెలకొంది.

విశ్వరూప్‌ను అడ్డుకున్న మత్స్యకారులు

గ్రామపర్యటనలో ఆదివారం విశ్వరూప్‌ను స్థానిక మత్స్యకారులు అడ్డుకున్నారు. మత్స్యకార ప్రాంతంలోకి ప్రవేశించే సమయంలో లంకే భీమరాజు ఆధ్వర్యంలో మత్స్యకారులు తమ ప్రాంతంలోకి రావద్దని విశ్వరూప్‌కు స్పష్టం చేశారు. అయిదేళ్ల స్థానిక శాసనసభ్యునిగా, మంత్రిగా తమకు న్యాయం చేయకపోగా అన్యాయం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ స్వాధీనంలో ఉన్న పర్రభూమిపై వేరే వారికి పట్టాలు ఇవ్వడంపై ధ్వజమెత్తారు. వేరే వారికి పట్టాలు ఇచ్చింది నిజమా కాదా అని నిలదీశారు. కెయిర్న్ సంస్థ గ్రామానికి మంజూరు చేస్తున్న సీఎస్ఆర్ నిధులను వేరే ప్రాంతాలకు మళ్లించి తమ ప్రాంతం అభివృద్ధి చెందకుండా అడ్డుకున్నారంటూ వ్యాఖ్యానించారు. అయితే పరిస్థితి ఉద్రిక్తతకు దారితీయడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పోలీసుల జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం విశ్వరూప్ నేరుగా గ్రామంలో పర్యటించారు. టీడీపీకి చెందిన మత్స్యకార నాయకులు మాట్లాడుతూ గ్రామంలో మత్స్యకారుల మధ్య చిచ్చుపెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే విశ్వరూప్ పర్యటన ఏర్పాటుచేశారన్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

'విద్యా సంస్థల నిర్వాహకులు, కరస్పాండెంట్లపై దాడి దారుణం'

అమలాపురం టౌన్: విద్యార్థుల బంగారు భవితకు పాటుపడే విద్యాలయ నిర్వాహకులు, కరస్పాండెంట్లపై విద్యార్థి సంఘ నాయకులు దాడికి పాల్పడటాన్ని అప్సా జిల్లాసంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. అప్సా రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షుడు పుల్లయ్య, కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలపై ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థిసంఘం నాయకులు దాడి చేయడాన్ని ఆదివారం రాత్రి అమలాపురంలో జరిగిన జిల్లాసంఘం సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఆసుపత్రిలో పరామర్శకు వెళ్లిన పాఠశాలల కరస్పాండెంట్లపై పాశవిక దాడిని ఏపీ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని సంఘం అధ్యక్షుడు మంగళంపల్లి అంజిబాబు, ప్రధాన కార్యదర్శి టీవీరావు(తీక్షన), రాష్ట్ర కమిటీ సభ్యుడు వరసాల రవిలు తెలిపారు.

యథేచ్ఛగా పంట కాల్వల ఆక్రమణ

అల్లవరం: ఇరిగేషన్ అధికారులు పట్టించుకోక అల్లవరం మండలంలోని పలు పంటకాల్వలు, పంటబోదెలు, గట్లు ఆక్రమణల బారిన పడ్డాయి. ఆక్రమించుకుని కొబ్బరి మొక్కలు, అరటి తదితర మొక్కలు పెంచుతున్నారు. కొందరైతే గట్లపై నడవడానికి వీలు లేకుండా దడులు కడుతున్నారు. ఒక పొలం నుంచి మరొక పొలానికి వెళ్లకుండా ఆక్రమణలు ఇబ్బందిగా మారి వివాదాస్పదమవుతున్నాయి. మండల పరిధిలోని ప్రతి గ్రామంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అధికారులు, నీటిసంఘాల అధ్యక్షులు జోక్యం చేసుకుని పంటకాల్వలు, పంటబోదెలపై ఉన్న ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ఆక్రమణల చెరలో పంటకాల్వ



కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలి

అమలాపురంలో కాపు నేతల నిరసనలు



మొక్క నాటుతున్న అజయ్



దున్నపోతు వద్ద నిరసన తెలపుతున్న నాయకులు

అమలాపురంటౌన్: ఆరునెలల్లో హామీలు అమలుచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులకు ఇచ్చిన హామీలను విస్మరించారని రాష్ట్ర కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ అన్నారు. దున్నపోతుపై వర్షం కురిసినట్టుగా కాపుల గోడును పట్టించుకోని స్థితిలో రాష్ట్రప్రభుత్వం ఉందని ఆరోపించారు. కాపులకు ఇచ్చిన హామీలను అమలుచేసి బీసీ రిజర్వేషన్లు కల్పించాలని నినాదాలతో హోరెత్తించారు. ఆదివారం అమలాపురంలో జరిగిన నిరసన ప్రదర్శనలో కాపునాయకులు వాకపల్లి శ్రీను, సుంకర పెదకాపు, కొమ్మూరి త్రిమూర్తులు, గండు రాజు, సలాది చక్రి, యేడిద శ్రీను, సాధనాల మురళి, అరళ్లపల్లి ముత్యం,వర్రే శేషు, అరిగెల శ్రీరామమూర్తి, నల్లా శ్రీను, బండారు సత్తిబాబు, చిక్కం కిట్టు, మన్నే కృష్ణ, కొలగాని నాయుడు పాల్గొన్నారు.

ప్రకృతికి మొక్క..సమాజానికి కాపు రక్ష

ప్రకృతికి మొక్క...సమాజానికి కాపు రక్ష అంటూ దివంగత కాపు ఉద్యమనేత నల్లా సూర్యచంద్రరావు తనయుడు అజయ్ నినాదాలు చేశారు. ఆయన నేతృత్వంలో కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలంటూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. స్థానిక రాతిబడి వద్ద మొక్కలు నాటారు. కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించడం ద్వారా కాపులు సమాజానికి రక్షణగా నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సూదా గణపతి, బండారు రామ్మోహనరావు, గుర్రాల చంద్రశేఖర్, సుంకర కృష్ణారావు, రవణం వేణు, వాండ్రపు లక్ష్మణరావు, రంకిరెడ్డి రాజా, కరాటం ప్రవీణ్, గుర్రాల వీరబాబు, పోలిశెట్టి కన్నా, నల్లా వెంకటేశ్వరరావు, మామిడిపల్లి ప్రవీణ్, ఆశెట్టి పవన్‌రత్నాజీ, మామిళ్లపల్లి రాజారావు, సాధనాల సుబ్రహ్మణ్యం, గోకరకొండ గోవింద్, అయ్యల బాషా పాల్గొన్నారు.

ముద్రగడకు మద్దతుగా భారీ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న కాపులు

ఉప్పలగుప్తం: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా ఆదివారం గొల్లవిల్లిలో టీబీకే జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సిరిపల్లి-మునిపల్లి ఆర్‌అండ్‌బీ రహదారిపై గొల్లవిల్లి సెంటర్ నుంచి ఓఎన్జీసీ సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. గరిటెలు, కంచాలతో ధ్వనిచేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చీకట్ల అబ్బాయి, ఎంపీపీ శిరంగు రాజా, మోటూరి సాయి, ఆకుల సూర్యనారాయణమూర్తి, శిరంగు సత్తిరాజు, బద్రి బాబ్జి, నిమ్మకాయల నాగేంద్ర ప్రసాద్, జిన్నూరి వెంకటేశ్వరరావు, చిక్కం గురుప్రసాద్, చిక్కం సూర్యమోహన్, సలాది శివాజీ, దామిశెట్టి జయ, బెండా సతీష్,ఆకుల వెంకటరెడ్డినాయుడు, సూదా లక్ష్మీనారాయణ, దూలం సూరిబాబు, సుంకర బుజ్జి, నాగులపల్లి పరశురామ్, బద్రి రాజేష్, నిమ్మకాయల మను, చిక్కం బాలయ్య, కంఠంశెట్టి చిన్ని, నల్లా విజయ్,గనిశెట్టి కిశోర్ పాల్గొన్నారు.

రాజీవ్ జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న నాయకులు

ఉప్పలగుప్తం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం జరుపుకున్నారు. గొల్లవిల్లి సెంటర్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీసీసీ కార్యదర్శి చీకట్ల అబ్బాయి, మండలశాఖ అధ్యక్షుడు పండు వీరవెంకటసత్యనారాయణ, బ్లాకు అధ్యక్షుడు చిక్కం సూర్యమోహన్, డీసీసీ ఉపాధ్యక్షుడు దామిశెట్టి జయ, శిరంగు సత్తిరాజు, నిమ్మకాయల నాగేంద్రప్రసాద్,బద్రి వెంకటేశ్వరరావు, దోనిపాటి విజయలక్ష్మి,ఆకుల వెంకటరెడ్డినాయుడు పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఉప్పలగుప్తం: చల్లపల్లి సెంటర్‌లో దళితుల ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రొక్కాల సత్యనారాయణ, కాట్రు ఆనందరావు, జంగా శ్రీనివాసరావు, కొల్లి వెంకటేశ్వరరావు, మోర్త సుబ్బారావు, బడుగు అర్జునరావు, కుంచె వెంకటేశ్వరరావు, బీర బాబూరావు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

వైసీపీ పాలనలోనే పేదల సంక్షేమం సాధ్యం

మాజీ మంత్రి పినిపే విశ్వరూప్

ఉప్పలగుప్తం: వైసీపీ పాలనలో మాత్రమే బడుగు, బలహీన వర్గాల సంక్షేమం సాధ్యమని మాజీ మంత్రి, వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ అన్నారు. ఎస్.యానాంలో పార్టీ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వైసీపీ నాయకుడు లంకే శ్రీను స్వగృహం వద్ద జరిగిన సమావేశంలో ఎస్సీ,బీసీ వర్గాలకు చెందిన పలువురు వైసీపీలో చేరారు. విశ్వరూప్‌వారికి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు ర్యాలీ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, ఎంపీపీ శిరంగు రాజా, మోటూరి సాయి, జిన్నూరి వెంకటేశ్వరరావు, చిక్కం బాలయ్య, స్థానిక నాయకులు పొగాకు శ్రీను, జోగి రామ్మోహన్‌రాజారావు, లంకే శ్రీను, పెట్టా అప్పారావు, అయితాబత్తుల సూరిబాబు, ఓలేటి రమణ, పలచోళ్ల కోటి, ఏపీ నాయుడు, అడబాల సాయి, ముత్తాబత్తుల సురేష్, కొల్లు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న విశ్వరూప్

ఫ్లెక్సీల ఏర్పాటుపై వివాదం

గ్రామంలో ఒక ప్రాంతంలో టీడీపీ నాయకుల ఫ్లెక్సీలకు అడ్డుగా వైసీపీ ఫ్లెక్సీలు ఏర్పాటుచేయడంపై వివాదం నెలకొంది.

విశ్వరూప్‌ను అడ్డుకున్న మత్స్యకారులు

గ్రామపర్యటనలో ఆదివారం విశ్వరూప్‌ను స్థానిక మత్స్యకారులు అడ్డుకున్నారు. మత్స్యకార ప్రాంతంలోకి ప్రవేశించే సమయంలో లంకే భీమరాజు ఆధ్వర్యంలో మత్స్యకారులు తమ ప్రాంతంలోకి రావద్దని విశ్వరూప్‌కు స్పష్టం చేశారు. అయిదేళ్లు స్థానిక శాసనసభ్యునిగా, మంత్రిగా తమకు న్యాయం చేయకపోగా అన్యాయం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ స్వాధీనంలో ఉన్న పర్రభూమిపై వేరే వారికి పట్టాలు ఇవ్వడంపై ధ్వజమెత్తారు. వేరే వారికి పట్టాలు ఇచ్చింది నిజమా కాదా అని నిలదీశారు. కెయిర్న్ సంస్థ గ్రామానికి మంజూరు చేస్తున్న సీఎస్‌ఆర్ నిధులను వేరే ప్రాంతాలకు మళ్లించి తమ ప్రాంతం అభివృద్ధి చెందకుండా అడ్డుకున్నారంటూ వ్యాఖ్యానించారు. అయితే పరిస్థితి ఉద్రిక్తతకు దారితీయడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పోలీసుల జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం విశ్వరూప్ నేరుగా గ్రామంలో పర్యటించారు. టీడీపీకి చెందిన మత్స్యకార నాయకులు మాట్లాడుతూ గ్రామంలో మత్స్యకారుల మధ్య చిచ్చుపెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే విశ్వరూప్ పర్యటన ఏర్పాటుచేశారన్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

'విద్యా సంస్థల నిర్వాహకులు, కరస్పాండెంట్లపై దాడి దారుణం'

అమలాపురం టౌన్: విద్యార్థుల బంగారు భవితకు పాటుపడే విద్యాలయ నిర్వాహకులు, కరస్పాండెంట్లపై విద్యార్థి సంఘ నాయకులు దాడికి పాల్పడటాన్ని అపుస్మా జిల్లాసంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. అపుస్మా రాష్ట్ర సంఘ గౌరవాధ్యక్షుడు పుల్లయ్య, కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలపై ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థిసంఘ నాయకులు దాడి చేయడాన్ని ఆదివారం రాత్రి అమలాపురంలో జరిగిన జిల్లాసంఘ సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఆసుపత్రిలో పరామర్శకు వెళ్లిన పాఠశాలల కరస్పాండెంట్లపై పాశవిక దాడిని ఏపీ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని సంఘ అధ్యక్షుడు మంగళంపల్లి అంజిబాబు, ప్రధాన కార్యదర్శి టీవీరావు(తిక్కన), రాష్ట్ర కమిటీ సభ్యుడు వరసాల రవిలు తెలిపారు.

యథేచ్ఛగా పంట కాల్వల ఆక్రమణ



ఆక్రమణల చెరలో పంటకాల్వ

అల్లవరం: ఇరిగేషన్ అధికారులు పట్టించుకోక అల్లవరం మండలంలోని పలు పంటకాల్వలు, పంటబోదెలు, గట్లు ఆక్రమణల బారిన పడ్డాయి. ఆక్రమించుకుని కొబ్బరి మొక్కలు, అరటి తదితర మొక్కలు పెంచుతున్నారు. కొందరైతే గట్లపై నడవడానికి వీలు లేకుండా దడులు కడుతున్నారు. ఒక పొలం నుంచి మరొక పొలానికి వెళ్లకుండా ఆక్రమణలు ఇబ్బందిగా మారి వివాదాస్పదమవుతున్నాయి. మండల పరిధిలోని ప్రతి గ్రామంలోను ఇదే పరిస్థితి నెలకొంది. అధికారులు, నీటిసంఘాల అధ్యక్షులు జోక్యం చేసుకుని పంటకాల్వలు, పంట బోదెలపై ఉన్న ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

12 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

అనపర్తి : అనపర్తి మండలం కొప్ప వరంలో ఆదివారం సాయంత్రం పోలీసులు పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. అనపర్తి అడిషనల్ ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం కొప్పవరంలోని రామాలయం సమీపంలో పేకాట జరుగుతుందన్న సమాచారంలో దాడులు నిర్వహించినట్టు తెలిపారు. ఈ దాడులలో పేకాడుతున్న 12 మంది యువకులను అరెస్ట్ చేసి, రూ.41వేల నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.



ముద్రగడకు మద్దతుగా కాపుల పాదయాత్ర

అనపర్తి(పెదపూడి): కాపులకు రిజర్వేషన్ కల్పించాలని కాపు నేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రకు మద్దతుగా కాపు జెపిసి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించ తలపెట్టిన చలో కిర్లంపూడి పాదయాత్రను విజయవంతం చేయాలని కాపు జెఏసి నాయకుడు, అనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అద్దంకి ముక్తేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం పెదపూడిలో ఆయన విలేకరుతో మాట్లాడుతూ ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే పాదయాత్రలో నియోజకవర్గంలోని కాపులంతా పాల్గొనాలని కోరారు. ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రకు అడ్డంకులు కల్పించడం దారుణమని అన్నారు. ఈ సమావేశంలో కాపు నాయకులు నాగుమళ్ల వీరభద్రరావు గుండా ఈశ్వరరావు, సానా రాంబాబు, కోసూరి దత్తుడు, కరెడ్ల వెంకన్న, దొరబాబు, సీతారామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.



చలో కిర్లంపూడి పాదయాత్ర వివరాలను వెల్లడిస్తున్న కాపు జెఏసి నాయకులు

మీడియా సమాజాన్ని చైతన్యం చేయాలి: మూలారెడ్డి

అనపర్తి : సమాజానికి దిశానిర్దేశం చేసే విధంగా మీడియా ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి ఆకాంక్షించారు. ఏపియూడబ్ల్యూజే 60వ వార్షికోత్సవం ఆదివారం జీబీఆర్ విద్యా సంస్థల సెమినార్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కర్రి శ్రీనివాసరెడ్డి(బుజ్జి) అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి, వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎపీ యూడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండేల శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ పాత్రికేయులు సమాజాన్ని చైతన్యవంతం చేయాలని అన్నారు. జిల్లా అధక్షుడు స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏపియూడబ్ల్యూజే బలోపేతా నికి కృషి చేయాలని సూచించారు. డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ మేలైన సమాజ నిర్మాణం కోసం పాటుపడాలన్నారు. అనంతరం జీబీఆర్ విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అంజిబాబు, జిల్లా కార్యదర్శి ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు టి.రామకృష్ణ ప్రసంగించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులను ఘనంగా సత్కరించారు. అనపర్తి మండలం నుంచి తేతల ఆదిరెడ్డి, బిక్కవోలు మండలం నుంచి హేమసురేష్, రంగంపేట నుంచిబత్తిన వెంకటేశ్వర్లు, పెదపూడి నుంచి కర్రి సత్తిబాబు సత్కారం పొందారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల అధ్యక్షుడు కర్రి శ్రీనివాసరెడ్డి, పెదపూడి మండల అధ్యక్షుడు నల్లమిల్లి అనంతకృష్ణారెడ్డి, రంగంపేట మండల అధ్యక్షుడు ఎన్ శ్రీనివాసమూర్తి, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధక్షుడు సత్తి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యుడు సత్తి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ పాత్రికేయులను సత్కరిస్తున్న ముఖ్య అతిథులు

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు బ్రహ్మాజీ ఎంపిక



టీవీవీ బ్రహ్మాజీ

బిక్కవోలు: ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని ఆటా అవార్డీ టీచర్స్ అసోసియేషన్ నుంచి తనను ఆటా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవా ర్డుకు ఎంపిక చేస్తూ ఆటా జాతీయ అధ్య క్షుడు బెక్కంటి శ్రీనివాసరావు నుంచి సమాచారం వచ్చినట్టు నేతాజీ శ్రీవిద్యానికేతన్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తాతవోలు వీరవెంకటబ్రహ్మాజీ తెలిపారు. ఈ అవార్డును అక్టోబరు 8న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు, తానా తెలుగు భాషా సాంస్కృతిక శాఖల అధ్యక్షుడు మాగంటి సూర్యం, పాకాల దుర్గాప్రసాద్‌లు అందజేస్తారని చెప్పారు. ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన బ్రహ్మాజీని మండల విద్యాధికారి వై.శివరామకృష్ణయ్య, శ్రీ విద్యానికేతన్ ప్రిన్సిపాల్ పద్మావతి, కరస్పాండెంట్ త్రినాధ్ తదితరులు అభినందించారు.

పురుగు మందుల షాపులో చోరీ

బిక్కవోలు: పందలపాకలోని సీతామహాలక్ష్మి పెస్టిసైడ్స్‌లో శనివారం రాత్రి రూ. 30వేల పురుగు మందులు చోరీకి గురైనట్టు షాపు యజమాని మీసాల రామకృష్ణ తెలిపారు. శనివారం రాత్రి ఎనిమిది గంటలకు షాపునకు తాళం వేసుకుని వెళ్లానని, ఉదయం షాపుషెట్టర్ తాళం పగులగొట్టి ఉందని తెలిపాడు. వెంటనే బిక్కవోలు పోలీసులకు ఫిర్యాదు చేసిన్నట్టు తెలిపాడు. బిక్కవోలు ఏఎస్ఐ ఎంఎస్ఎన్ రెడ్డి పరిశీలించారని, షాపులో రూ. 30వేల విలువ గల పురుగు మందులు చోరీకి గురైనట్టు రామకృష్ణ తెలిపాడు. కేసు నమోదు చేసినట్టు ఏఎస్ఐ తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తుల స్వీకరణ

బిక్కవోలు: మండలంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఎంఈవో వై.శివరామకృష్ణయ్య తెలిపారు. 15 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు ఈ నెల 25 లోగా దరఖాస్తులు అందజేయాలని చెప్పారు. అవార్డుకు ఎంపికైన వారు రాష్ట్ర ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబరు 5న కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవంలో అవార్డు అందు కుంటారని తెలిపారు.

'మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలి'

జగ్గంపేట: దళితుల మనోభావాలు దెబ్బతీసేలా మా ట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవా లని దళిత ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షుడు మురారి రవికుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో నిర్వహించిన కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక దళితుడని మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. భారతదేశంలోనే అత్యధిక దళితులు ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నతమైన పదవుల్లో అధికారులుగా ఉన్నారన్నారు. టీడీపీ నాయకులు దళితులకు అండగా ఉన్నామని చెపుతూ వాళ్ల నాయకులతో కలిసి దళితులపై అవమానర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శిం చారు. కార్యక్రమంలో పులి ప్రసాద్, నూకతట్టు వెంకటరమణ, కాకర శేషారావు, కాకర శ్రీనివాస్, వైసీపీ నాయకులు అడబాల పెదబాబు, కృపావరం, దున్నా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న రవికుమార్

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	**లై**
సత్యగౌరి	**నేనేరాజు నేనే మంత్రి**

నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వేపై టెలికాన్ఫరెన్సు

రంగంపేట: నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వేపై ఈ నెల 21 నుంచి 23 వరకు మండలంలోని ఉపాధ్యాయులకు టెలి కాన్ఫరెన్సు నిర్వహించనున్నట్టు ఎంఈవో కె.శ్రీనివాసరావు తెలిపారు. రంగంపేట మండలంలోని ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు 21, 22 తేదీలలో ఆయా స్కూల్ కాంప్లెక్స్‌లో హాజరు కావాలని కోరారు. ఉన్నత పాఠశాలలో తెలుగు సైన్సు, సోషల్ బోధించే ఉపాధ్యాయులు స్కూల్ కాంప్లెక్స్‌లోకి హాజరుకావాలని సూచించారు. ఉదయం పది నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు టెలి కాన్ఫరెన్సు జరుగుతుందని తెలిపారు. రంగంపేట, ఈలకొలను, సింగంపల్లి స్కూల్ కాంప్లెక్స్‌లలో జరిగే ఈ కాన్ఫరెన్సుకు ప్రతీ పాఠశాల నుంచి 50 శాతం ఉపాధ్యాయులు 21వ తేదీన, మిగిలిన వారు 22వ తేదీన హాజరు కావాలని మండల విద్యాధికారి కోరారు.



విద్యార్థినులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న వికాస తరంగిణి ప్రతినిధులు

వసతి గృహ విద్యార్థినులకు నిత్యావసరాల పంపిణీ

అనపర్తి : వికాస తరంగిణి రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్సీ బాలికల వసతి గృహ విద్యార్థినులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ అధ్యక్షుడు నల్లమిల్లి ధర్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులకు ఆహార పదార్థాలు, నిత్యవసర వస్తువులు అంద జేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రతినిధులు, సంస్థ సభ్యులు వినురెడ్డి, నాగురెడ్డి, సుల్తాన్, బాలాజీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సుబ్బారెడ్డి భూలక్ష్మి దంపతులు

'ప్రతీ పండుగ పర్యావరణ పరిరక్షణ కోసమే'

అనపర్తి : ప్రతీ పండుగ పర్యావరణ పరిరక్షణ కోసమేనని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సనాతన ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు రెడ్డి సురేష్‌శర్మ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి యేటా సమితి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న మట్టి విగ్రహాల కార్యక్రమాన్ని ఆదివారం తిరుపతి వేంకటేశ్వరా వెటర్నరీ యూనివర్శిటీ పాలక మండలి సభ్యుడు పడాల సుబ్బారెడ్డి భూలక్ష్మి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి యేటా పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను, గణపతి మంత్రాలు ముద్రించిన స్టిక్కర్లను పంపిణీ చేస్తున్న సురేష్‌శర్మ అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ యాప్ అధ్యక్షుడు సత్తి రామకృష్ణారెడ్డి, కొవ్వూరి భీమేశ్వరరెడ్డి, కర్రి పాండు రంగారెడ్డి, కర్రి వీర్రాఘవరెడ్డి, రెడ్డి రామ్మోహనరావు, రెడ్డి సతీష్ పాల్గొన్నారు.

క్రీడా విజేతలకు బహుమతుల ప్రదానం

గండేపల్లి: మండలంలోని మల్లేపల్లి, కొత్తూరులో ఈ నెల 19,20 తేదీల్లో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ కాకినాడ ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. పది టీమ్‌లు పాల్గొనగా ఫైనల్స్‌లో కబడ్డీలో సుబ్బ య్యమ్మపేట టీమ్, వాలీబాల్‌లో మల్లేపల్లి టీమ్ గెలు పొందింది. ఈ ఇరుజట్లకు నెహ్రూ యువ కేంద్ర వలం టీర్ గొల్లవిల్లి సత్తిబాబు బహుమతులు అందించారు. గ్రామ స్థాయిలో క్రీడాకారుల్లో ప్రతిభ వెలికితీసేందుకు ప్రభుత్వం ఖేల్ ఇండియా వంటివాటిని ప్రవేశపెడు తుందన్నారు. ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేస్తుందని సత్తిబాబు అన్నారు.



సందడిగా హ్యాపీ సండే



విద్యార్థినుల నృత్యం

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరంలోని పుష్కరఘాట్ వద్ద ప్రతి ఆదివారం ఉదయం నిర్వహిస్తున్న హ్యాపీ సండే కార్యక్రమం ఈ ఆదివారం కూడా సందడిగా సాగింది. కార్యక్రమం అంతా ఆటపాటలతో ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించారు. నగరపాలక సంస్థ ఎలిమెంటరీ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పలు దేశభక్తి, జానపద గీతాలకు నృత్యాలు చేసి అలరించారు. కమిషనర్ వి.విజయ్‌రామరాజు, అసిస్టెంట్ కలెక్టర్ ఆనంద్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ముందుగా జాంపేట బాలికల ప్రాథమిక పాఠశాల విద్యార్థినులు జయహో.. అనే గీతానికి బృందనృత్యాలు ప్రదర్శించారు. ఓల్డ్‌టౌన్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నన్నారే.. నన్నారే అంటూ సాగే పాటకు నృత్యాభినయం చేశారు. సీజీఆర్ఎం ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులు గోపికమ్మా.. అంటూ సాగే పాటకు డ్యాన్సు చేశారు. రంధివారి వీధి ఎలిమెంటరీ స్కూల్ చిన్నారులు హిందూదేశ.. అనే పాటకు, బ్రాడీపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జగతి సిగలోన జాబిలమ్మ, మేమే ఇండియన్స్ అంటూ నృత్యాలు చేశారు. ఇక కంటిపూడి రామారావు ఉన్నతపాఠశాల విద్యార్థినిలు ఘల్లుఘల్లు గజ్జెల సింగారమా అంటూ సాగే జానపదానికి మంచి నృత్యరీతులు అభినయించి ఆకట్టుకున్నారు. పిఠాపురానికి చెందిన అన్నాచెల్లెల్లు ఎ.త్రివేణి, ఎ.శ్రీధర్ ఇక్కడున్న తమ బంధువుల ఇంటికి వచ్చి హ్యాపీ సండేలో పాల్గొన్నారు. వీరిద్దరూ సోలో నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ ఎంవీడీ ఫణిరామ్, మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాకేష్ అనే పేద విద్యార్థికి రూ.750 విలువైన ఒక జత దుస్తులను మున్సిపల్ స్కూల్స్ సూపర్‌వైజర్ దుర్గాప్రసాద్ తన ఆర్థిక సహాయంతో అందజేశారు. వ్యాఖ్యాతగా దుర్గాప్రసాద్ వ్యవహరించగా, రాజేష్, రమాదేవి సహాయసహకారాలు అందజేశారు.



విభిన్న వస్త్రధారణలో చిన్నారుల నృత్యప్రదర్శన



దేశభక్తి గీతానికి నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

వ్యక్తిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: రూరల్ మండలం కాతేరు లక్ష్మీపురానికి చెందిన అనిల్‌కుమార్ అనే వ్యక్తిపై నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయపర్చారు. బాధితుడి కథనం ప్రకారం.. గండిబోయిన అనిల్‌కుమార్ అనే వ్యక్తి హెడ్‌వాటర్‌వర్క్సులో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో తన ఇంటి ఎదురుగా స్నేహితుడి కుమారుడిపై నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేస్తుండగా అనిల్ వారించాడు. కొద్దిసేపటి తర్వాత మరి కొంతమందితో వచ్చి ఆ నలుగురు వచ్చి అనిల్‌ను ఇంట్లోంచి బయటకు లాక్కొచ్చి దాడి చేశారు. గాయపడిన అతడిని బంధువులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక వీఎల్‌పురానికి చెందిన వేణు అనే మహిళపై రాజారావు అనే వ్యక్తి దాడి చేసి గాయపర్చాడని ప్రకాష్‌నగర్ పోలీసులు తెలిపారు. వేణు భర్త వీరబాబు డబ్బులు బకాయి ఉండడంతో అది చెల్లించడం లేదని డబ్బులిచ్చిన రాజారావు ఆదివారం వారింటికి వెళ్లారు. ఇంటిదగ్గర వీరబాబు లేకపోవడంతో డబ్బుల కోసం భార్య వేణును నిలదీశాడు. దీంతో గొడవ జరగడం.. రాజారావు వేణుపై దాడి చేయడంతో ఆమె గాయపడింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

డివిజన్ పరిధిలో నమోదైన వర్షపాత వివరాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం డివిజన్‌లో ఆదివారం పలు మండలాల్లో కురిసిన వర్షాలకు నమోదైన వర్షపాత వివరాలు. డివిజన్‌లో ఆలమూరు 4.8 మిల్లీమీటర్లు, కడియం 11, రాజమహేంద్రవరం రూరల్ 5.8, అర్బన్ 6.2, సీతానగరం 38.8, కోరుకొండ 46.8, గోకవరం 18.2, రాజానగరం 6.8మిల్లీమీటర్లుగా వర్షపాతం నమోదైంది.

డూప్లికేట్ సేవాపుస్తకాలు ఇవ్వాలి: ఏపీ టీచర్స్ ఫెడరేషన్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంలో పాక్షికంగా పాడైన ఉపాధ్యాయుల సేవా పుస్తకాలకు బదులు డూప్లికేట్ పుస్తకాలను ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. రాజమహేంద్రవరం జేఎన్‌రోడ్డులోని కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో సంఘం జిల్లాఉపాధ్యక్షుడు జి.చంద్రయ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శి వై.రామకృష్ణ ప్రసాద్, సీవీఎస్ఎస్ రామలింగశాస్త్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పయ్యశాస్త్రి, అదనపు కార్యదర్శి కేవీ సత్యనారాయణ మాట్లాడారు. డూప్లికేట్ సేవాపుస్తకాలను తీసుకోవాలని, ఈ విషయంలో డీఎంఏ అధికారుల అనుమతులు త్వరితగతిన తీసుకుని ఉపాధ్యాయుల్లో ఉన్న ఆందోళనను తొలగించాలని, కోరుకొండ ఎస్‌కేటీఆర్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడికి స్కూల్‌అసిస్టెంట్‌గా ప్రమోషన్ ఇవ్వాలని కలెక్టర్, విద్యాశాఖాధికారులను కలిసి ముఖాముఖి చర్చించాలని తీర్మానించారు. పి.ధర్మరాజు, నగరశాఖ అధ్యక్షుడు డేవిడ్ లివింగ్‌స్టన్, వైవీరామారావు,తాతారావు,ఉదయబ్రహ్మం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జి.చంద్రయ్య



సభలో మాట్లాడుతున్న నార్ని వెంకట సుబ్బయ్య

దేవుడు మనిషి సృష్టే..

హేతువాద సభలో జ్ఞాననిధి అవసరతను చాటిన వక్తలు

గోదావరి సిటీ: సత్యాన్ని అన్వేషిస్తూ శాస్త్రీయ దృక్పథంలో నడవడమే హేతువాద మని రాష్ట్ర హేతువాద సంఘం అధ్యక్షుడు నార్ని వెంకట సుబ్బయ్య అన్నారు. ఎన్‌జీవో హోమ్‌లో ఆదివారం ఏపీ హేతువాద సంఘం ద్వితీయ వార్షికోత్సవ మహాసభ జరిగింది. ఈ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గోరక్షకులుగా, మతోన్మాదంతో మారణహోమం సృష్టించడం సరికాదని అభిప్రాయపడ్డారు. యూపీలో కుల నిర్మూలన కోసం డాక్టర్ దబోల్కర్ 30ఏళ్లుగా కృషి చేస్తూ ప్రజల్ని శాస్త్రీయ దృక్పథం వైపు నడిపిస్తుంటే తట్టుకోలేని మతోన్మాద శక్తులు నాలుగేళ్లక్రితం ఆయనను హత్య చేయడం దారుణమన్నారు. జ్యోతిష్యం బూటకమని 1995లోనే 190మంది శాస్త్రజ్ఞులు వెల్లడించారని, వాళ్లలో 19మంది నోబెల్ బహుమతి పొందిన శాస్త్రజ్ఞులు ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా అనేక మంది స్వాములు, బాబాలు గురించి మాట్లాడారు. ఆడవాళ్ల కొట్టి తరిమేసిన స్వాములు, సెక్స్ భూ ఆక్రమణ కేసుల్లో ఉన్న స్వాముల్ని గుర్తు చేశారు. ఈ సభకు అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యశేఖర్ మాట్లాడుతూ గురజాడ చెప్పినట్టుగా మతాల న్నీ మాసిపోయిన నాడే ప్రజలు వర్ధిల్లుతారన్నారు. మతం పేరుతో మారణహోమం సృష్టించడం వల్ల జ్ఞానాన్ని సముపార్జించిన చోటే అజ్ఞానం మరింత పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పెన్మెత్స సుబ్బరాజు మాట్లాడుతూ వేలఏళ్ల క్రితం అజ్ఞానమనే అంధకారం నుంచి మనిషి జ్ఞానమనే వెలుగులోకి వచ్చాడని శాస్త్రీయ విజ్ఞానం బోధిస్తోందన్నారు. ఆలోచన శక్తి ఒక మనిషికే కాదని జీవజాతులకు, వృక్షాలకు కూడా ఉందని ఆధునిక పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. ఈ కోవలోనే మర్రిచెట్టు నీడన మొక్కలు ఎదగలేవన్న విషయాన్ని గుర్తించాలన్నారు. వేటాడే జంతువులు, క్రూర జంతువులు అనడం సరికాదని అన్నిటికన్నా క్రూరమైనది మనిషి జాతేనని, దీనితోనే ప్రకృతిని మనిషి సర్వనాశనం చేస్తున్నాడని అన్నారు. జ్ఞానంతోనే అజ్ఞానాన్ని పారదోలవచ్చని, దాంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పలువురు వక్తలు మాట్లాడిన సభలో ప్రముఖులు ఆదినారాయణ, ఉట్ల రంగనాయకులు, పసల భీమన్న, తోరాటి వసంతరావు, ఆకేటి సూరన్న, ఎంవీ రాజశేఖర్ వర్మ ఉభయ రాష్ట్రాల ప్రముఖులు పాల్గొన్నారు.

స్కూటీపై తిరుగుతూ మద్యం అమ్మకం

రాజమహేంద్రవరం సిటీ: స్కూటీపై తిరుగుతూ అక్రమంగా మద్యం బాటిళ్ల విక్రయిస్తున్న ముగ్గురిని ఏఈఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన ఆదివారం రాజమహేంద్రవరం జాంపేటలో జరిగింది. ఎస్పీ రాజకుమారికి వచ్చిన సమాచారంతో ఆమె ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏఈఎస్ రాంబాబు తన సిబ్బందితో కలిసి జాంపేట సమీపంలో స్కూటీలో మద్యం బాటిళ్లను పెట్టుకుని అమ్ముతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడినవారిలో గోరు సురేష్‌కుమార్, గోరు రవికుమార్, ఈతకోటి ప్రవీణ్‌కుమార్ ఉన్నారు. వీరిలో ఇద్దరు గతనెల 16న ఇటువంటి కేసులోనే పట్టుబడ్డారు. వీరినుంచి 31 లిక్కర్ బాటిళ్లు, రూ.1650 నగదు, ఒక మొబైల్, స్కూటీని స్వాధీనం చేసుకుని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.



మద్యం బాటిళ్లతో నిందితులు

వారంలో 1619 ఈ-చలానాల విధింపు

మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి జైలు శిక్ష... 43 మందికి జరిమానా

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై అర్బన్ జిల్లా పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. ప్రతివారం విస్తృత తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నెల 13 నుంచి 19 వరకు ఎస్పీ రాజకుమారి ఆదేశాల మేరకు ఏఎస్పీ రెడ్డి గంగాధరరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్ పర్యవేక్షణలో ఎస్‌హెచ్ 16, రాజమహేంద్రవరం పరిధిలో వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. సీఐ చింతా సూరిబాబు, బాజీలాల్‌లు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 43మందిపై కేసులు నమోదు చేశారు. వీరికి ఇద్దరికి జైలుశిక్ష, జరిమానా పడగా, 34మందికి రూ.2వేల చొప్పున, ఆరుగురికి రూ.వెయ్యి చొప్పున, ఒకరికి రూ.500 చొప్పున న్యాయస్థానం జరిమానా విధించింది. పలు ప్రాంతాల్లో టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కింద 140మందికి జరిమానా విధించారు. రూల్స్ పాటించకుండా, రికార్డులు సక్రమంగా లేకుండా తిరుగుతున్న 1619మంది వాహనదారులకు ఈ చలానా విధించినట్టు డీఎస్పీ వైవీ రమణకుమార్ తెలిపారు. అర్బన్ జిల్లా పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ చెప్పారు.



సందడిగా హ్యాపీ సండే



విద్యార్థినుల నృత్యం

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరంలోని పుష్కరఘాట్ వద్ద ప్రతి ఆదివారం ఉదయం నిర్వహిస్తున్న హ్యాపీ సండే కార్యక్రమం ఈ ఆదివారం కూడా సందడిగా సాగింది. కార్యక్రమం అంతా ఆటపాటలతో ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించారు. నగరపాలక సంస్థ ఎలిమెంటరీ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పలు దేశభక్తి, జానపద గీతాలకు నృత్యాలు చేసి అలరించారు. కమిషనర్ వి.విజయ్‌రామరాజు, అసిస్టెంట్ కలెక్టర్ ఆనంద్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ముందుగా జాంపేట బాలికల ప్రాథమిక పాఠశాల విద్యార్థినులు జయహో.. అనే గీతానికి బృందనృత్యాలు ప్రదర్శించారు. ఓల్డుటౌన్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నన్నారే.. నన్నారే అంటూ సాగే పాటకు నృత్యాభినయం చేశారు. సీజీఆర్ఎం ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులు గోపికమ్మా.. అంటూ సాగే పాటకు డ్యాన్సు చేశారు. రంధివారి వీధి ఎలిమెంటరీ స్కూల్ చిన్నారులు హిందూదేశ.. అనే పాటకు, బ్రాడీపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జగతి సిగలోన జాబిలమ్మ, మేమే ఇండియన్స్ అంటూ నృత్యాలు చేశారు. ఇక కంటిపూడి రామారావు ఉన్నతపాఠశాల విద్యార్థినిలు ఘల్లుఘల్లు గజ్జెల సింగారమా అంటూ సాగే జానపదానికి మంచి నృత్యరీతులు అభినయించి ఆకట్టుకున్నారు. పిఠాపురానికి చెందిన అన్నాచెల్లెల్లు ఎ.త్రివేణి, ఎ.శ్రీధర్ ఇక్కడున్న తమ బంధువుల ఇంటికి వచ్చి హ్యాపీ సండేలో పాల్గొన్నారు. వీరిద్దరూ సోలో నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ ఎంవీడీ ఫణిరామ్, మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాకేష్ అనే పేద విద్యార్థికి రూ.750 విలువైన ఒక జత దుస్తులను మున్సిపల్ స్కూల్స్ సూపర్‌వైజర్ దుర్గాప్రసాద్ తన ఆర్థిక సహాయంతో అందజేశారు. వ్యాఖ్యాతగా దుర్గాప్రసాద్ వ్యవహరించగా, రాజేష్, రమాదేవి సహాయసహకారాలు అందజేశారు.



విభిన్న వస్త్రధారణలో చిన్నారుల నృత్యప్రదర్శన



దేశభక్తి గీతానికి నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

వ్యక్తిపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: రూరల్ మండలం కాతేరు లక్ష్మీపురానికి చెందిన అనిల్‌కుమార్ అనే వ్యక్తిపై నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయపర్చారు. బాధితుడి కథనం ప్రకారం.. గండిబోయిన అనిల్‌కుమార్ అనే వ్యక్తి హెడ్‌వాటర్‌వర్క్సులో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో తన ఇంటి ఎదురుగా స్నేహితుడి కుమారుడిపై నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేస్తుండగా అనిల్ వారించాడు. కొద్దిసేపటి తర్వాత మరి కొంతమందితో వచ్చి ఆ నలుగురు వచ్చి అనిల్‌ను ఇంట్లోంచి బయటకు లాక్కొచ్చి దాడి చేశారు. గాయపడిన అతడిని బంధువులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక వీఎల్‌పురానికి చెందిన వేణు అనే మహిళపై రాజారావు అనే వ్యక్తి దాడి చేసి గాయపర్చాడని ప్రకాష్‌నగర్ పోలీసులు తెలిపారు. వేణు భర్త వీరబాబు డబ్బులు బకాయి ఉండడంతో అది చెల్లించడం లేదని డబ్బులిచ్చిన రాజారావు ఆదివారం వారింటికి వెళ్లారు. ఇంటిదగ్గర వీరబాబు లేకపోవడంతో డబ్బుల కోసం భార్య వేణును నిలదీశాడు. దీంతో గొడవ జరగడం.. రాజారావు వేణుపై దాడి చేయడంతో ఆమె గాయపడింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

డివిజన్ పరిధిలో నమోదైన వర్షపాత వివరాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం డివిజన్‌లో ఆదివారం పలు మండలాల్లో కురిసిన వర్షాలకు నమోదైన వర్షపాత వివరాలు. డివిజన్‌లో ఆలమూరు 4.8 మిలీమీటర్లు, కడియం 11, రాజమహేంద్రవరం రూరల్ 5.8, అర్బన్ 6.2, సీతానగరం 38.8, కోరుకొండ 46.8, గోకవరం 18.2, రాజానగరం 6.8మిలీమీటర్లుగా వర్షపాతం నమోదైంది.

డూప్లికేట్ సేవాపుస్తకాలు ఇవ్వాలి: ఏపీ టీచర్స్ ఫెడరేషన్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంలో పాక్షికంగా పాడైన ఉపాధ్యాయుల సేవా పుస్తకాలకు బదులు డూప్లికేట్ పుస్తకాలను ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. రాజమహేంద్రవరం జేఎన్‌రోడ్డులోని కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో సంఘం జిల్లాఉపాధ్యక్షుడు జి.చంద్రయ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శి వై.రామకృష్ణ ప్రసాద్, సీవీఎస్ఎస్ రామలింగశాస్త్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పయ్యశాస్త్రి, అదనపు కార్యదర్శి కేవీ సత్యనారాయణ మాట్లాడారు. డూప్లికేట్ సేవాపుస్తకాలను తీసుకోవాలని, ఈ విషయంలో డీఎంఏ అధికారుల అనుమతులు త్వరితగతిన తీసుకుని ఉపాధ్యాయుల్లో ఉన్న ఆందోళనను తొలగించాలని, కోరుకొండ ఎస్కేటీఆర్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడికి స్కూల్‌అసిస్టెంట్‌గా ప్రమోషన్ ఇవ్వాలని కలెక్టర్, విద్యాశాఖాధికారులను కలిసి ముఖాముఖి చర్చించాలని తీర్మానించారు. పి.ధర్మరాజు, నగరశాఖ అధ్యక్షుడు డేవిడ్ లివింగ్‌స్టన్, వైవీరామారావు,తాతారావు,ఉదయబ్రహ్మం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జి.చంద్రయ్య

దేవుడు మనిషి సృష్టే..

హేతువాద సభలో జ్ఞాననిధి అవసరతను చాటిన వక్తలు



సభలో మాట్లాడుతున్న నార్ని వెంకట సుబ్బయ్య

గోదావరి సిటీ: సత్యాన్ని అన్వేషిస్తూ శాస్త్రీయ దృక్పథంలో నడవడమే హేతువాదమని రాష్ట్ర హేతువాద సంఘం అధ్యక్షుడు నార్ని వెంకట సుబ్బయ్య అన్నారు. ఎన్‌జీవో హోమ్‌లో ఆదివారం ఏపీ హేతువాద సంఘం ద్వితీయ వార్షికోత్సవ మహాసభ జరిగింది. ఈ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గోరక్షకులుగా, మతోన్మాదంతో మారణహోమం సృష్టించడం సరికాదని అభిప్రాయపడ్డారు. యూపీలో కుల నిర్మూలన కోసం డాక్టర్ దబోల్కర్ 30ఏళ్లుగా కృషి చేస్తూ ప్రజల్ని శాస్త్రీయ దృక్పథం వైపు నడిపిస్తుంటే తట్టుకోలేని మతోన్మాద శక్తులు నాలుగేళ్లక్రితం ఆయనను హత్య చేయడం దారుణమన్నారు. జ్యోతిష్యం బూటకమని 1995లోనే 190మంది శాస్త్రజ్ఞులు వెల్లడించారని, వాళ్లలో 19మంది నోబెల్ బహుమతి పొందిన శాస్త్రజ్ఞులు ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా అనేక మంది స్వాములు, బాబాలు గురించి మాట్లాడారు. ఆడవాళ్ల కొట్టి తరిమేసిన స్వాములు, సెక్స్, భూ ఆక్రమణ కేసుల్లో ఉన్న స్వాముల్ని గుర్తు చేశారు. ఈ సభకు అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యశేఖర్ మాట్లాడుతూ గురజాడ చెప్పినట్టుగా మతాల న్నీ మాసిపోయిన నాడే ప్రజలు వర్ధిల్లుతారన్నారు. మతం పేరుతో మారణహోమం సృష్టించడం వల్ల జ్ఞానాన్ని సముపార్జించిన చోటే అజ్ఞానం మరింత పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పెన్మెత్స సుబ్బరాజు మాట్లాడుతూ వేలఏళ్ల క్రితం ఆజ్ఞానమనే అంధకారం నుంచి మనిషి జ్ఞానమనే వెలుగులోకి వచ్చాడని శాస్త్రీయ విజ్ఞానం బోధిస్తోందన్నారు. ఆలోచన శక్తి ఒక మనిషికే కాదని జీవజాతులకు, వృక్షాలకు కూడా ఉందని ఆధునిక పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. ఈ కోవలోనే మర్రిచెట్టు నీడన మొక్కలు ఎదగలేవన్న విషయాన్ని గుర్తించాలన్నారు. వేటాడే జంతువులు, క్రూర జంతువులు అనడం సరికాదని అన్నిటికన్నా క్రూరమైనది మనిషి జాతేనని, దీనితోనే ప్రకృతిని మనిషి సర్వనాశనం చేస్తున్నాడని అన్నారు. జ్ఞానంతోనే అజ్ఞానాన్ని పారదోలవచ్చని, దాంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పలువురు వక్తలు మాట్లాడిన సభలో ప్రముఖులు ఆదినారాయణ, ఊట్ల రంగనాయకులు, పసల భీమన్న, తోరాటి వసంతరావు, ఆకేటి సూరన్న, ఎంవీ రాజశేఖర్ వర్మ ఉభయ రాష్ట్రాల ప్రముఖులు పాల్గొన్నారు.

స్కూటీపై తిరుగుతూ మద్యం అమ్మకం

రాజమహేంద్రవరం సిటీ: స్కూటీపై తిరుగుతూ అక్రమంగా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న ముగ్గురిని ఏజీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన ఆదివారం రాజమహేంద్రవరం జాంపేటలో జరిగింది. ఎస్పీ రాజకుమారికి వచ్చిన సమాచారంతో ఆమె ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏజీఎస్ రాంబాబు తన సిబ్బందితో కలిసి జాంపేట సమీపంలో స్కూటీలో మద్యం బాటిళ్లను పెట్టుకుని అమ్ముతున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడినవారిలో గోరు సురేష్‌కుమార్, గోరు రవికుమార్, ఈతకోటి ప్రవీణ్‌కుమార్ ఉన్నారు. వీరిలో ఇద్దరు గతనెల 16న ఇటువంటి కేసులోనే పట్టుబడ్డారు. వీరినుంచి 31 లిక్కర్ బాటిళ్లు, రూ.1650 నగదు, ఒక మొబైల్, స్కూటీని స్వాధీనం చేసుకుని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.



మద్యం బాటిళ్లతో నిందితులు

వారంలో 1619 ఈ-చలానాల విధింపు

మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి జైలు శిక్ష... 43 మందికి జరిమానా

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై అర్బన్ జిల్లా పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. ప్రతివారం విస్తృత తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నెల 13 నుంచి 19 వరకు ఎస్పీ రాజకుమారి ఆదేశాల మేరకు ఏఎస్పీ రెడ్డి గంగాధరరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్ పర్యవేక్షణలో ఎన్‌హెచ్ 16, రాజమహేంద్రవరం పరిధిలో వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. సీఐ చింతా సూరిబాబు, బాజీలాల్‌లు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 43మందిపై కేసులు నమోదు చేశారు. వీరికి ఇద్దరికి జైలుశిక్ష, జరిమానా పడగా, 34మందికి రూ.2వేల చొప్పున, ఆరుగురికి రూ.వెయ్యి చొప్పున, ఒకరికి రూ.500 చొప్పున న్యాయస్థానం జరిమానా విధించింది. పలు ప్రాంతాల్లో టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కింద 140మందికి జరిమానా విధించారు. రూల్స్ పాటించకుండా, రికార్డులు సక్రమంగా లేకుండా తిరుగుతున్న 1619మంది వాహనదారులకు ఈ చలానా విధించినట్టు డీఎస్పీ వైవీ రమణకుమార్ తెలిపారు. అర్బన్ జిల్లా పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ చెప్పారు.

నగరంలో జోరుగా ప్రచారం

డెయిరీఫారం సెంటర్(కార్పొరేషన్): నగరంలోని పలు డివిజన్లలో ఆదివారం టీడీపీ అభ్యర్థులు జోరుగా ప్రచారం నిర్వహించారు. స్థానిక 33వ డివిజన్ టీడీపీ అభ్యర్థి గుజ్జు దుర్గను గెలిపించాలని కోరుతూ తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కటకంశెట్టి సత్యప్రభాకర్ స్థానిక లచ్చిరాజువీధి తదితర ప్రాంతాలలో ప్రచారం చేశారు. స్థానిక 28వ డివిజన్ టీడీపీ అభ్యర్థి సుంకర పావనికి మద్దతుగా ఆదివారం మహిళలు సూర్యనారాయణపురం, రంగయ్యనాయుడువీధిలలో ప్రచారం నిర్వహించారు. 13వ డివిజన్ టీడీపీ అభ్యర్థి వొమ్మి బాలాజీ రెవిన్యూ కాలనీలో ఓటర్లను అభ్యర్థించారు.

క్వారీ డస్ట్‌తో రోడ్డు గోతులు పూడ్చివేత

కార్పొరేషన్: నగరంలోని పర్లోవపేట శివారు డంపింగ్‌యార్డుకు చెత్తను తరలించే వాహనాలు రాకపోకలకు వీల్లేని విధంగా సంజయ్‌నగర్‌రోడ్డు గోతుల మయంగా మారడంతో ఆదివారం యుద్ధ ప్రాతిపదికన క్వారీడస్ట్ వేసి గోతులు పూడ్చించారు. రోడ్డుపై ఏర్పడిన పెద్ద గోతుల్లో వర్షపు నీరు చేరడంతో చెత్తను తరలించే టిప్పర్లో ట్రాక్టర్లు గోతుల్లో పడి నిలిచిపోవడంతో కార్పొరేషన్ కమిషనర్ ఎస్.అలీంబాషా వాహనాల రాకపోకలకు అనువైన పరిస్థితి కల్పించాలని ఆదేశించారు. దీంతో కార్పొరేషన్ ఈఈ పీవీవీ సత్యనారాయణరాజు స్వయంగా ఆదివారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఏఈ విరూపాక్షాన్ని పిలిపించి పెద్దగోతుల్లో క్వారీడస్ట్ వేసి చెత్త ట్రాక్టర్ రాకపోకలకు అంతరాయం లేకుండా చేయించారు.


క్వారీ డస్ట్‌తో రోడ్డు గోతులు పూడ్చివేస్తున్న దృశ్యం

మట్టి గణపతినే పూజిద్దాం.. కాలుష్యాన్ని అరికడదాం

ప్రతాప్‌నగర్ (కాకినాడ): మట్టి గణపతినే పూజిద్దాం, నీటి కాలుష్యాన్ని అరికడదామని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల సమన్వయకర్త బీఈవీఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మట్టితో చేసిన వినాయకున్ని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని అవగాహన కార్యక్రమాలను నిర్వహించి అనంతరం ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోఆర్డినేటర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి ఎటువంటి హాని కలుగకుండా నీటిలో సులభంగా కరిగిపోయి నీటి కాలుష్యం జరగకుండా ఉంటుందని, కాబట్టి మట్టి గణపతినే వాడాలని సూచించారు. అవగాహన ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గణితశాస్త్ర విభాగాధిపతి మల్లికార్జునరావు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో కూడిన మట్టి విగ్రహాలను పూజించి మిగిలిన ధనాన్ని దానాలకు వాడటం మంచిదని, ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని నిర్మించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు తేజేశ్వరరావు, దివాకరరావు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆదిత్య విద్యార్థులు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కాపులను బీసీల్లో చేర్చవద్దని కోరుతూ బిందెలతో నిరసన

రమణయ్యపేట(ప్రతాప్‌నగర్): కాపులను బీసీల్లో కలపడానికి వీల్లేదని కోరుతూ చెంబు, బిందెలతో గింజాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఉద్యమ నాయకుడుపెద్దిశెట్టి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాకినాడ రూరల్ పరిధిలోని 1వ డివిజన్‌లో నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడుతూ కాకినాడ మేయర్ పదవిని బీసీలకు ఇవ్వాలని జిల్లాలోని తుని, పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట, రామచంద్రపురం, అమలాపురం, మండపేట,రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్లుగా ఓసీ సామాజిక వర్గం వారే ఉన్నారని, బీసీలకు కాకినాడ మేయర్ పదవి ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. బీసీ కులాలు అన్ని ఏకమై ఇండిపెండెంటుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ నాయకులు దుర్గారమేష్, మహరాజు, రవికాంత్, చందు, గోపాలకృష్ణ, వెంకటేశ్వరావు, రాము పాల్గొన్నారు.


చెంబు, బిందెలతో నిరసన తెలుపుతున్న బీసీలు

సామాజిక భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఇంద్రపాలెం(ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం బ్రాహ్మణ అగ్రహారంలో రూ.6లక్షల మండల ప్రజాపరిషత్ నిధులతో నిర్మించిన బ్రాహ్మణ సామాజిక భవనాన్ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి కంటే ముందుగా సామాజిక భవనాన్ని పూర్తి చేసి ప్రారంభించాలని నిర్ణయించామని, దానికనుగుణంగా ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అవసరాలకు అనుగుణంగా సామాజిక భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఇంద్రపాలెంలోని బ్రాహ్మణులు ఎప్పటి నుంచో సామాజిక భవనం నిర్మించాలని కోరారని ఇప్పుడు వారి కోరిక మేరకు ఈ భవనాన్నిపూర్తి చేసి ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, పలువురు టీడీపీ నాయకులు, బ్రాహ్మణులు పాల్గొన్నారు.


ఇంద్రపాలెంలో బ్రాహ్మణ సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

పోలీసులపై ఎస్పీకి ఫిర్యాదు


ఎస్పీ కార్యాలయంలో వినతి అందజేస్తున్న బాధితుడి భార్య

కాకినాడ క్రైం: తనకు సంబంధం లేని కేసులో ఇరికించి పోలీసులు తన భర్తను గాయపరిచారని కరపమండలం పెనుగుదురుకు చెందిన లోవమణి ఆరోపించింది. ఈ మేరకు ఆదివారం ఎస్పీ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేసింది. కరప మండలం పెనుగుదురు, పాతర్లగడ్డ రోడ్డుకు చెందిన పంపన కనకారావు వ్యవసాయ కూలీ. అదే ప్రాంతానికి చెందిన ధాన్యం వ్యాపారి తుమ్మల పల్లి శ్రీనివాస్‌కు చెందిన రొయ్యల చెరువులో నెల రోజులు క్రితం గుర్తు తెలియని వ్యక్తులు పురుగుల మందు కలిపారు. తన చెరువులో పురుగుమందు కలిపింది కనకారావేనని అపోహపడి శ్రీనివాస్ కరప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో 18వ తేదీ రాత్రి ఇద్దరు వ్యక్తులు జీపులో వచ్చి కనకారావును పెదపూడి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. పోలీసులు కనకారావు చేతులూకాళ్ళను ఇనుప సంకెళ్లతో బంధించి లాఠీతో చితకబాదారని, ఎస్ఐ తన బూటుకాళ్ళతో కనకారావును తన్నడంతో తన భర్త కనకారావు తీవ్రంగా గాయపడ్డాడని ఆమె వాపోయింది. తన భర్తపై తప్పుడుకేసులు పెట్టిన గాయపరచిన పోలీసులపై చర్యలు తీసుకుని తన న్యాయం చేయాలని బాధితుడి భార్య ఎస్పీకి విన్నవించింది. వినతి అందజేసిన వారిలో బీసీ సంఘాల నాయకులు పెద్దిశెట్టి వెంకటేశ్వరరావు, పితాని సత్తిబాబు, పెంకే మహేష్ తదితరులు ఉన్నారు.

బూత్ లెవెల్ అధికారులు విధులపై శిక్షణ

కార్పొరేషన్: నగరపాలకసంస్థ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు నియమితులైన బూత్ లెవెల్ అధికారులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. కాకినాడ నగరాలక సంస్థ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో అర్బన్ మండల్ రెవెన్యూ అధికారి బాలసుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ అధికారులకు ఎన్నికల నిర్వహణ విధులపై అవగాహన కల్పించారు. కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు బూత్ లెవెల్ అధికారులను నియమించినట్టు చెప్పారు. అధికారులు నిర్వహించాల్సిన ఎన్నికల విధులు వారు పాటించవలసిన నియమాలుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మొత్తం 48డివిజన్‌లకుగాను 196 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రం వద్ద బూత్ లెవెల్ అధికారులను నియమించామన్నారు. సదరు బూత్‌లెవెల్ అధికారులు వారికి కేటాయించిన బూత్‌లకు సంబంధించి ఓటర్ స్లిప్‌లను ఇంటింటికి తిరిగి అందించాలన్నారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, శానిటరీ మేస్త్రీలు, కేర్‌టేకర్లు, పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.


బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న అర్బన్ తహసీల్దార్

● సినిమా గైడ్

ఆనంద్	లై
అంజని	నిన్ను కోరి
గీత్	ఆన్‌బెల్ క్రియేషన్ (తెలుగు)
సంగీత్	నేనే రాజు నేనే మంత్రి
దేవిస్ప్రీన్1	నేనే రాజు నేనే మంత్రి
దేవిస్ప్రీన్2	ఫిదా
దేవిస్ప్రీnx 3	గౌతమ్‌నందా
శ్రీప్రియ	1947 (హిందీ)
పద్మప్రియ	జయ జానకి నాయక
సీ1	ఆనందో బ్రహ్మ
సీ2	జయ జానకి నాయక
మయూరి	లై
సత్యగౌరి	నిన్ను కోరి
తిరుమల	ప్రతిక్షణం
వీర్‌కమల్	నిన్నుకోరి
లక్ష్మి	ఆన్‌బెల్ క్రియేషన్ (తెలుగు)

డీలర్ల నష్టాన్ని భర్తీ చేసేందుకే ఈ-పోస్ విధానం

పైలెట్ ప్రాజెక్ట్‌గా జిల్లా ఎంపిక తూనికలు, కొలతలు ● శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ మాధురి



నాగమల్లితోట జంక్షన్: రాష్ట్రంలోని చౌకధరల దుకాణాదారుల నష్టాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఈ-పోస్ విధానాన్ని ప్రవేశపెట్టినట్టు తూనికలు, కొలతలుశాఖ అసిస్టెంట్ కంట్రోలర్ ఎంఎస్ఎస్ మాధురి తెలిపారు. జిల్లాను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. మండల స్థాయి నిల్వ కేంద్రాల నుంచి రేషన్ దుకాణాలకు సరుకులను తీసుకువచ్చేటప్పుడు చాలా తక్కువగా వస్తుందని డీలర్లు అందరూ ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నేపథ్యంలో థర్డ్ పార్టీ ప్రమేయం లేకుండా మండల స్థాయి నిల్వకేంద్రాల నుంచి నేరుగా వేలిముద్ర వేసి డీలర్లే బియ్యం తీసుకుని వెళ్లేందుకు ఈపాస్ విధానం బాగా ఉపయోగపడుతుందన్నారు. డీలర్లు తీసుకుని వెళ్లే సరుకు మొత్తం తూకం ఈపోస్‌కి అనుసంధానం చేయడం ద్వారా కొలతల్లో తేడా రాకుండా, డీలర్ల నష్టాన్ని భర్తీ చేయవచ్చన్నారు. జిల్లాలో 21 మండల స్థాయి నిల్వ కేంద్రాలు (ఎంఎల్ఎస్) పాయింట్లు ఉండగా, 2561 మంది డీలర్లు ఉన్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఐదు ఏజెన్సీ మండలాలతో కలిపి 16ఎంఎల్ఎస్ పాయింట్లకు ఈపాస్ విధానాన్ని అనుసంధానం చేశామన్నారు. మిగిలిన ఐదు ఎంఎల్ఎస్ పాయింట్లుకు అనుసంధానం చేయాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో ఈపాస్ విధానం విజయవంతం అయితే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే అవకాశం ఉందన్నారు. ఈ నెల నుంచే ఈపాస్ విధానం అమల్లోకి వస్తుందని మాధురి తెలిపారు.

అక్రమ రొయ్యల చెరువుల తనిఖీ

యానాం: సరిహద్దుల్లోని మెట్టకూరు, తాళ్లరేవు మండలం పోలేకుర్రు సరిహద్దుల్లో అక్రమంగా రొయ్యల చెరువుల సాగు చేస్తున్న వ్యవహారంపై యానం పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు స్పందించారు. విచారించి కేసు నమోదు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

హెచ్.ఎంలకు పుదుచ్చేరిలో శిక్షణ

యానాం: ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులకు పాలనా నిర్వహణ అంశాలపై సోమ, మంగళవారాల్లో పుదుచ్చేరిలో శిక్షణ కల్పించనున్నారు. ఈ మేరకు ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ తెలిపారు. కామరాజ్‌శాలలోని విద్యాశాఖ ప్రధాన కార్యాలయంలో శిక్షణ కల్పిస్తారని చెప్పారు.

రికార్డుల సవరణలో 'ఉపాధి' సిబ్బంది



మండలపరిషత్ కార్యాలయంలో రికార్డులను సరిచేస్తున్న ఫీల్డ్‌అసిస్టెంట్లు

కరప: జిల్లాలో సెంట్రల్ టీమ్ తనిఖీల నేపథ్యంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది నానా హైరానా పడుతున్నారు. ఏ క్షణంలోనైనా సెంట్రల్ టీమ్ కరపమండలాన్ని తనిఖీ చేయవచ్చనే సమాచారంతో వారి గుండెల్లో దడ మొదలయింది. గ్రామాలవారీగా చేపట్టిన పనులకు సంబంధించి రికార్డులు పక్కాగా ఉన్నాయా లేదో సరిచూసుకోవడంలో ఫీల్డ్‌అసిస్టెంట్లు నిమగ్నమయ్యారు. ఏ ఒక్క విషయంలోను సెంట్రల్ టీమ్‌కు దొరక్కూడదనే ఉద్దేశంతో రికార్డులన్నింటినీ సరిచేస్తున్నారు. ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి 21 అంశాలపై రికార్డులను రూపొందించాలి. అవన్నీ సరిచేసి రికార్డులను అప్‌డేట్ చేసే పనిలో మండల ఉపాధిహామీ పథకం సిబ్బంది తీరికలేకుండా ఉన్నారు.

కాకినాడ కార్పొరేషన్, నంద్యాల

రెండూ మావే: ప్రత్తిపాటి

కరప: కాకినాడ కార్పొరేషన్‌తోపాటు నంద్యాల అసెంబ్లీ సీటును టీడీపీ కైవసం చేసుకుంటుందని రాష్ట్రమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ధీమా వ్యక్తంచేశారు. కరప మండలం వేళంగిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల కళ్లముందు కనిపిస్తుందన్నారు. రాష్ట్రం విడిపోయి తీవ్రమైన ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు అకుంఠిత దీక్షతో అత్యుద్భుతమైన పరిపాలన సాగిస్తున్నారని కొనియాడారు. వైసీపీ అధినేత జగన్ ఓటమి భయంతోనే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఉన్నపుడు ఎవరైనా నోటిని అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరమని, కాదని రెచ్చిపోతే ప్రజలు తగిన గుణపాఠం చెపుతారన్నారు. టీడీపీ నాయకులు చుండ్రు వెంకన్నరాయచౌదరి, మేడిశెట్టి పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

యానాం సమాచారం



రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

యానాం: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమాన్ని యానాం సమాచార శాఖ ఘనంగా నిర్వహించింది. ఆదివారం ఉదయం స్థానిక పెర్రీరోడ్డులోగల ఆయన విగ్రహాలకు యానాంపరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక కమలనెహ్రూ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాజీవ్‌గాంధీ జీవిత విషయాలు, ప్రాముఖ్యతను గుర్చి వివరించారు. ఈ సందర్భంగా సద్భావనా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐ ఖైదాజం,ఎప సిరాజుద్దీన్, ఇస్మాయిల్, సమాచారశాఖాధికారి కాళ్ల సత్యనారాయణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ముద్రగడకు కరప మండల కాపుల సంఘీభావం

కరప: మండలానికి చెందిన పలువురు కాపులు ముద్రగడ పద్మనాభంను కలిసి సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కాపు నాయకుడు చింతా ఈశ్వరరావు మాట్లాడుతూ కాపులను బీసీల్లో చేర్చాలని ముద్రగడ చేస్తున్న పోరాటానికి కాపులంతా అండగా నిలవాలని కోరారు. కాపులను బీసీల్లో చేరుస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తాత్సారంచేస్తున్నారన్నారు. శాంతియుతంగా పాదయాత్ర చేసుకుంటామంటే అనుమతి ఇవ్వకుండా కాపుల సహనాన్ని పరీక్షిస్తున్నారన్నారు. కాపులంతా ఏకమై పోరాటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. ముద్రగడ చేసే ఎలాంటి ఆందోళనకైనా మండలం నుంచి సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రకటించారు. కాపు నాయకులు చోడిశెట్టి చంటి, తుమ్మలపల్లి వీరబాబు, రెడ్డిపల్లి ఆదిప్రభాకర్, నక్కా సత్తిబాబు, చింతా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



ముద్రగడను కలిసేందుకు వెళుతున్న కరప కాపులు

దేశాన్ని ప్రగతి పథాన నడిపిన ఘనత రాజీవ్‌దే

● కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు నానాజీ



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పంతం నానాజీ

కార్పొరేషన్: సమాచార సాంకేతిక రంగాలలో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ అన్నారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ ఆధ్వర్యం వహించారు. తొలుత రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, నాయకులు మట్టా ప్రసాద్, పెద్దాడ సుబ్బారాయుడు, మచ్చా అప్పాజీ, సబ్బతి ఫణీశ్వరరావు, తూము బన్ను, రవిరాజా, శ్రీను, జవ్వాద్‌అలీ, పెంకే వెంకటరమణ, కొప్పాడి గోపాలకృష్ణ, ఆకుల వెంకటరమణ, అల్లాడి ప్రసాద్, గాంధీరాజు, అబ్దుల్లా, అనూష తదితరులు పాల్గొన్నారు.

కరపలో ఉచిత వైద్య శిబిరం

3వందల మందికి నేత్ర వైద్య పరీక్షలు



శిబిరంలో వృద్ధుడికి నేత్రపరీక్షలు చేస్తున్న సిబ్బంది

కరప: స్థానిక పాపారావుచౌదరి అటుకుల మిల్లు ప్రాంగణంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. టీడీపీ నాయకుడు కాకర్ల బుజ్జిబాబుచౌదరి ఆధ్వర్యంలో కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యుల సమక్షంలో ఏర్పాటుచేసిన ఈ శిబిరానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి 300మంది వచ్చి నేత్రపరీక్షలు చేయించుకున్నారు. వారిలో 67మంది అపరేషన్‌లు అవసరమవుతాయని వైద్యులు నిర్ధారించారు. వారందరికీ భోజనాలు పెట్టి శస్త్ర చికిత్స నిమిత్తం బస్సుపై కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రికి తరలించారు. మిగిలినవారికి మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కంటి ఆసుపత్రి ప్రోగ్రామ్ మేనేజర్లు సత్యనారాయణ, ఎం.నరేష్‌కుమార్, సొసైటీ సీఈవో చోడపునీడి వెంకటరమణ, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో

రక్తదాన శిబిరం

కరప: స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వేమూరి ఆనంద సూర్య జన్మదినోత్సవం సందర్భంగా బ్రాహ్మణ కార్పొరేషన్ కాకినాడరూరల్ కో-ఆర్డినేటర్ డీహెచ్‌వీ సాంబశివరావు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కాకినాడ రూరల్ సీఐ వల్లభనేని పవన్‌కిషోర్, కరప ఎస్ఐ మెల్లం జానకిరామ్‌లు ప్రారంభించారు. సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, సాంబశివరావులతో బాటు పలువురు యువకులు రక్తదానంచేశారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవో గుత్తుల భీమశంకరరావు, ఏఎస్ఐ అడబాల గంగరాజు, భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి పేకేటి వెంకన్న, ఏపీడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు గునిపే శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కాకినాడరూరల్ సీఐ పవన్‌కిషోర్

34వ డివిజన్‌లో మంత్రి ప్రత్తిపాటి ప్రచారం

కాకినాడ సిటీ: కాకినాడ నగర పాలక సంస్థ 34వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి ఖతార కాటూన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎన్నికల ఇన్‌చార్జ్, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఆయనతోపాటు ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెటి చంద్రమౌళి పాల్గొని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ప్రజాదరణ, సేవాభావంతో ఉన్న అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. మహిళగా మైనార్టీకి చెందిన కాటూన్‌కు మద్దతు తెలపాలని సూచించారు. డివిజన్ పరిధిలో వివిధ వీధులలో వివిధ వర్గాలకు చెందిన వృత్తిదారులు, కార్మికులు వ్యాపార వర్గాల వారి వద్దకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. టీడీపీ నాయకులను అజ్జు, తదితరులుపాల్గొన్నారు.

టీడీపీ, బీజేపీతోనే నగరాభివృద్ధి

● దేవాదాయశాఖా మంత్రి మాణిక్యాలరావు

భానుగుడి: కాకినాడ నగరం మరింత అభివృద్ధి చెందాలంటే టీడీపీ, బీజేపీ అభ్యర్థుల నే ఎన్నుకోవాలని దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు కోరారు. స్థానిక 29వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి చిట్నీడి శ్రీనివాసరావుతో కలిసి ఆయన మంత్రి ప్రగడ వారి వీధిలో గడప గడపకు తిరిగి ఓటర్లను కలిసి బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ నగరాభివృద్ధికి కేంద్రం ఇతోధికంగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 20నగరాలను మొదటి దశలో స్మార్ట్‌సిటీలుగా ఎంపిక చేస్తే అందులో కాకినాడకు స్థానం కల్పించి బీజేపీ తన చిత్తశుద్ధి చాటుకుందన్నారు. రాబోయే రోజుల్లో నగరం మరింత అభివృద్ధి చెందాలంటే బీజేపీ, టీడీపీ అభ్యర్థులనే గెలిపించాలన్నారు. ఈ ప్రచారంలో ఆయనతో పాటు బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ పెనుమత్స విష్ణుకుమార్‌రాజు, జిల్లా ఇన్‌చార్జి పూడి తిరుపతి రావు, పెద్దిరెడ్డి రవికిరణ్, వేటుకూరి సూర్యనారాయణరాజు, నల్లా పవన్, చక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ అభ్యర్థులను గెలిపించాలి: మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్

కాకినాడ సిటీ: కాకినాడ నగర పాలక సంస్థలో జరుగుతున్న ఎన్నికల్లో మైనార్టీ సామాజిక వర్గానికి 21, 35 డివిజన్లను కేటాయించడం పట్ల మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ తాజుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ హయంలో మైనార్టీలకు దుల్హన్ పథకం ద్వారా పేద కుటుంబాలైన పెళ్లి కుమార్తెలకు రూ.50వేలు మంజూరు, మసీదు, దర్గాల మరమ్మతులకు బడ్జెట్‌లో రూ.850 కోట్లు కేటాయింపు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు రుణాలు మంజూరు, హజ్ యాత్రికులకు రాయితీలు వంటి కార్యక్రమాలు అమలు జరుపుతున్నారన్నారు. ఎన్నికల్లో మైనార్టీ టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని తాజుద్దీన్ ఓటర్లను కోరారు.

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	లై
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	నేనే రాజు నేనే మంత్రి



'మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు'

ఆత్రేయపురం: మద్యంసేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు త ప్పవని ఎస్‌ఐ జేమ్స్ రత్నప్రసాద్ హెచ్చరించారు. ఆదివారం ఆత్రేయపురం రేవులో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. వాహనం నడిపేటపుడు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతీ ఒక్క వాహనాన్ని ఆపి కౌన్సెలింగ్ నిర్వహించారు.

నిరుద్యోగులకు ఉపాధి

ఆత్రేయపురం: నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కార్పొరేషన్ల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు ఎంపీడీవో జేవీ రూస్వీ పేర్కొన్నారు. సోమ వారం లొల్ల, వాడపల్లి గ్రామాలకు సంబం ధించి లొల్ల సిండికేట్ బ్యాంకులో ఇంటర్వ్యూ లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 5 గంటల వ రకు నిర్వహించే ఇంటర్వ్యూలకు సర్టిఫికె ట్లతో అభ్యర్థులు హాజరు కావాలన్నారు.

ఆరోగ్య వినాయకుడు సీడీ ఆవిష్కరణ

ఆత్రేయపురం వినాయకచవితి సంద ర్భంగా హిందువులు మట్టి వినాయకుడిని పూజించాలని మనస్తత్వవేత్త, ప్రఖ్యాత ఇంద్రజాలికుడు చింతా శ్యామ్‌కుమార్ పేర్కొ న్నారు. ఆదివారం ఆత్రేయపురం మండలం ర్యాలి అబ్రకదబ్ర కళావేదికలో మట్టి వినా యకుడిని పూజించాలని కోరుతూ సీడీని ఆవిష్కరించారు. రసాయన రంగులతో త యారు చేసే పాస్టర్‌ఆఫ్‌పారిస్ విగ్రహాలు తయారు చేయడం వల్ల వాతావరణం క లుషితం అవుతుందన్నారు. మట్టి విగ్రహా లను ప్రతిఒక్కరూ చవితి రోజున పూజించా లని కోరారు. అనంతరం సీడీలను పాఠశా లల్లో ముఖ్యప్రాంతాల్లో ప్రదర్శించి అవగాహ న కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జూని యర్ మెజీషియన్లు మోహిత్, తేజశ్రీ పాల్గొ న్నారు.

కాపుల నిరసనలు

ఆలమూరు: ముద్రగడ పద్మనాభం ఆందోళనకు మద్దతుగా ఆలమూరు మం డ లంలో కాపులు ఆదివారం నిరసనలు తెలి పారు. కాపు సంఘం మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆధ్వ ర్యంలో ముద్రగడ పాదయాత్రకు అను మతి ఇవ్వాలని, చంద్ర బాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలుపుకోవాలని కోరుతూ ర్యాలీ నిర్వహిం చారు. చెముడులంకలో కాపు ఉద్యమనేత తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో చెముడులంక సెంటర్లో వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై కాపులు వంటలు నిర్వ హించి నిరసన తెలిపారు. కాపులను బీసీ లలో చేర్చడానికి తక్షణం చర్యలు చేపట్టాలని నినాదాలు చేశారు.



చెముడులంకలో వంటావార్పుతో నిరసన తెలుపుతున్న కాపులు

● సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	ఆనందోబ్రహ్మ
అక్షర-2	లై
పద్మశ్రీ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

వైభవంగా వేంకటేశ్వరస్వామివారి కల్యాణం

ఆత్రేయపురం: ప్రశిద్ది చెందిన వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆల యంలో భక్తులు పోటెత్తారు. ఆదివారం వేకువజామున స్వామివారికి సుప్రభాతసేవ, నీరాజన మంత్రపుష్పం నిర్వహించారు. అనంతరం స్వామివారికి కల్యాణం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహా రావు ఆధ్వర్యంలో ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఏర్పాట్లు చేశారు. పురాణ ప్రసిద్ధిగాంచిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలో అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించు కున్నారు. ఆలయ ఈవో వై.వెంకటేశ్వరరావు ఏర్పాట్లు నిర్వహించారు.



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



నర్సిపూడిలో వందేళ్ల పైబడి చెట్టు కూలిన దృశ్యం

నేలకొరిగిన మహావృక్షం

ఆలమూరు: వందేళ్లపైబడిన మహావృక్షం ఇటీవల కురిసిన వర్షాలకు ఆది వారం నేలకొరిగింది. ఆలమూరు మండలం నర్సిపూడి మెయిన్‌రో డ్డులో నిద్రగన్నేరు చెట్టు ఆది వారం కూలి పోయింది. చెట్టు పక్కనే ఉన్న బడ్డీకొట్టుపై కూలినప్పటికీ ఎటువంటి ప్రమాదం జరగలే దని స్థానికులు తెలిపారు.

తీరనున్న సెల్ వినియోగదారుల కష్టాలు

ఆత్రేయపురం: రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రాల్లో ఒకటైన వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం నిత్యం భక్తులతో కిటకిటలా డుతుంది. ఆలయానికి వచ్చే భక్తులు సెల్ సిగ్నల్స్ లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాడపల్లిలో బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ మినహా ఎటువంటి నెట్‌వర్క్‌లు పనిచేయవు. ఎన్నో ఏళ్లనుంచి భక్తుల తోపాటు సెల్‌ఫోన్ వినియోగదారులు అవస్థ పడుతున్నారు. ప్రస్తుతం సెల్‌నెట్‌వర్క్ సంస్థలు ముందుకు వచ్చాయి. ప్రస్తుతం జియో నెట్‌వ ర్క్‌కు సంబంధించి సెల్‌టవర్‌ను నిర్మించారు. మరో పది రోజుల్లో సిగ్నల్స్ ఇచ్చేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. బీఎస్ఎన్ఎల్ మరో సెల్‌టవర్‌ను నిర్మించేందుకు స్థలాన్ని సేకరించింది. త్వరలో బీఎస్ఎ న్ఎల్ సెల్‌నెట్‌వర్క్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.



వాడపల్లిలో రూపుదిద్దుకున్న సెల్‌టవర్



కాకినాడ ప్రచారం నిర్వహిస్తున్న ఆలమూరు టీడీపీ నేతలు

కాకినాడ ఎన్నికలలో ఆలమూరు నాయకుల ప్రచారం

ఆలమూరు: కాకినాడ మున్సిపల్ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా ఆలమూరు నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆదివారం జరిగిన ప్రచారంలో ఆలమూరు ఏఎంసీ చైర్మన్ ఈదల నల్లబాబు, టీడీపీ నాయకులు నాగిరెడ్డి వెంకటరత్నం, ఈదల సత్తిబాబు, వైట్ల శేష బాబు, సలాది నాగేశ్వరరావు తదితరులు టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు. కాకి నాడ ఎన్నికలలో టీడీపీ విజయం ఖాయమని నాయకులు విలేకరులతో అన్నారు.

ముద్రగడకు మద్దతుగా కాపుల నిరసన

కొత్తపేట: ముద్రగడ పద్మనాభం మద్దతుగా ఆదివారం మండల పరిధి వాడపాలెంలో కాపు జేఏసీ ఆధ్వర్యంలో కంచాలు వాయిస్తూ నిరసన చేప ట్టారు. కాపుల ఆకలికేకలతో టీడీపీ ప్రభుత్వం కళ్లు తెరవాలని నినాదాలు చేశారు. కమిషన్‌లతో కాలయాపన చేస్తూ మభ్యపెట్టాలని చూస్తే సహిం చేది లేదని హెచ్చరించారు. కార్యక్ర మంలో పెదపూడి బాపిరాజు, సలాది చిన్ని, చీకట్ల ప్రసాద్, పాయసం సతీష్, తోరాటి గణేష్, సలాది బ్రహ్మాజీరావు, సలాది వెంకటేశ్వరరావు, పేపకాయల చిన్నా, అన్యం సత్తిరాజు, పేపకాయల బ్రహ్మానందం, పెదపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వాడపాలెంలో కంచాలు వాయిస్తున్న కాపు జేఏసీ నాయకులు

వానపల్లిలో స్వచ్ఛభారత్

కొత్తపేట: ముద్రగడ చేపట్టిన పాద యాత్రను ప్రభుత్వం నిరంకుశంగా అడ్డు కుంటుందని వానపల్లి కాపునాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం వాన పల్లి సొసైటీ అధ్యక్షుడు, కాపునాయకుడు బండారు సత్తిరాజు(రాజా) ఆధ్వర్యంలో కాపు యువకులు రోడ్లను ఊడుస్తూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టి నిరసన తెలియజేశారు. ప్రభుత్వం కళ్లు తెరవా లని, కాపులను బీసీల్లో చేర్చేందుకు చర్య లు తీసుకోవాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో బండారు సత్తిరాజు, దుప్పల పూడి మాధవ, బండారు నాయుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



వానపల్లిలో రోడ్లను ఊడ్చుతూ నిరసన వ్యక్తం చేస్తున్న కాపు యువకులు

ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు సాగించాలి: సీఐ

రావులపాలెం రూరల్: ప్రజలకు, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వ్యాపారాలు సాగించాలని రావులపాలెం సీఐ బి.పెద్దిరాజు అన్నారు. ఆదివారం రావులపాలెం సర్వీస్ రోడ్డులో సిబ్బందితో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వీస్ రోడ్డులో వ్యాపారాలు చేస్తున్న పండ్ల దుకాణదారులతో మాట్లాడారు. రహదారిపైకి వచ్చి వ్యాపారాలు సాగించకుండా నిర్దేశించిన స్థలంలో వ్యాపారాలు సాగించాలన్నారు. తోపుడుబండ్లు, సైకిళ్ల ఇష్టానుసారంగా రహదారులపై పెడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



రావులపాలెంలో పండ్ల దుకాణదారులకు సూచనలిస్తున్న సీఐ బి.పెద్దిరాజు

'వైసీపీ అధినేత జగన్‌ను విమర్శిస్తే సహించం'

రావులపాలెం రూరల్: వైసీపీ అధి నేత జగన్‌ను ఎవరైనా విమర్శిస్తే సహిం చేది లేదని రావులపాలెం వైసీపీ నాయ కులు హెచ్చరించారు. ఆదివారం జాతీ య రహదారిపై వైసీపీ నాయకులు హాస్య నటుడు వేణుమాధవ్ దిష్టిబొ మ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు జవ్వాది రవిబాబు, జ్యోతి, లచ్చా రెడ్డి, ఇళ్ల ప్రసాద్, సుధాకరరెడ్డి, రాచకొండ స తీష్, అఖిలేష్, పరమారెడ్డి పాల్గొన్నారు.



రావులపాలెంలో వేణుమాధవ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

నేడు జరగాల్సిన ఇంటర్వ్యూలు 23కు వాయిదా

కపిలేశ్వరపురం: ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, కాపు కార్పొరేషన్లకు సంబంధించి సోమవారం ఆలమూరు ఇండియన్ బ్యాంకులో జరగాల్సిన ఇంటర్వ్యూలు ఈనెల 23కు వాయిదాపడినట్టు మండలపరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రతాప్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇండియన్ బ్యాంకులో నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలను బుధవారం కపిలేశ్వరపురం మండలపరిషత్ కార్యాలయంలో ఉదయం 11కు నిర్వహిస్తామన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు జిరాక్స్‌తోపాటు ఆధార్, రేషన్, కుల ధ్రువీకరణ పత్రాల జిరాక్స్‌లతో లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన కోరారు.

ఏడిదలో ఆందోళన విరమించిన నాయిబ్రాహ్మణులు

మండపేట: మండలంలోని ఏడిదలో ఇటీవల ఆక్రమణలు తొలగించారు. నాయిబ్రాహ్మణ సంఘానికి చెందిన 20 మంది దుకాణాలను తొలగించారు. తమకు ఉపాధి కల్పించాలంటూ శనివారం ఏడిద సెంటరులో ఆందోళనకు దిగారు. ఆదివారం మండపేట రూరల్ పోలీసులు సంఘ నాయకులతో చర్చలు జరిపారు. తొలగించిన దుకాణాల వల్ల వీధినపడ్డామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులు లేనిదే ఆందోళన చేయకూడదని పోలీసులు చెప్పడంతో విరమించారు. ఉపాధి కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయం చూపిస్తామని స్పష్టం చేశారని సంఘ అధ్యక్షుడు వెంటూరి సూర్యనారాయణ తెలిపారు. కులవృత్తిని చేసుకుంటూ జీవించే తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

నేడు ఉచిత ధ్యాన శిబిరం

కపిలేశ్వరపురం: మండలంలోని పడమరఖండ్రికలో ఉయ్యాల - జంపాల క్షేత్రం సమీపంలోని కణ్వమహర్షి ధ్యాన మందిరంలో సోమవారం ఉచిత ధ్యాన శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు నిడదవోలుకు చెందిన ధ్యానశిక్షకులు శ్రీనివాస్ ధ్యానంపై శిక్షణ ఇస్తారు. ఆసక్తిగల ధ్యానశిక్షకులు పాల్గొనాల్సిందిగా కణ్వమహర్షి ధ్యాన మందిరం సభ్యులు కోరారు.

ఎంపీటీసీ లక్ష్మీ ప్రసాదరెడ్డికి పితృవియోగం

రాయవరం: మండలంలోని మాచవరం ఎంపీటీసీ మేడపాటి లక్ష్మీప్రసాదరెడ్డికి ఆదివారం పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి మేడపాటి వీరవెంకటసత్యనారాయణరెడ్డి(57) అస్వస్థతకు గురవ్వడంతో కుంటుంసభ్యులు రాజమహేంద్రవరంలోనో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా మృతిచెందారు. వీరవెంకటసత్యనారాయణరెడ్డికి భార్య అచ్చియ్యమ్మ, కుమారులు లక్ష్మీ ప్రసాదరెడ్డి, సాంబిరెడ్డి ఉన్నారు. వీరవెంకటసత్యనారాయణరెడ్డి మృతిపట్ల వైసీపీ మండపేట నియోజకవర్గం కో ఆర్డినేటర్ వేగుళ్ల లీలాకృష్ణ, కర్రి పాపారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. లక్ష్మీప్రసాదరెడ్డిని పరామర్శించినవారిలో ఉపసర్పంచ్ సబ్బెళ్ల కాశీ ఈశ్వరరెడ్డి, సత్తి వెంకటరెడ్డి, తుపాకుల ప్రసన్నకుమార్, జువ్వాది సూరిబాబు, దూలం వెంకన్నబాబు, కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు మేడపాటి రవీంద్రరెడ్డి ఉన్నారు.

లక్షలు పోశారు.. వినియోగం మరిచారు..!



టెక్నో పార్కు పూర్తైనా అందని సేవలు

మండపేట: రైతులకు మేలు చేసేలా మండపేట



పశు శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన షెడ్లు

పశుశిక్షణా కేంద్రంలో నిర్మించిన టెక్నో పార్కు సెంటరు పూర్తైనా నేటిటీ ప్రారంభం కాలేదు. గతంలో పనిచేసిన కలెక్టర్ హెచ్.అరుణ్‌కూమార్ రూ.45 లక్షలను 2015-16లో విడుదల చేశారు. నిర్మాణం పూర్తై చాలాకాలం కావస్తున్నా ప్రారంభం కాలేదు. ప్రస్తుతం షెడ్లకు వెళ్లేందుకు నిర్మించిన రహదారి కూడా అంతం తమాత్రంగా ఉంది. షెడ్డులో విలువైన సామగ్రి పెట్టేందుకు రక్షణ లేదని శిక్షణ కేంద్రం వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి సగం మిషనరీ మాత్రమే వచ్చిందని వైద్యులు తెలిపారు. రైతులు, వైద్యులకు పశుపోషణలో మెళకువలు, మేత రకాలు, తేలికపాటి గడ్డిపెంపకం గురించి వివరించేందుకు ఈ పార్కు ఎంతగానో ఉపయెగపడుతుందని నిర్మించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేటికీ టెక్నోపార్కు మాత్రం విని యోగంలోకి రాలేదు. ఇప్పటికే షెడ్డుకు సంబంధించిన షట్టర్లు, తలుపులు, మెస్ తుప్పపట్టిపాడయ్యాయి. రైతుల కోసం ఏర్పా టు చేసిన టెక్నోపార్కును వినియోగంలోకి రావాలని, రైతులకు అవగాహన కల్పించే శిక్షణ కార్యక్రమాల కోసం త్వరగా ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యురాలు సంధ్యారాణి

నేత్ర వైద్య శిబిరంలో 87 మందికి పరీక్షలు

రాయవరం: మండలంలోని పసలపూడిలో ఆదివారం నేత్రవైద్య శిబిరాన్ని నిర్వహించారు. జడ్పీటీసీ చిన్నం అపర్ణాదేవి ప్రారంభించారు. అనపర్తి నారాయణ రెడ్డి కంటి ఆసుపత్రికి చెందిన వైద్యురాలు తేతలి సంధ్యారెడ్డి 87మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు చేశారు. 14 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. అవసరమైనవారికి ఆపరేషన్లు నిర్వహించారు. కళ్లజోళ్లు అందజేయడంతోపాటు రోగులకు మందులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బంగారు రాజేశ్వరి, సహకార సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి వెంకటరెడ్డి (చిన్నకాపు), ఉపసర్పంచ్ మంగతాయారు, ఎంపీటీసీ అంపోలు సాయి లక్ష్మి పాల్గొన్నారు.



అంగరలో స్వామికి పూజ చేస్తున్న దృశ్యం

ఘనంగా చతుర్వేద పారాయణం

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర అలివేలు మంగ గోదాదేవి సమేత వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో చతుర్వేద పారాయణం ఆదివారం ఘనంగా జరిగింది. శ్రావణమాసం ముగింపు సందర్భంగా అర్చకులు కె. బాలబాలాజి ఆధ్వ ర్యంలో కాకినాడకు చెందిన వేదపండితులు స్వామికి విష్ణుసహస్రనామార్చన, విశేషపుష్పాలంకరణ, తదితర పూజాకార్యక్రమాలను వేదమంత్రోశ్చరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగర, పడమరఖండ్రిక గ్రామస్థులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అందరికీ ఇళ్లపై లబ్ధిదారుల ఆందోళన వద్దు: వేగుళ్ల

మండపేట: మండపేటలోని ఎన్టీఆర్ నగర్‌లో నిర్మించే అందరికీ ఇళ్ల పథకంలో తొలివిడత జాబితా డీడీల చెల్లింపులు పూర్తి కావడంతో మిగిలిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు అన్నారు. రెండోవిడతకు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. 19న డీడీలు తీసిన లబ్ధిదారులు తమ పేర్లను సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.



శిథిలావస్థలో నేలటూరు కచేరి చావిడి

కపిలేశ్వరపురం: మండలంలోని నేలటూరు కూడలిలో కచేరి చావిడి శిథాలాస్థకు చేరి ప్రమాదభరితంగా మారింది. గతంలో రెవెన్యూ విధులు నిర్వహించే కచేరి చావిడి కాలక్రమేణా శిథిలస్థితికి చేరింది. ప్రాంగణమంతా తుప్పలు, పొదలు పెరిగి భయానకంగా మారడంతో విషకీటకాలు సంచరిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. నిరుపయోగంగా మారిని చావిడిని తొలగించాలంటూ గ్రామస్థులు రెవెన్యూ అధికారులను కోరినా స్పందించ లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కచేరి చావిడిని తొలగించాలని కోరుతున్నారు.

యువతకు ఉపాధి కల్పించిన ఘనత రాజీవ్‌దే: కామన

మండపేట: దేశంలో ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీని పీసీసీ అధికార ప్రతినిధి కామన ప్రభాకర రావు అన్నారు. మండపేట మండలం ఏడిద, పట్టణంలో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 74వ జయంతి నిర్వహించారు. ఏడిదలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కూడా నివాళులర్పించారు. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను కామన గుర్తుచేశారు. రాజీవ్ జయంతిని పురస్కరించుకుని మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంధ్రోతులు రామచంద్రరావు, పాడిశెట్టి సత్యనారాయణ, పి.వి.సత్యనారాయణ, మగ్గం జాకబ్, అప్పరబోతు దుర్గాప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజీవ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రభాకర రావు

● సినిమా గైడ్

మండపేట

సత్యశ్రీ	లై
రాజారత్న	జయ జానకి నాయక
రాజారత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా

కపిలేశ్వరపురం

అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

రాయవరం: ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని ఆధ్యాత్మిక చింత ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాకినాడ త్రిశక్తిపీఠం త్రినాధ్ గురూజీ పిలుపునిచ్చారు. శనివారం రాత్రి రాయవరంలో ఓంశక్తి సంత్సంగం 22 వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్వతీ సమేత రాజేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో తొలుత అమ్మవారికి శుభదుర్గావ్రతం అర్చనలు, లలితా సహస్ర నామ సామూహిక పారాయణం జరిపారు. త్రినాథ్ గురూజీ మాట్లాడుతూ దుర్గాదేవిని పూజించడం వల్ల కలిగే శుభాలను వివరించారు. అనంతరం సత్సంగ సభ్యుల ఆధ్వర్యంలో గురూజీని పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం సత్సంగ సభ్యులు భజనలు చేశారు. కార్యక్రమంలో సత్సంగం సభ్యులు వాడ్రేవు శ్రీనివాసరావు, మేడపాటి సూర్యనారాయణరెడ్డి, కొండపల్లి విజయలక్ష్మి, కర్రి రామలక్ష్మి సత్సంగం భక్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న త్రినాథ్ గురూజీ

'వేగుళ్ల వీర్రాజు నగర్‌లో సీసీ రోడ్డు పనులు చేయండి'

మండపేట: పట్టణంలోని వేగుళ్ల వీర్రాజునగర్ కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులు కావడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం కావడంతో సీసీరోడ్ల కోసం



తీసిన గోతుల వల్ల కాలనీవాసు లు ఇబ్బందులుపడుతున్నారు. ఇళ్ల ముందు రోడ్డు పను లు చేపట్టక పోవడం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా కాలనీలో సీసీ రోడ్డు పనులు చేపట్టాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

ఆకుపచ్చ లోకాలను సృష్టించాలి: ఎస్ఐ



కాట్రేనికోన: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించి ఆకుపచ్చ లోకాలను సృష్టించాలని ఎస్ఐ దుర్గాశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. వనం-మనంలో భాగంగా ఆదివారం జడ్పీ ఉన్నత పాఠశాల, తహసీల్దార్ కార్యాలయం వద్ద 150 మొక్కలు నాటారు. వాటి సంరక్షణకు బాధ్యతలు తీసుకుంటున్నట్టు తెలిపారు. జిల్లా ఎస్పీ విశాల్‌గున్నీ ఆదేశాలమేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద మొక్కలు నాటుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏ ఎస్ఐ విత్తనాల నాగేశ్వరరావు, హెచ్‌సీ భీమశంకర్, కానిస్టేబుళ్లు డి.సూరిబాబు, బి.నాగేశ్వరరావు, జి.సుధాకర్, పెద్దిరాజు, అశోక్, శంకర్, సతీష్ పాల్గొన్నారు.



కోటవేణుగోపాలస్వామిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న దాట్ల

సైకిలెక్కిన గాడిలంక సర్పంచ్

ముమ్మిడివరం: గాడిలంక సర్పంచ్ దానం కోటవేణుగోపాలస్వామి ఆదివారం టీడీపీలో చేరారు. కాకినాడ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సమక్షంలో వేణుగోపాలస్వామి చేరారు. ఆయనను మాజీ ఎంపీపీ గుత్తుల సాయి ఎమ్మెల్యేకు పరిచయం చేయగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వేణుగోపాలస్వామి మాట్లాడుతూ ఈ నెల 14న సీఎం చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరాల్సిఉందని, అనారోగ్యం కారణంగా ఆ రోజు విజయవాడకు వెళ్లలేదన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గ గ్రామాభివృద్ధికి చేస్తున్న పనులను చూసి పార్టీలో చేరానన్నారు. గ్రామాభివృద్ధి కోసం తాను ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఆయన వెంట నాలుగు మండలాల నాయకులు ఉన్నారు.



ఆకొండి పవన్‌కుమార్‌ను సన్మానిస్తున్న దేవస్థానం చైర్మన్ జంపన బాబు

ద్విచక్ర వాహనంపై కాశీయాత్ర

ఐ.పోలవరం: ద్విచక్రవాహనంపై కాశీయాత్ర ముగించి స్వగ్రామానికి చేరుకున్నట్టు ఆకొండి పవన్‌కుమార్ తెలిపారు. అమలాపురం నుంచి విజయవాడ మీదుగా 3400 కి.మీ. యాత్ర చేపట్టినట్టు తెలిపారు. మురమళ్ల చేరుకున్న పవన్‌కుమార్‌ను మురమళ్ల వీరేశ్వరస్వామి సన్నిధిలో చైర్మన్ జంపన బాబు సన్మానించారు. భక్తులకు యాత్ర విశేషాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆదిశైవ అర్చక సంఘ అధ్యక్షుడు యనమండ్ర సత్యసీతారామశర్మ, బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ నాగాభట్ల రవిప్రసాద్‌శర్మ, ఆకొండి మహేష్ ఉన్నారు.



సత్తిబాబును అభినందిస్తున్న కాకినాడ ఆర్డీవో

సబార్డినేట్ సత్తిబాబుకు అభినందనలు

తాళ్లరేవు: తహసీల్దార్ కార్యాలయ సబార్డినేట్ సమనాసి సత్తిబాబు సేవలకు ప్రభుత్వం ఉత్తమపురస్కారాన్ని అందించినట్టు ఆదివారం తహసీల్దార్ ఎల్. జోసఫ్ తెలిపారు. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా కలెక్టర్ సత్తిబాబుకు పురస్కారాన్ని అందించారు. తహసీల్దార్ కార్యాలయంలో అభినందన సభను ఏర్పాటుశారు. ముఖ్యఅతిథి కాకినాడ ఆర్డీవో ఎల్. రఘుబాబు సబార్డినేట్ సత్తిబాబును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వీఆర్వోల సంఘ నాయకులు, డిటీ కృష్ణకుమారి, ఎంఆర్ఐ కె. కేశవవర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

'రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్'లో వీరబాబుకు ఐదోస్థానం



సంగాడి వీరబాబు

తాళ్లరేవు: విశాఖపట్నం మురళీనగర్‌లో ఈ నెల 13న జరిగిన రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో తాళ్లరేవు మండలం కోరింగి పంచాయతీ చినబొడ్డువెంకటాయపాలెనికి చెందిన సంగాడి వీరబాబు ఐదవ స్థానంలో నిలిచారు. తాళ్లరేవు దేవీమహల్ సెంటర్‌లోని ఎస్ ఎం జిమ్‌లో వీరబాబు శిక్షణ తీసుకుని బాడీబిల్డింగ్ పోటీలకు వెళ్లాడు. ప్రతిభ చూపిన వీరబాబును ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి, సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాసరావు, జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి, సర్పంచ్ దడాల రాణి తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి కాపు యువకుల నిరసన



సీహెచ్ గున్నేపల్లిలో మోకాళ్లపై అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న కాపు యువకులు

ముమ్మిడివరం: కాపుల రిజర్వేషన్ల కోసం ముద్రగడ చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లిలో కాపు యువకులు మోకాళ్లపై నిలబడి అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. గున్నేపల్లి సెంటర్‌కు చేరుకుని చొక్కాల విప్పి నోటికి నల్లరిబ్బన్లు కట్టుకుని మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ముద్రగడపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని, రాష్ట్రంలో కాపులకు స్వేచ్ఛను కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గొలకోటి సాయిబాబు, గొలకోటి వెంకటేశ్వరరావు, గాలిదేవర లక్ష్మణుడు, గొలకోటి ఆంజనేయులు, గాలిదేవర బుల్లబ్బాయి, జి.గంగాధర్, గంగ్రోతు రవి, రోచర్ల దుర్గ, గాలిదేవర సూరిబాబు, గొలకోటి అచ్యుతరామయ్య, గాలిదేవర మంగయ్య, గనిశెట్టి కాశి, నగుబత్తుల సుబ్రహ్మణ్యం, నగుబత్తుల బాలాజీ, గనిశెట్టి అబ్బాస్ పాల్గొన్నారు.

'టీడీపీ అభివృద్ధికి కృషి చేయాలి'

ముమ్మిడివరం: నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని వక్తలు అన్నారు. ముమ్మిడివరం మండలం అయినాపురంలో టీడీపీ నాయకుడు బొక్కా ధర్మారావు స్వగృహం వద్ద ఆదివారం బొంతు నాగరాజు అధ్యక్షతన గ్రామకమిటీ సమావేశం జరిగింది. టీడీపీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో అయినాపురం-సావరం రోడ్డును ఆధునీకరించాలని, అయినాపురం-పాలెంవంతెన రోడ్డు మరమ్మతులు చేయాలని తదితర డిమాండ్లను సమావేశం తీర్మానించింది. గుత్తుల సాయి పార్టీలోకి రావడం పట్ల సమావేశం హర్షం వ్యక్తం చేసింది. సమావేశంలో మట్ట సత్తిబాబు, ఇందుకూరి పాండురంగరాజు, చిక్కాల బాబులు, చిక్కాల అంజిబాబు, సత్తినూకరాజు, యనమదల సుబ్బారావు, కముజు సురేష్, దూనబోయిన కృష్ణ, సంసాని అశోక్, పోలిశెట్టి రాంబాబు, పత్సమట్ల రామకృష్ణంరాజు, రెడ్డి సాయిబాబు పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి: డీసీ

ఐ.పోలవరం: అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మురమళ్ల నీటిపంపిణీసంఘం చైర్మన్ సాగిరాజు సూరిబాబు కార్యకర్తలకు సూచించారు. ఐ.పోలవరంలో ఆయన అతిథిగృహంలో టీడీపీ నాయకుడు రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం పార్టీ సమావేశం జరిగింది. నియోజకవర్గంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. రోడ్ల ఆధునీకరణ, తాగునీటి సమస్య పరిష్కారం, గృహనిర్మాణ రుణాలపై చర్చించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ఠవంతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని నీలకంఠేశ్వరరావు పిలుపునిచ్చారు. సమావేశంలో కేశనకుర్రు, టి.కొత్తపల్లి నీటిసంఘాల అధ్యక్షులు గాదిరాజు రామకృష్ణంరాజు, చోడిశెట్టి బ్రహ్మానందం, వైఎస్ఎంపీపీ నల్లా మోహనరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ బీఎస్పీ ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్ మృతి

కాట్రేనికోన: ముమ్మిడివరం నియోజకవర్గ బహుజన సమాజ్‌పార్టీ ప్రధానకార్యదర్శి వరసాల సూర్యప్రకాష్(38) అనారోగ్యంతో ఆదివారం కాకినాడ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతిచెందారు. సూర్యప్రకాష్ మృతిపట్ల సర్పంచ్ మేకల వనితామీరాసాహెబ్, కందికుప్ప పీఏసీఎస్ అధ్యక్షుడు ఏడిద సుబ్బి, వైస్ ఎంపీపీ కాశి హనుమంతరావు, జంగా శ్రీనివాస్, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి నబ్బతి కృష్ణప్రసాద్, బీఎస్పీ నాయకులు కోలా త్రిమూర్తులు, ఇసుకపట్ల రాంబాబు, అల్లపల్లి విజయ్‌కుమార్, రేవు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, రవికుమార్, బాబ్జి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	లై

తాళ్లరేవులో అక్రమ లే అవుట్!



తాళ్లరేవు: పంట భూములను మార్పు చేయు వ్యవహారంలో కొందరు ప్రభుత్వ నిబంధనలకు నీళ్ల వదులుతున్నా రెవెన్యూ, పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎటువంటి దరఖాస్తు చేయకుండా తాళ్లరేవు ముత్యాలమ్మగుడికి ఎదురుగా ఎస్సీపేట పక్కన అక్రమలేవుట్ వేస్తున్నారు. వ్యవసాయ భూమిని లేఅవుట్‌గా మార్పు చేయాలంటే రెవెన్యూ అధికారులకు కన్వర్షన్ దరఖాస్తు చేయాల్సి ఉంది. లే అవుట్ చేసేందుకు సంబంధిత ఫీజులు ప్రభుత్వానికి చెల్లించి ఆ ప్రాంత పంచాయతీ తీర్మానం పొందాల్సి ఉంది. కొందరు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ 80 సెంట్లలో పంటపొలంలో లే అవుట్‌ను నిర్మిస్తుంటే ప్రభుత్వం వద్ద పనిచేస్తున్న రెవెన్యూ, పంచాయతీ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ లే అవుట్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పంట భూమిని పూడ్చుటకు భూ యజమానులు కన్వర్షన్ అనుమతులు తీసుకోలేదని వీఆర్వో సత్యవతి తెలిపారు.

లే అవుట్ నిలుపుదల చేస్తా: పంచాయతీ కార్యదర్శి రమణ

పంటభూమిని పూడ్చివేస్తుంటే రెవెన్యూ శాఖ చర్యలు తీసుకోవాలి. భూమిని పూడ్చి లే అవుట్ చేసేటప్పుడు అనుమతులు లేకుంటే లే అవుట్‌ను నిలుపుదల చేసి చర్యల కోసం పై అధికారులకు నివేదిస్తాను.

కళాకారుల సంఘం సంతాపం

ముమ్మిడివరం: ప్రఖ్యాత బుర్రకథ కళాకారిణి ఆకెళ్ల వెంకటరమణి మృతికి త్యాగరాజసంగీత వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం సంతాపం వ్యక్తం చేసింది. ముమ్మిడివరం కోకోనట్ వర్తకసంఘ భవనంలో గొర్రెల రాము అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సంతాప సభలో వెంకటరమణి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె కళారంగానికి అందించిన సేవలను కొనియాడారు. బుర్రకథ కళాకారిణిగా, ఆలిండియా రేడియో గాయనిగా కచేరీలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో దుగ్గుదుర్తి సూరిబాబు, పి.దుర్గారావు, ఎస్.రాధాకృష్ణ, షేక్ మౌలానా, షేక్ బాబ్జి, డి.రాంబాబు, ప్రేమానందం, ఎం.హేమలత, ఎం.నాగమణి, పుల్లెపు వెంకటేశ్వరరావు, వైశ్రీనివాస్, శీలం శ్రీను, షేక్ నాగూర్ మీరాసాహెబ్ పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాజీవ్ గాంధీ జయంతి

ముమ్మిడివరం: మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ 71వ జయంతిని ముమ్మిడివరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పోలమ్మచెరువుగట్టున ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గంగిరెడ్డి త్రినాథ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజీవ్ దేశప్రజలకు అందించిన సేవలను నాయకులు పెన్మెత్స జగ్గప్పరాజు, పి.ఉదయభాస్కరవర్మ, కాశి లక్ష్మణస్వామి, గణేశుల బ్రహ్మానందం, నబ్బితి శేఖర్, కాశి అచ్యుతరామయ్య, కాశి శ్రీనివాసరావు, కాశి లక్ష్మణరావు కొనియాడారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంచారు.

మట్టి వినాయక విగ్రహాలను పూజించండి

పెద్దాపురం రూరల్ : ఈనెల 25న వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రతీ ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఈవోపీఆర్డీ కరక హిమమహేశ్వరి కోరారు. మట్టి విగ్రహాలు వినియోగించే విధంగా ప్రతీ ఒక్కరూ అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ప్రభుత్వం సైతం మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించిందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలనే వాడాలని పేర్కొన్నారు. ఈ విషయంపై అవగాహన కల్పిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ గుడాల రమేష్

పెద్దాపురం రూరల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షుడు గుడాల రమేష్ కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే బీసీ, ఎస్సీ, ఎస్టీ కాపు కార్పొరేషన్‌ల ద్వారా అర్హులైన అభ్యర్థులకు రుణాలు మంజూరు చేసినట్టు తెలిపారు. మరో విడత రుణాల మంజూరుకు అభ్యర్థులకు ఇంటర్వ్యూలను నిర్వ హిస్తారని తెలిపారు. హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో పెద్దాపురం నియోజకవర్గం అభివృద్ధి దిశగా సాగుతున్నట్టు తెలిపారు. ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అధిక నిధులు వెచ్చిస్తున్నట్టు పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ ఉద్యమ స్ఫూర్తితో ప్రతీ గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్టు పేర్కొన్నారు. అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్



దివిలి తిరుపతి రహదారిలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

ప్రమాదకరంగా రోడ్డు మలుపులు

పెద్దాపురం రూరల్ : మండల పరిధిలోని గ్రామాల్లో అంతర్గత రహదారులుల్లో ఉన్న మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో పలువురు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. మలుపుల్లో వేగాన్ని నియంత్రించే ఏర్పాట్లు లేకపోవడంతో ఇక్కడ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో అనేక మంది వాహన చోదకులు గాయాల పాలవుతున్నారు. ముఖ్యంగా దివిలి నుంచి తిరుపతి గ్రామానికి వెళ్లే రహదారిలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద, పులిమేరు నుంచి దివిలి వెళ్లే రహదారిలో సామిల్లు వద్ద అలాగే కట్టమూరు జె.తిమ్మాపురం ప్రధాన రహదారిలో స్థానిక పెద్ద చెరువు సమీపంలో ఉన్న మలుపులు కారణంగా పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు మలుపులు ఉన్న రహదారిలో వేగాన్ని నియంత్రించే విధంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ముద్రగడకు మద్దతుగా కాపుల బైక్ ర్యాలీ

సామర్లకోట : కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం మద్దతుగా సామర్లకోట కాపు నాయకులు, కార్యకర్తలు ఆదివారం బైక్ ర్యాలీని కిర్లంపూడి వరకు నిర్వహించారు. కాపు యువజన సేవా సమితి నాయకులు దవులూరి సుబ్బారావు, పాగా సురేష్‌కుమార్, ఆకుల పెదబాబు, డోలంకి భద్రరావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ వడ్లమూరు, దివిలి మీదుగా కిర్లపూడికి తరలి వెళ్లింది. ఈ ర్యాలీలో కాపు యువజన సేవాసమితి నాయకులు నక్కా జానకి రామయ్య, వద్రే రవి, ఎమ్.చంటిబాబు, అడబాల వీరభద్రరావు, తలారి దొరబాబు, పేర్నీడి వెంకట్రాయుడు, పేర్నీడి సత్యనారాయణ, ముమ్మిడి లక్ష్మణరావు, సేపేని సురేష్, గాది దొరబాబు, అత్తిలి రఘుబాబు పాల్గొన్నారు.



సామర్లకోటలో ర్యాలీ నిర్వహిస్తున్న కాపులు

పెద్దాపురం రానున్నఅగ్రీ గోల్డు చైతన్య యాత్ర

పెద్దాపురం: అగ్రీ గోల్డు భరోసా చైతన్య యాత్ర ఈ నెల 22న పెద్దాపురం చేరుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అగ్రిగోల్డు బాధితులకు భరోసా ఇచ్చేందుకు భరోసా యాత్ర శ్రీకాకుళం జిల్లాలో ఈ నెల 16వతేదీన ప్రారంభమైన విషయం విదితమే. ఈనెల 22వతేదీన యాత్ర పెద్దాపురం వస్తున్నట్టు అగ్రీ గోల్డు బ్రాంచి కష్టమర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సైతాల శ్రీనివాస్, మరిచర్ల సింహాచలం(చంటి) తెలియజేశారు. ఆదివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అగ్రీ గోల్డు మూత పడిన దగ్గర నుంచి ఇప్పటి వరకు బాధితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యం వలన రాష్ట్రం మొత్తం మీద 170 మంది చనిపోయినట్టు తెలిపారు. బాధితులకు న్యాయం చేయడానికి తమ సంఘం పోరాడుతున్నదని తెలిపారు. తమ సంఘం పోరాట ఫలితాలు, ప్రభుత్వ చర్యలను వారు బాధితులకు తెలిపారు. 22వతేదీన మంగళవారం మధ్యాహ్నం యాత్ర ఇక్కడి మున్సిపల్ సెంటర్‌లో చేరుకున్న అనంతరం సభ జరుగుతుందని తెలిపారు. బాధితులందరూ హాజరుకావాలని పేర్కొన్నారు. వచ్చే నెల 17వతేదీతో అనంతపురంలో ఈ యాత్ర ముగుస్తుందని తెలిపారు.

చిన్నారులకు ఆధార్ తీసుకోవాలి



సామర్లకోట: అయిదేళ్లలోపు చిన్నారులకు వెంటనే ఆధార్ కార్డులు తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమశాఖ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల సీడీపీవోలను ఆదేశించారు. ఈ మేరకు అందిన ఆదేశాలు ప్రకారం కామన్ సర్వీసెస్ సెంటర్ల ద్వారా ఈ ఆధార్ కార్డులను జారీ చేసేలా చర్యలు తీసుకొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆధార్‌కార్డు ప్రక్రియకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. సెప్టెంబర్ 30 లోగా 23 ఐసీడీఎస్ ప్రాజక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో అయిదేళ్ల లోపు పిల్లలకు ఆధార్‌కార్డులు తీసే ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఈ ఆధార్‌కార్డుల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలకు అర్హత నిర్ణయించనున్నందున ప్రతీ చిన్నారికి ఆధార్ తీయించుకొనేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కమిషనర్ అందించిన ఆ ఉత్తర్వులలో ఐసీ డీఎస్ ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు.



కేంద్ర ప్రభుత్వ జాతీయ అవార్డు అందుకొంటున్న రిలయన్స్ డైరెక్టర్

రిలయన్స్ సంస్థకు జాతీయ భద్రతా అవార్డు

సామర్లకోట: రిలయన్స్ విద్యుదుత్పత్తి సంస్థ సాసన్ పవర్ ఉన్నత భద్రతా ప్రమాణాలు పాటించినందుకు 2013-14, 2014-15 సంవత్సరాలకు కేంద్ర ప్రభుత్వ జాతీయ భద్రతా అవార్డు అందుకొంది. కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాధ్ కోవింద్ చేతుల మీదుగా రిలయన్స్ పవర్ హోల్ టైమ్ డైరెక్టర్ ఎన్.వేణుగోపాలరావు ప్రతిష్టాకరమైన ఈ అవార్డును అందుకొన్నారు. కార్యక్రమంలో కేంద్ర కార్మిక మంత్రి బండారు దత్తాత్రేయ, రిలయన్స్ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన సంస్కృత భాషా దినోత్సవం

పెద్దాపురం:స్థానిక తాళ్లూరి వారి సత్రంలో ఆదివారం సాంస్కృతిక భాషా దినోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు సంస్కృత శ్లోకాలలో పోటీలు నిర్వహించారు. సభలో దర్భా వేంకటేశ్వర శర్మ మాట్లాడుతూ సంస్కృత భాషా ఔనత్యాన్ని కొనియాడారు. సంస్కృత భాషను నేర్చుకుంటే వాక్శుద్ధి పెరుగుతుంది అన్నారు. సంస్కృత భాష తెలిసినట్లయితే, ఏ భాషనైనా అర్థం చేసుకోవచ్చని అన్నారు. పోటీలలోని విజేతలైన (జూనియర్స్) డి.శివ, ఎన్.కనకమహాలక్ష్మి, సీహెచ్ సూర్యకళ ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. పి.లలితకు ప్రత్యేక బహుమతి లభించింది. సీనియర్స్ విభాగంలో పోకనాటి తనూజ, బి.అపర్ణ, నీలం వీరబాబులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు లభించాయి. న్యాయ నిర్ణేతలుగా గొట్టుముక్కల వెంకట నరసింహాశాస్త్రి, వర్ధిపర్తి రామకృష్ణ, శ్రీవత్స వ్యవహరించారు. ఈ సందర్భంగా శాస్త్రి, శ్రీవత్స, గిడుగు చలపతిలను జోస్యుల కృష్ణబాబు, విటివి ఆచారి, డాక్టర్ తాళ్లూరి సత్యనారాయణ సన్మానించారు. సంస్కృత భారత సంస్థ తరపున నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.



సంస్కృత పోటీలలో విజేతలైన విద్యార్థినులు

నేటి నుంచి ప్రభుత్వ

పాఠశాలలో రేడియో పాఠాలు

సామర్లకోట: రేడియో పాఠాలు ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను మరింత చైతన్యవంతం చేసేందుకు సోమవారం నుంచి విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని సన్నాహాలు నిర్వహించారు. సామర్లకోట విద్యావనరుల కేంద్రానికి అందిన ఆదేశాల మేరకు 2014 విద్యా సంవత్సరం నుంచి విందాం ..నేర్చుకుందాం పేరుతో అమలు చేస్తోన్న రేడియో పాఠాలు మంచి ఫలితాలను ఇవ్వడంతో తిరిగి ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు విద్యాశాఖ, సర్వశిక్షాభియాన్, ఆకాశవాణి సంయుక్తంగా కార్యచరణ ప్రారంభించనున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభమై నలభై రోజులు కావడంతో తిరిగి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రత్యేక షెడ్యూలు నిర్ణయించారు. ఒకటి నుంచి అయిదవ తరగతి వరకు విద్యార్థులకు రేడియో పాఠాలు ప్రారంభించే సమయాలను ప్రకటించారు. రేడియో పాఠాలు ఆటపాటలతో ఎంతో ఆహ్లాదకరంగా సాగుతాయి. ముఖ్యంగా వారంలో నాలుగు రోజులు ప్రసారమయ్యే రేడియో పాఠాలలో నీతి కథలు, తెలగు ఆంగ్ల పాఠాలు ఆయా తరగతులకు కేటాయించిన సమయాల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు రేడియోల ద్వారా వినిపించనున్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు కంటే రేడియో పాఠాలనే ఆసక్తికరంగా విద్యార్థులు ఆలకించడంతో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రేడియో పాఠాలు కోసం సన్నాహాలు చేస్తున్నారు.



● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఆనందో బ్రహ్మ
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	ఆనందోబ్రహ్మ
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

నిత్యం గోదారే..

- పల్లిపాలెంలో నివాసాల చుట్టూ కాల్వనీరు
- ఏళ్లతరబడి తీరని సమస్య
- పరిష్కారం చూపాలంటూ నివాసితుల ఆవేదన



నివాసాల చుట్టూ చేరిన కాల్వనీరు

పి.గన్నవరం రూరల్: లంక గ్రామాల్లో యేడాదికొక్కసారి వరదల సమయంలో గోదావరి వస్తుంది. కానీ పి.గన్నవరం మండలం వాడ్రేవుపల్లి శివారు పల్లిపాలెంలో పంటకాల్వనీరు ఇళ్లచుట్టూ చేరి నిత్యం గోదావరిని తలపిస్తోంది. చాకలిపాలెం పాఠశాల వెనుక ఉన్న పల్లిపాలెంలో నివాసాల వెంబడి ఉన్న పంటకాల్వ ద్వారా ఇళ్లవద్దకు సాగునీరు ప్రవహిస్తోంది. కాల్వనీరు పోటెత్తినపుడు, వర్షం కురిసినపుడు ఇదే పరిస్థితి నెలకొంటుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క వేసవికాలం తప్ప మిగతా ఏ సీజన్‌లోనైనా తిప్పలు తప్పవని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తమ ప్రాంతం కనీసం రహదారి, డ్రైనేజీ సౌకర్యానికి కూడా నోచుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం నీటిలో నుంచే వెళ్లాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. ఏళ్ల తరబడి ఇదే సమస్య ఉన్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వారు వాపోతున్నారు. పంటకాల్వ శివారు ప్రాంతంలో డ్రెయిన్ లేకపోవడం, ప్రధాన పంటకాల్వ వద్ద సరైన గేట్లు లేకపోవడం తదితర సమస్యల వల్ల ఏళ్ల తరబడి ఈ సమస్యకు పరిష్కారం చూపడం లేదు. ప్రధాన పంటకాల్వనుంచి నీరు పోటెత్తినపుడు, పంటపొలాలకు నీరు ఎక్కువైనపుడు రైతులు నీటికి అడ్డుకట్ట వేయడంతో ఆ నీరు ఇళ్ల వద్దకు వస్తుందని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పల్లిపాలెం రహదారి, డ్రెయిన్ సౌకర్యంతోపాటు కాల్వనుంచి వచ్చే మిగులు జలాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. ఇదే విషయమై ఇరిగేషన్ ఏఈ వై.కిషోర్‌బాబును వివరణ కోరగా గతంలో సరుకులు ఏర్పాటుచేశామని, అయినా నీరు ఆగడం లేదని, శాశ్వత పరిష్కారానికి ఆధునికీకరణ నిధుల్లో రూ.4లక్షలు మంజూరయ్యాయని, అయితే ప్రధాన పంటకాల్వ వద్ద రహదారి విషయమై పనుల్లో జాప్యం జరుగుతోందని, రాబోయే వేసవిలో పనులు పూర్తిచేస్తామని ఆయన తెలిపారు.

రోగాల బారిన పడుతున్నాం



కాల్వనీరు, వర్షపునీరు చుట్టూ నిల్వ ఉండడంతోపాటు స్థానికంగా ఉన్న డ్రెయిన్ నుంచి వ్యర్థాలు కూడా ఈ నీటిలో కలుస్తున్నాయి. అదే నీటిలో రాకపోకలు సాగించడం, నివాసాల చుట్టూ నీరు నిలిచి ఉండడం వల్ల అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా పట్టించుకున్న నాథుడే లేడు.

-దుర్గ, స్థానికురాలు

ఏళ్ల తరబడి ఇదే సమస్య



మా గ్రామంలో ఏళ్ల తరబడి ఇదే సమస్య ఉత్పన్నమవుతోంది. కాల్వ, వర్షపునీరు ఇళ్ల చుట్టూ చేరి ఇబ్బందులు పడుతున్నాం. సరైన రహదారి లేక అవస్థలు పడుతున్నాం. మా సమస్యకు పరిష్కారం చూపాలి.

-కె.శ్రీను, స్థానికుడు

రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషి

భారత తొలి ప్రధాని జయంతి వేడుకలు

అంబాజీపేట: నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా అంబాజీపేట బస్ స్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాంకేతిక రంగంలో విప్లవాత్మక మైన మార్పులు తెచ్చిన భారత తొలి ప్రధాని రాజీవ్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాచవరపు శివన్నారాయణ, ఎం.మోహనరావు, యు.నాగబాబు, వీరిన గోపాలం, మహ్మద్ ఇస్మాయిల్, ఆదుర్తి నారాయణమూర్తి, గంటి గాంధీ, నేలపూడి వెంకట్రావులు పాల్గొన్నారు.

మామిడికుదురు: రాజీవ్‌గాంధీ జయంతిని మామిడికుదురులోని బస్టాండ్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానిగా ఆయన దేశాభివృద్ధికి ఎంతో కృషిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు బొరుసు నరసింహమూర్తి అప్పన రామకృష్ణ, వేగి పండు, గెడ్డం వెంకటేశ్వరరావు, కటకంశెట్టి కృష్ణప్రసాద్, వేగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మామిడికుదురులో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రతిభావంతులకు ప్రోత్సాహకాల పంపిణీ

మామిడికుదురు: 2016-17 సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన ఎస్సీఎస్టీ విద్యార్థులకు ప్రతిభా పురస్కార ప్రధాన కార్యక్రమం మామిడికుదురులోని ఎస్సీ సామాజిక భవనంలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారు. పదో తరగతిలో ఉత్తమ గ్రేడుపాయింట్లు సాధించిన విద్యార్థులకు పలువురు దాతలందించిన ప్రతిభా పురస్కారాలతోపాటు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ప్రతిఒక్కరూ విద్యలో రాణించాలని కోరారు. ఎస్సీఎస్టీల అభ్యున్నతికి సంక్షేమసంఘం చేస్తున్న కృషిని కొనియాడారు. విద్యను ప్రోత్సహిస్తూ ప్రతిభాపురస్కారం అందజేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోట రామారావుకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంధం సూర్యనారాయణ, ఎంఈవోలు వీవీవీ సత్యనారాయణ, కోన హెలీనా, రిటైర్డు ఎంఈవో నీతిపూడి చంద్రరావు, ప్రధానోపాధ్యాయులు మోకా ప్రకాష్, మోకా వెంకన్నబాబు, సంఘసభ్యులు పెయ్యల వీరభద్రరావు, బయ్యా మోహనరావు, భూపతి మనోహరరాజు, నందిక వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మామిడికుదురులో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందిస్తున్న దృశ్యం

అనుమతివ్వకుంటే ఉద్యమం ఉధృతం

ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా పి.గన్నవరం, అంబాజీపేట మండలాల్లో కాపుల నిరసనలు



పి.గన్నవరంలో నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాపులు



అంబాజీపేటలో నిరసన తెలుపుతున్న కాపులు

పి.గన్నవరం రూరల్: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా పి.గన్నవరం మండల కాపు జేఏసీ పిలుపుతో బోడపాటివారిపాలెం కాపుయువత ఆధ్వర్యంలో ఆదివారం భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. బోడపాటివారిపాలెం నుంచి ప్రారంభమైన ర్యాలీ యర్రంశెట్టివారిపాలెం, బెల్లంపూడి, నరేంద్రపురం, పోతవరం, ముంగండ మీదుగా పి.గన్నవరం త్రిరోడ్‌సెంటర్‌కు చేరుకుంది. బోడపాటివారిపాలెం పాటు వివిధ గ్రామాల కాపు యువకులు బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం పి.గన్నవరం త్రిరోడ్‌సెంటర్‌లో నల్లజెండాలతో నిరసన తెలిపి రాస్తారోకో నిర్వహించారు. ముద్రగడకు మద్దతుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాపు జేఏసీ కన్వీనర్ కొమ్మూరి మల్లిబాబు, జేఏసీ నాయకులు యడ్లపల్లి ఏసుబాబు, సాధనాల శ్రీనివాస్, పడాల సతీష్, చిన్నిమిల్లి కొండయ్య, నల్లా రెడ్డినాయుడు, యడ్ల ఏసు, యడ్లపల్లి రాము, ఉలిశెట్టి బాబి, అప్పన సురేష్‌నాయుడు, పేరాబత్తుల లక్ష్మీనారాయణ, తాటికాయల వెంకటేష్, బోడపాటి తాతాజీ, నల్లా సతీష్, మెడిమెట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ముద్రగడ పద్మనాభం చేపట్టే పాదయాత్రకు అనుమతి ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని పలువురు కాపు నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాపు ఉద్యమ నేత ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా అంబాజీపేటలో సెంటర్‌లో కంచాలు వాయిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాదయాత్రకు అనేక ఆంక్షలను పెట్టి అడ్డుకోవడం దారుణమన్నారు. పాదయాత్రకు వెళ్లే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పత్తి దత్తుడు, మైపాల తాతాజీ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, అరిగెల సూరిబాబు, వంగా రామకృష్ణ, యర్రా వెంకటేశ్వరరావు, బందారు శ్రీను, అప్పన శ్రీను, చిక్కం ఏసు, బందారు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	రైల్వే ఆంటీ
వెంకటేశ్వర	ఆనందో బ్రహ్మ
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

సిద్ధివినాయకుని ఆలయంలో
ఏలూరు రేంజ్ డీఐజీ పూజలు



సిద్ధివినాయకుని సన్నిధిలో పూజలు చేస్తున్న డీఐజీ రామకృష్ణ

అయినవిల్లి: అయినవిల్లి సిద్ధివినాయకుని ఆలయంలో ఏలూరు రేంజ్ డీఐజీ వీఎస్ రామకృష్ణ పూజలు నిర్వహించారు. ఆదివారం ఆయన కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ మర్యాదలతో ఆయనకు పండితులు స్వాగతం పలికారు. ప్రధానార్చకులు సురేష్ వేదాశీర్వచనం చేసి శేషవస్త్రంతో సత్కరించారు. సిద్ధివినాయకుని చిత్రపటాన్ని బహూకరించారు. ముక్తేశ్వరంలో ముక్తికాంత క్షణముక్తేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఆలయచైర్మన్ కుడుపూడి బుజ్జి ఆధ్వర్యంలో ప్రధానార్చకులు అయినవిల్లి సత్తిబాబు, అల్లవరపు సుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు. కార్యక్రమంలో అమలాపురం, రామచంద్రపురం డీఎస్పీలు ప్రసన్నకుమార్, ఎన్‌బీఎం మురళీకృష్ణ, అమలాపురం రూరల్ సీఐ జి.దేవకుమార్, ఎస్ఐ జానీబాషా పాల్గొన్నారు.



టీడీపీ హాయాంలోనే నగరాభివృద్ధి

సిటీ ఎమ్మెల్యే వనమాడి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడసిటీ: అధికారాన్ని అడ్డం పెట్టుకుని స్వార్థ ప్రయోజనాలు పనంగాపెట్టి సొంత ఆస్తులు పెంచుకునేందుకు కాంగ్రెస్‌పార్టీ హాయాంలో పనిచేసిన ఎమ్మెల్యేలు అయిన ముత్తా గోపాలకృష్ణ, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిలు భూకబ్జాకోరలని సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు. ఆదివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా తొలిసారి నెగ్గినప్పుడు ముత్తా గోపాలకృష్ణ దేవాదాయ ధర్మాదాయశాఖకు చెందిన భూమిలో బూన్ స్కూల్ నిర్మించుకున్నారన్నారు. రెండోసారి నెగ్గినప్పుడు ప్ర భుత్వ భూమిలో సొంతంగా హోటల్‌ను నిర్మించుకున్నారన్నారు. మూడవ దఫాగా ఎస్.అచ్యుతాపురంలో ప్రభుత్వ భూమిలో గెస్ట్‌హౌస్‌లు నిర్మించుకున్నారన్నారు. నాల్గవసారి రైల్వే, పోర్టు భూములను ట్యాం పరింగ్ చేసి స్వయంగా తన కుమారుని పేరే రిజిష్టర్ చేయించుకున్న ఘనత ముత్తాకు దక్కుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యేగా ఉన్న ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి గొడారిగుంటలో మున్సిపల్ స్థలాలను ఆక్రమించి సొంత ఆస్తులను పెంచుకున్నారని వనమాడి విమర్శించారు. చివరకు పిండాల సత్రాన్ని కబ్జాకు యత్నించారన్నారు. బ్యాంక్‌పేటలో మున్సిపల్ స్థలాన్ని భూ కబ్జా చేసిన ఘనత వారికే దక్కుతుందన్నారు.

కాకినాడ నగరాభివృద్ధి టీడీపీ హాయంలోనే జరిగిందన్నారు. డంపింగ్‌యార్డు సమస్యను పరిష్కరిస్తూ పెద్దాపురంలో పది ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. పందుల సమస్య పరిష్కారం కోసం తూరంగిలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. ట్రాపిక్ ఇబ్బందులు నియంత్రణకోసం రహదారులు వెడల్పుచేసి భవిష్యత్‌లో ట్రాఫిక్ నుంచి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉప్పుటేరుపై మూ డవ వంతెన నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఏటి మొగకు రెండవ రహదారిని ఏర్పాటుచేశామన్నారు. రైతుబజార్‌కు, ఆర్టీసీడిపోకు కొండయ్యపాలెం నుంచి వచ్చేందుకు వీలుగా రైల్వేస్టేషన్ నుంచి రైతుబజార్‌కు రహదారి నిర్మాణాన్ని చేపట్టామన్నారు. రూ.100 కోట్లతో డ్రైన్లు నిర్మించనున్నామన్నారు. కాకినాడ నగరంలో అన్ని డివిజన్లలో టీడీపీ విజయం సాధిస్తుందన్నారు. టీడీపీ అభ్యర్థులకు రెబల్స్‌గా బరిలో ఉన్నవారు వైదొలగాలని లేకపోతే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కాకినాడ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ నృసింహదేవర వెంకటవిశ్వనాధం, జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎండీ తాజుద్దీన్, టీడీపీ జిల్లా నాయకులు పెంకే శ్రీనుబాబా తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్లుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాం

● రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరింట్ల



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

కాకినాడసిటీ: విభజన అనంతరం ఆర్థికలోటుతో ఏర్పడిన రాష్ట్రాన్ని అభివృద్ధే లక్ష్యంగా మూడేళ్లుగా ప్రగతిపధాన సీఎం చంద్రబాబు నడిపిస్తూ ప్రభుత్వాన్ని పనిచేసేలా చేస్తున్నారని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్యచౌదరి అన్నారు. హేతుబద్ధంగా విభజన చేసి రాష్ట్రాన్ని పదేళ్లుగా కాంగ్రెస్ నాయకులు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. ఆదివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి శుక్రవారం జగన్ జైలుకు వెళ్లి సంతకాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని, పోలవరం నిర్మాణంలో ప్రగతి సమీక్షను ప్రతి సోమవారం తన పర్యటనద్వారా సీఎం చంద్రబా బు సోమవరాన్ని పోలవరంగా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ అభ్యర్థుల ను గెలిపించాలని ఓట్లు అడిగే హక్కు తెలుగుదేశానికే ఉందన్నారు. ఎన్‌ఎఫ్‌సీఎల్, జీఎఫ్‌సీఎల్, శక్తిగ్యాస్ ఇతర పరిశ్రమలను ఇక్కడ ఏర్పా టుచేసిన ఘనత టీడీపీదేనన్నారు. భవిష్యత్‌లో కాకినాడ నగరానికి అంతర్జాతీయ ఖ్యాతి వచ్చే అవకాశముందన్నారు. అందులో భాగంగానే పోర్టుసిటీగా ఉన్న కాకినాడ సీఎం చంద్రబాబు స్మార్ట్‌సిటీగా తీసుకువచ్చారన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నా రు. రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ అభివృద్ధికి అరాచకాలకు మధ్య జరుగుతున్న పోటీలో ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. టీడీపీ నాయకులు మందాల గంగసూర్యనారాయణ, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కటకంశెట్టి వెంకట సత్యప్రభాకర్ (బాబీ), మాజీ అధ్యక్షుడు బోళ్ల వెంకటకృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుంది

● డిప్యూటీ సీఎం రాజప్ప

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ విజయంతో సాధిస్తుందని డిప్యూటీ సీఎం చినరాజప్ప తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని మూడవ డివిజన్‌లో మూడుగుళ్ల సెంటర్‌వద్ద ఏర్పాటు చేసిన టీడీపీ కార్యాలయాన్ని డిప్యూటీ సీఎం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ నగరంలో ఇప్పటివరకూ చేసిన అభివృద్ధి టీడీపీ విజయానికి కారణమవుతుందని తెలిపారు. అనంతరం గుడా చైర్మన్ గన్ని కృష్ణ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ ప్రజలు మంచి ఆదరణ చూపుతున్నారని కాకినాడ కార్పొరేషన్ టీడీపీ కైవశం చేసుకుంటుందన్నారు. అనంతరం మూడవ డివిజన్‌లోని మూడుగుళ్ల సెంటర్, సురేష్‌నగర్ ప్రాంతాల్లో డిప్యూటీ సీఎం రాజప్ప, రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, గుడా చైర్మన్ గన్ని కృష్ణ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, 3వ డివిజన్ అభ్యర్థిని గుత్తుల అచ్చియమ్మతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ సత్యవతి చలపతి, టీడీపీ నాయకులు రాయుడు అనిల్, ఏటుకూరి నాగమణి, రెడ్డిమణేశ్వరరావు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



3వ డివిజన్‌లో మూడుగుళ్ల సెంటర్‌లో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం చినరాజప్ప

ఒక్క అవకాశం కల్పించండి

● సీపీఐ జిల్లా కార్యదర్శి టి.మదు

భానుగుడి: కార్పొరేటర్లుగా తమ పార్టీకి చెందిన అభ్యర్థులకు ఒక్క అవకాశం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు ప్రజలను కోరారు. 8,9డివిజన్లలో పోటీ చేస్తున్న సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయన ఆదివారం ఆయా డివిజన్లలో ప్రచారం చేశారు. ఓటు హక్కు చాలా పవిత్రమైనదని దానిని దుర్వినియోగం చేయవద్దని కోరారు. ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థులనే గెలిపించాలన్నారు. ఈ ప్రచారంలో నాయకులు తోకల ప్రసాద్, నక్కా కిషోర్, జుత్తుక కుమార్, ఏసుపాదం, సీహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం చినరాజప్ప

10వ డివిజన్‌లో మంత్రి ప్రత్తిపాటి ప్రచారం



ఎన్నికల బ్రోచర్లను ఓటర్లకు అందజేస్తున్న టీడీపీ నాయకులు

కాకినాడసిటీ: 10వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి మోసా దానమ్మకు మద్దతుగా ప్రచారంలో ఎన్నికల ఇన్‌చార్జ్, పౌరసరఫరాలశాఖా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొన్నారు. టీడీపీ అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. మత్స్యకార సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామన్నారు. బ్యాన్ పిరియడ్‌లో మత్స్యకారులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని అందజేస్తున్నామన్నారు. సామాజిక సేవా దృక్పథంతో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మోసా పేతూరు, తాజుద్దీన్, నృసింహదేవర వెంకట విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో టీడీపీదే విజయం

● 40వ డివిజన్‌లో మంత్రి మాణిక్యాలరావు



పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన టెంట్‌లో కూర్చుని సమాలోచనలు చేస్తున్న నాయకులు

గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీదే విజయమని దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు అన్నారు. 40వ డివిజన్ టీడీపీ అభ్యర్థి సుంకర శివప్రసన్నకు మీ ఓటు వేసి గెలిపించాలని 40వ డివిజన్‌లో ఆదివారం పర్యటించారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా మంత్రి మాణిక్యాలరావుతోపాటు అర్బన్ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, విశాఖరూరల్ ఎమ్మెల్యే విష్ణుకుమార్, రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, 40వ వార్డు ఇన్‌చార్జ్ నక్కా ఆనందబాబులు, రామారావుపేట వీధుల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు.

4వ డివిజన్‌లో మంత్రుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి మాణిక్యాలరావు

భానుగుడి: స్థానిక 4వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి తోట నాగలక్ష్మికి మద్దతుగా రాష్ట్ర హోంశాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్ప, దేవాదాయశాఖా మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, కాకినాడ ఎంపీ తోట నరసింహం, రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, విశాఖ రూరల్ ఎమ్మెల్యే పెనుమత్స విష్ణుకుమార్‌రాజు, గుడా చైర్మన్ గన్ని కృష్ణ తదితరులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌నగర్ వాటర్ ట్యాంకు సమీపంలోగల వీధిలో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ నగరంలో ఏ డివిజన్‌లో పర్యటించినా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. ప్రజా స్పందనతో అభ్యర్థులు నూతన ఉత్తేజం పొందుతున్నారన్నారు. కాకినాడ నగరంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. టీడీపీ, బీజేపీ హాయాంలోనే నగరాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

ఆంధ్రజ్యోతి
10
ప్రత్తిపాడు
సోమవారం 21/ 8/ 2017
ప్రత్తిపాడు । ఏలేశ్వరం । శంఖవరం । రౌతులపూడి

ప్రమాదభరితంగా మలుపులు



రౌతులపూడి: మండల గ్రామాలకు వెళ్లే పలు రహదారి మలుపులు ప్రమాదంగా మారాయి. గిడజాం, బలరామపురం, ఏజెన్సీ గ్రామాలకు వెళ్లే పలు రహదారి మలుపులు ప్రమాదాలకు చిరునామాగా మారాయి. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడంతో వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

● మినీ ఇంటర్వ్యూ



శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం

ఎం.అశోక్, ప్రత్తిపాడు ఎస్‌ఐ

● శాంతిభద్రతల విషయంలో తీసుకునే చర్యలేమిటి?
మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చి పనిచేస్తున్నాం.

● జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు తీసుకునే చర్యలేమిటి?
హైవే వెంబడి ప్రమాదాలు జరిగే ప్రదేశాల వద్ద తారు పీపాలు ఏర్పాటుచేసి వాహనాలు నెమ్మదిగా వెళ్లేందుకు చర్యలు. వాహనదారులు సీటుబెల్టు, హెల్మెట్ వినియోగించేలా అవగాహన కల్పిస్తునానం.

● ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలేమిటి ?
పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే ఆటోల నుంచి వారిని దింపేసి తిరిగి ఆర్టీసీ బస్సుల్లో తరలిస్తున్నాం. ఆటోడ్రైవర్లు రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండకపోతే కేసులు నమోదు చేపడుతున్నాం.

● దొంగతనాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
స్టేషన్ పరిధిలో నైట్‌బీట్‌ల నిర్వహణ, పెట్రోలింగ్ తనిఖీలు చేస్తున్నాం.

● అల్లూరి సెంటర్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలేమిటి?
ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. సాయంకాలం సమయంలో పోలీస్ కానిస్టేబుల్‌తో పర్యవేక్షిస్తున్నాం.



ప్రత్తిపాడులో ముద్రగడకు మద్దతుగా ధర్మవరం కాపుల ఆందోళన



కత్తిపూడిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపునేతలు



రౌతులపూడిలో గిడజాం చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాపు నాయకులు

ముద్రగడకు మద్దతుగా కొనసాగుతున్న ఆందోళన

ప్రత్తిపాడు: ముద్రగడకు మద్దతుగా కాపు నాయకులు ఆదివారం కూడా ఆందోళన చేపట్టారు. ధర్మవరం జేఏసీ నాయకులు జువ్వల చినబాబు, సానా నూకరాజునాయుడు, చక్కపల్లి సత్తిబాబు, బొల్లు సీతారామరాజు, ఆధ్వర్యంలో కాపు యువత, కార్యకర్తలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ధర్మవరం నుంచి ర్యాలీగా కిర్లంపూడి వెళ్లి ముద్రగడకు సంఘీభావం తెలిపారు. రహదారిపై బైఠాయించి ముద్రగడకు మద్దతుగా ఆందోళన జరిపారు. ఈ ఆందోళనలో జువ్వల సత్యనారాయణ, సిద్దా విజయబాబు, చల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం

శంఖవరం: కాపులకు రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం సాగిస్తామని కాపునేతలు గౌతు సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం కత్తిపూడి కోర్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. పాదయాత్రకు అనుమతి ఇవ్వకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గౌతు అర్జిబాబు, గౌతు గోవిందరాజులు, రావూరి వెంకటేశ్వరరావు, గౌతు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పాదయాత్రను ఎన్ని రోజులు అడ్డుకుంటారని జేఏసీ మండల నాయకులు కూరగాయల వెంకటరమణ ప్రశ్నించారు. గిడజాం గ్రామంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కొంతమంది కాపు నాయకులు పదవుల కోసం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వనిమి కూటయ్య, దాసరి దొంగయ్య, అల్లాడ రాజు, యర్రా నాగరాజు, బండారు దొంగబాబు, యర్రా గోవిందు తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద చిన్నారులకు పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్న బ్యాంకు అధికారులు

సామాజిక సేవకు తోడ్పడాలి

ప్రత్తిపాడు: సామాజిక సేవకు ప్రతీ ఒక్కరూ చేయూతనందించి తోడ్పడాలని ప్రత్తిపాడు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి అధికారి కెవి నాయుడు కోరారు. ఆత్మీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేద విద్యార్థులకు పోషకాహార కిట్లు పంపిణీ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్రాంచి అధికారి నాయుడు మాట్లాడుతూ ఆత్మీయత సేవా సంస్థ నిరుపేద విద్యార్థులు నిస్సహాయులుగా ఉన్న మహిళలు, పలు కుటుంబాలకు సామాజిక దృక్పదంతో సేవ చేయడం అభినందనీయమన్నారు. ప్రతీ ఒక్కరూ సేవ చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆత్మీయత సేవా సంస్థ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ధర్నాలకోట ఓంనమశ్శివాయ, సలాది కృష్ణ, ఆత్మీయత సేవా సంస్థ సభ్యులు బేరి రాంబాబు, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

పోతులూరు రహదారి అధ్వానం

ప్రత్తిపాడు: మండలంలోని పోతులూరు రహదారి అధ్వానంగా తయారైంది. 16వ నెంబరు జాతీయరహదారి వన్నెపూడి సెంటర్ నుంచి మొదలుకుని కొడవలి, పోతులూరు, వాకపల్లి మీదుగా శాంతిఆశ్రమం జంక్షన్‌కు ఈ రహదారి కలుస్తుంది. పదికిలోమీటర్లు పైబడి ఉండే ఈరహదారి పదిహేనేళ్లుగా మరమ్మతులు జరగకపోవడంతో శిథిలమైంది. అడుగుకో మడుగు మాదిరిగా పెద్దపెద్ద గోతులతో వాహనాలు నడిపేందుకు వీల్లేకుండా తయారైంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలు తరచూ మరమ్మతులకు గురై మొరాయిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు వంటివి ఈ మార్గంలో గోతుల్లోపడి ప్రమాదాల బారిన పడుతున్నాయి. గొల్లప్రోలు, ప్రత్తిపాడు మండలాల్లోని 15 గ్రామాలకు పైబడి అందుబాటులో ఉండే ఈ మార్గాన్ని అధికారులు, పాలకులు దృష్టిసారించి అభివృద్ధి పరచాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.



● ప్రత్తిపాడు



రాజీవ్‌గాంధీ సేవలు మరుపురానివి

ప్రత్తిపాడు: దివంగత రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలు మరుపురానివని కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు ధర్నాలకోట శ్రీను అన్నారు. రాజీవ్ గాంధీ 73వ జయంతిని ఆదివారం ఆ పార్టీ మండల నాయకులు నిర్వహించారు. అంబేద్కర్ కళామందిరం సెంటర్ వద్ద రాజీవ్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో దాసరి సత్తిబాబు, ఇల్లంకి వీరబాబు, కడుగుల చంటి, శెట్టిబత్తుల అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	**లై**
జయశ్రీ	**నేనే రాజు నేనే మంత్రి**

కత్తిపూడి:

సత్యనారాయణ	**లై**

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	**గురు**

నీరుగారిన ప్రభుత్వ లక్ష్యం...

నెల్లిపూడిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి

శంఖవరం: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. కొన్నిచోట్ల లబ్ధిదారుడు నిర్మించుకోలేకపోవడంతో ఆ బాధ్యతను గుత్తేదార్లకు అప్పగించే వెసలుబాటును ప్రభుత్వం కల్పించింది. ఒక్కో మరుగుదొడ్డికి ప్రభుత్వం రూ.15వేల నిధులు మంజూరు చేయగా గుత్తేదారుడు చేతివాటం చూపించి లబ్ధిదారుని దగ్గర అదనపు సొమ్మును వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో 277 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు కాగా 250 కి పైగా గుత్తేదార్లు నిర్మించారు. వాటి నిర్మాణానికి నిధులు సరిపోవడం లేదంటూ గుత్తేదారు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై విచారణ జరిపించి అదనంగా తీసుకున్న సొమ్మును ఇప్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

డబ్బులిస్తేనే నిర్మాణం చేస్తామన్నారు

బెండుకుర్తి విజయలక్ష్మి



తనకు వ్యక్తిగత మరుగుదొడ్డి మంజూరైందని సమాచారం వచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన సొమ్ము సరిపోదని రూ.4 వేలు ఇస్తేనే నిర్మాణం చేస్తామని గుత్తేదారుడు తెలిపాడు. దీంతో చేసేదేమీ లేక అప్పుచేసి గుత్తేదారుడికి డబ్బు చెల్లించాను.

మరుగుదొడ్డిలోకి వర్షపునీరు చేరుతోంది

గోపన కామేశ్వరి



ప్రభుత్వం మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్డిని గుత్తేదారుడి ద్వారా నిర్మించుకున్నాము. నిధులు సరిపోవని రూ.3వేలు అదనంగా సొమ్ము తీసుకున్నారు. నిర్మించి నెల కాకముందే వర్షపునీరు కారుతుండటంతో ఉపయోగించడానికి ఇబ్బందులు పడుతున్నాము.

దీనిపై పిర్యాదు అందలేదు

ఎంపీడీవో మల్లపురెడ్డి శ్రీను



నెల్లిపూడిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకి గుత్తేదారుడు అదనపు సొమ్ము వసూలు చేసినట్లు ఫిర్యాదు అందలేదు. ప్రభుత్వం అందిస్తున్న రూ.15వేలతోనే ఏ గుత్తేదారుడైనా నిర్మాణాలు సాగించాల్సి ఉంటుంది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు చేపడతాం.

పేదలకు దుస్తుల పంపిణీ

ఏలేశ్వరం: శ్రీజ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సీఈవో ఐఎస్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ కార్యదర్శి సత్యలక్ష్మీప్రసన్న అధ్యక్షతన లింగవరం కాలనీలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్‌పర్సన్ చేతుల మీదుగా 200 మంది పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ ఏడాది సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టుశిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించామని లక్ష్మీప్రసన్న వెల్లడించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు దాడిశెట్టి వీరబాబు, కె.త్రిమూర్తులు, బస్సా లక్ష్మి, టీడీపీ నేత కొప్పాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు నేటి నుంచి టెలీకాన్ఫరెన్స్

పిఠాపురం: నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై ఉపాధ్యాయులకు సోమవారం నుంచి ఎమ్మార్సీల్లో టెలీకాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్వశిక్షాభియాన్ అకడమిక్ మోనటరింగ్ అధికారి చామంతి నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థులకు అభ్యసన పరీక్ష ఫలితాలను ఈ సర్వే ద్వారా పరిశీలిస్తారన్నారు. కొందరికి 21న, మిగిలిన వారికి 22న కాన్ఫరెన్సు జరుగుతుందన్నారు. 23న ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, సోషల్, సైన్స్ సబ్జెక్టులపై ఉంటుందన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

ముద్రగడకు సంఘీభావంగా కాపుల నిరసన



పిఠాపురం పట్టణం గాలిగంగాలమ్మ గుడి వీధిలో కంచాలు కొడుతూ నిరసన తెలుపుతున్న కాపులు



ముద్రగడను కలిసి సంఘీభావం తెలుపుతున్న చేబ్రోలు కాపు మహిళలు

పిఠాపురం: కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేస్తున్న పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ పిఠాపురం పట్టణంలో కాపు నాయకులు ఆదివారం ఆందోళన కొనసాగించారు. గాలిగంగాలమ్మగుడి యాత్ ఆధ్వర్యంలో కాపులు కంచాలు కొడుతూ నిరసన తెలిపారు. పాదయాత్ర చేయనివ్వకుండా ముద్రగడను అడ్డుకోవడం దారుణమన్నారు. కాపులను బీసీల్లో చేర్చాలని, పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని నినాదాలు చేశారు. ఆందోళనలో నాయకులు బాలిపల్లి రాంబాబు, రెడ్డెం రమేష్, రాజు, బాలిపల్లి అనిల్, మురాలశెట్టి విజయ్, బండే అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలు రూరల్‌లో..

కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర చేపట్టిన మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంను గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన కాపు మహిళలు ఆదివారం కలిసి తమ సంఘీభావం ప్రకటించారు. ముద్రగడ వెంట తాము నడుస్తామని తెలిపారు. ముద్రగడ పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని వారు నిరసించారు. మహిళలతో పాటు కాపు నాయకులు ఓరుగంటి గోపాల కృష్ణ, కర్రి గవర్రాజు, ఓరుగంటి చక్రధరుడు, కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాదవల్లభుడికి సహస్ర చామంతి పూజ



శ్రీపాదశ్రీవల్లభుడికి సర్వపుష్ప అలంకారం

పిఠాపురం: పట్టణంలోని శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో సహస్ర చామంతి పూజ ఆదివారం వైభవంగా జరిగింది. శ్రీపాదశ్రీవల్లభ జయంతి సప్తాహ మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు మహాగణపతి పూజ, కలశస్థాపన, మహాన్యాసపూర్వక శత రుద్రాభిషేకం, సర్వపుష్ప పూజ, సహస్ర నామార్చన, వేదపారాయణ, రుత్విక్కులచే దత్త మూలమంత్ర అనుష్ఠానము, గురుచరిత్ర పారాయణ, శ్రీపాద శ్రీవల్లభ చరితామృత పారాయణం జరిగాయి. సద్గురు సజ్జనగడ రామస్వామి ఆధ్వర్యంలో వేదోక్తవిధి అనుసరించి కార్యక్రమాలు నిర్వహించగా ఏర్పాట్లను శ్రీపాదవల్లభ మహాసంస్థానం, సేవాసంఘ్ అధ్యక్షులు రెడ్డెం బాబులు, చక్కా చలపతిరావు తదితరులు పర్యవేక్షించారు.

గుర్రపుడెక్క తొలగింపు

పిఠాపురం రూరల్: మండలంలోని నరసింగపురం వెళ్లే మార్గంలో ఉన్న ఏలేరు కాలువలోని గుర్రపుడెక్క తొలగింపును ఆదివారం చేపట్టారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికతో పొలాలకు ఏలేరునీరు చేరేందుకు ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో డెక్కను తొలగించారు. శివారు ప్రాంతాలకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.



నరసింగపురం కాలువలో గుర్రపుడెక్క తొలగిస్తున్న దృశ్యం

లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయాలి



వీఆర్ఎల్ ప్యాబ్రిక్స్ అధినేత సత్యనారాయణను సత్కరిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

కొత్తపల్లి: లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత సేవలందించేందుకు చర్యలు చేపట్టాలని లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఎంజేఎఫ్ లింగమల్లు కృష్ణమూర్తి అన్నారు. ఉప్పాడ కొత్తపల్లి లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. స్థానిక వీవీఎస్ విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన ఈ సమావేశంలో కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి సభ్యుడు సమాజానికి సేవలందించడానికి కృషిచేయాలన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్‌గా ద్వివం ఉమామహేశ్వరరావు, కార్యదర్శిగా కొప్పుల వెంకటేశ్వరరావు, కోశాధికారిగా లొల్ల వీరవెంకట సత్యనారాయణలతో ఎంజేఎఫ్ కృష్ణమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సమావేశంలో పాస్ట్‌ప్రెసిడెంట్లు కొప్పుల మధుసూదనరావు, చోడిశెట్టి చినబాబు,లొల్ల బాబూరావు, చందనాల రమణాజీ, వడిశెట్టి సత్యనారాయణ రెడ్డి, మెంబర్ షిప్ చైర్మన్ అనిశెట్టి కృష్ణారెడ్డిపాల్గొన్నారు. అమెరికాలో ఇటీవల జరిగిన డెలిగేట్స్ సమావేశానికి హాజరైన వీఆర్ఎల్ ప్యాబ్రిక్స్ ప్రతినిధి లొల్లవీరవెంకట సత్యనారాయణను లయన్స్ క్లబ్ సభ్యులు సత్కరించారు.

అంధకారంలో చెందుర్తి



ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు నిర్వహిస్తున్న సిబ్బంది

గొల్లప్రోలు రూరల్: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామం అంధకారంలో చిక్కుకుంది. చెందుర్తి కాలనీ, నగరపేట తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం నుంచి ఆదివారం సాయంత్రం వరకూ విద్యుత్ సరఫరా లేక వినియోగదారులు తీవ్రఇబ్బందులకు గురయ్యారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు నిర్వహించినా ఫలితం లేకపోయిందని వారు తెలిపారు. తరచూ రిపేర్ కారణంగా ఇదే ఇబ్బంది ఎదురవుతోందని చెప్పారు. సాయంత్రం వరకు సరఫరా పునురుద్ధరించలేదని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్పు చేసి ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు.

హైవేలపై ఉన్న హోటల్స్‌లో తనిఖీలు

తునిరూరల్: మండలంలో 18 కిలోమీటర్లు మేర విస్తరించి ఉన్న జాతీయరహదారిపై నిర్వహిస్తున్న భోజన హోటల్స్, దాబాలలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో రూరల్ ఎస్.ఐ సుధాకర్ తనిఖీలు నిర్వహించారు. ఎర్రకోనేరు సమీపంలో ఒక హోటల్‌లో తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. రాత్రి వేళల్లో నిర్ణీతకాలంలో విక్రయాలు ముగించుకుని హోటల్స్‌ను మూసివేయాలన్నారు. వాహనాల పార్కింగ్‌లకు వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

32వ డివిజన్‌లో టీడీపీ ప్రచారం

కాకినాడ సిటీ: 32వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి రిక్కాలక్ష్మి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. జామా మసీదులో ప్రార్థనలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్, డీసీఎంఎస్ చైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి టీడీపీ సీనియర్ నేత జహిరుద్దీన్ జిలానీ నగర మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎంఏ సయీద్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. మైనార్టీ సంక్షేమానికి టీడీపీ చర్యలు చేపట్టిందని కేవీ సత్యనారాయణరెడ్డి అన్నారు. మసీదుల అభివృద్ధికి ఎమ్మెల్యే వనమాడి నిధులు కేటాయించడంలో భాగంగా ఈ మసీదుకు రూ.20లక్షలు కేటాయించారన్నారు. రిక్కా లక్ష్మి కౌన్సిలర్గా టీడీపీలో ఉంటూ స్థానిక సమస్యలను పరిష్కారానికి కృషి చేసిందని ఆమెను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు కోరారు.

గ్రామాల్లో హిందూ ధర్మపరిరక్షణ యాత్ర



పిఠాపురం వేణుగోపాలస్వామి ఆలయంలో జరిగిన వీహెచ్‌పీ సమావేశం

పిఠాపురం: గ్రామాల్లో హిందూ ధర్మ పరిరక్షణకు కార్యక్రమాలు నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ సమావేశం నిర్ణయించింది. పిఠాపురం పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో శ్రీ పీఠం పరిపూర్ణానంద సరస్వతి ఆశీస్సులతో హిందూ ధర్మాలపై ప్రచారం, గీతావాణి ప్రసంగాలు, ప్రవచనాలు ఉంటాయని వీహెచ్‌పీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు వీహెచ్‌పీ పూర్తి సహకారం అందజేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పిఠాపురం ప్రఖండ నాయకులు మోహనరావు, పత్రి రామకృష్ణ, కుమార్, ఆర్.బాబూరావు, యార్లగడ్డ అక్కిరాజు, డి.రాజబాబు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అల్పపీడన ప్రభావంతో తీరం అప్రమత్తం



ఉప్పాడ తీరంలో ఎగసిపడుతున్న సముద్రకెరటాలు

ఉప్పాడ(కొత్తపల్లి): నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి అల్పపీడనంగా మారడంతో ఉప్పాడ తీరంలో మత్స్యకారులు అప్రమత్తమయ్యారు. ఉప్పాడ నుంచి కోనపాపపేట తీరం వరకు ఉన్న గ్రామాల్లో మత్స్యకారులు ఆదివారం స్వచ్ఛందంగా వేట విరమించారు. ఉప్పాడ, మాయాపట్నం తదితర గ్రామాల మత్స్యకారులు రామన్నపాలెం ఉప్పుటేరు వద్ద కు తమ బోట్లు, వేట పరికరాలను తరలించారు.

'వైద్యసహాయంలో బీఎమ్‌పీలది కీలకపాత్ర'

పిఠాపురం: ఎక్కడైనా ప్రమాదం జరిగిన సమయంలో తక్షణం వైద్యసహాయం అందించడంలో బీఎమ్‌పీలది కీలకపాత్ర అని వక్తలు తెలిపారు. పిఠాపురం పట్టణంలోని సూర్యరాయ గ్రంథాలయంలో ఆదివారం జరిగిన ఏపీ బేసిక్ మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ సమావేశంలో గుండె వ్యాధుల నిపుణుడు డాక్టర్ యాళ్ల కృష్ణ శ్రీనివాస్, పలమనాలజిస్ట్ డాక్టర్ శ్రీదుర్గలు ముఖ్యఅతిథులుగా పాల్గొని పలు సూచనలు చేశారు. సమావేశంలో పిఠాపురం కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆదిరెడ్డి రామకృష్ణ, జీవీ రమణ, ఉపాధ్యక్షుడు సుగుణకుమారి, సంయుక్త కార్యదర్శులు గంగాధర శ్రీనివాస్, ప్రభాకరరావు, కోశాధికారి టి.శికారి, కార్యవర్గ సభ్యులు అల్లా చంటి, ముసలారావు, హరిబాబు, శ్రీరాములు, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పిఠాపురంలో జరిగిన బేసిక్ మెడికల్ ప్రాక్టిషనర్ల సమావేశం

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్యా	నేనేరాజు నేనేమంత్రి

22,23న లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

కె.గంగవరం: ఈనెల 22,23 తేదీల్లో బీసీ, ఎస్సీ, కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరకాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జీ ఎంపీడీవో గిడ్ల భీమారావు తెలిపారు. 22న ఆంధ్రాబ్యాంకు పామర్రు, టేకి, కార్పొరేషన్ బ్యాంకు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు కె.గంగవరం బ్రాంచులలో ఇంటర్వ్యూలు చేయనున్నట్లు చెప్పారు. కూళ్ళ, పామర్రు, అముజూరు, యండగండి, అముజూరు, పాణింగపల్లి, సత్యవాడ, తామరపల్లి, గంగవరం గ్రామాల అభ్యర్థులు తమ పరిధిలోని బ్యాంకులకు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు, బ్యాంకు ఖాతా పుస్తకాలతో హాజరు కావాలన్నారు.

రామానుజన్ జాతీయస్థాయి గణిత పోటీలు


బ్రోచర్‌ను విడుదల చేస్తున్న అకాడమీ అధ్యక్షుడు కేవీవి

రామచంద్రపురం: రామానుజన్ గణిత అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి గణిత పోటీలను సెప్టెంబర్ 3వ తేదీన ప్రిలిమనరీ, నవంబర్ 5వ తేదీన ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు అకాడమీ వ్యవస్థాపకాధ్యక్షుడు కేవీవి సత్యనారాయణ, కార్యదర్శి ఎం.నాగార్జున తెలిపారు. ఆదివారం వారు ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈగణిత పోటీలకు 4వ తరగతి నుంచి ఎంఎస్సీ వరకూ చదువుకున్న విద్యార్థులు అర్హులని, వారికి పలు స్థాయిల్లో పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పలు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 26వ తేదీలోగా పరీక్షలు రాసే విద్యార్థుల వివరాలను అందజేయాలన్నారు. ఇతర వివరాలకు అకాడమీని సంప్రదించాలన్నారు. ఈపరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను స్థానిక గణితశాస్త్ర గ్రంథాలయంలో అందుబాటులో ఉంచామని, విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో అకాడమీ సభ్యులు ముమ్మిడి సత్యనారాయణ, ఉప్పలపాటి మాచిరాజు, అడపా సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 59వ వేదశాస్త్ర పరిషత్


పరిషత్‌లో మాట్లాడుతున్న విద్వాంసుడు గుళ్ళపల్లి సీతారామచంద్ర,


వేదాన్ని చదువుతున్న పండితులు

రామచంద్రపురం: స్థానిక ముచ్చుమిల్లి రోడ్డులోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఘనంగా 59వ వేదశాస్త్ర పరిషత్ ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన పరిషత్‌కు జిల్లా వ్యాప్తంగా ఉన్న వేదశాస్త్ర విద్వాంసులు విచ్చేసి వేదశాస్త్ర పరిషత్ ఆవశ్యకతను వివరించారు. ఈసభలో ఉత్తరాంధ్ర వేద విద్యాట్రస్టు ముఖ్యపరీక్షాధికారి, రాజమహేంద్రవరం దత్తాత్రేయ వేద విద్యాగురుకుల వ్యవస్థాపకుడు గుళ్ళపల్లి సీతారామచంద్ర అధ్యక్షతన వేద ప్రవచన వేదార్థ శాస్త్ర ప్రసంగాలు జరిగాయి. కార్యక్రమంలో వేదపండితులు విశ్వనాథ గోపాలకృష్ణశాస్త్రి, చిర్రావుల శ్రీరామశర్మలు వేదిక నలంకరించి వేదోక్త ఆశీర్వచనలు అందించారు. వేదశాస్త్ర పరిషత్ గొప్పతనాన్ని వివరించారు. పలువురు పండితులు వేదాన్ని చదివారు. అనంతరం పరిషత్ అధ్యక్షుడు బుద్ధవరపు సుబ్బారావు, ఉపాధ్యక్షుడు ఆరాద్ధి సుధాకరరావు, కార్యదర్శి కొండూరి రామసుబ్రహ్మణ్యశర్మ, కోశాధికారి ఆరాద్ధి శ్రీధర్, సభ్యులు వేదపండితులు చీమలకొండ వీరావధాని, కొండూరి శ్రీను, ఇంద్రగంటి సూర్యనారాయణ, పైడిమర్రి సుబ్రహ్మణ్యం, ఇంద్రగంటి విశ్వనాథంల, చెరుకుపల్లి గణేష్‌శర్మల ఆధ్వర్యంలో సుమారు వందమంది పండితులకు ఆర్థిక సహాయం అందించి సత్కరించారు. తొలుత అగస్త్యేశ్వరస్వామివారి ఆలయంలో హోమం నిర్వ హించి ఆలయ ప్రవేశము చేశారు. ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పారా లీగల్ వలంటీర్లకు శిక్షణ

అమలాపురంటౌన్: మండల లీగల్ సెల్ అథారిటీ ఛైర్మన్, అమలాపురం రెండవ అదనపు జిల్లా జడ్జి బీఎస్‌వీ హిమబిందు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు పారా లీగల్ వలంటీర్ల శిక్షణ కార్యక్రమం స్థానిక కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. శని, ఆదివారం జరిగిన శిక్షణలో ప్రోగ్రాం ఛైర్మన్ బీఎస్‌వీ హిమబిందుతో పాటు సీనియర్ సివిల్ జడ్జి వై.నాగరాజు, మెజిస్ట్రేట్ ఎం.పవన్‌కుమార్, ఆర్డీవో జి.గణేష్‌కుమార్ అవగాహన కల్పించారు. లోక్‌అదాలత్ సభ్యులు కాట్రు సత్య చంద్రమోహన్, వీకేఎస్ భాస్కరశాస్త్రి, నక్కా వెంకట్రాజు, సీనియర్ న్యాయవాదులు మట్టపర్తి మురళీకృష్ణ, వీరా నాగేశ్వరరావు, పీవీ రమణమూర్తి, కముజు వీరవెంకటశ్రీనివాసరావు, ఎం.అచ్యుతానందరావులు అనేక చట్టాలపై అవగాహన కల్పించారు.

నృత్య కళాకారులు ఐక్యంగా ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు


సమావేశంలో పాల్గొన్న కళాకారులు

రామచంద్రపురం: జిల్లాలోని నృత్య కళాకారులంతా ఐక్యతతో హక్కులను సాధించుకోవడంతో పాటు ఆపదలో ఉన్న తోటి కళాకారులను ఆదుకోవాలని కళాకారుల ఐక్యసభ పిలుపునిచ్చింది. ఆదివారం స్థానిక బాష్యం స్కూల్‌లో నృత్య కళాకారుల ఐక్యసభ జరిగింది. పట్టణ నృత్య కళాకారుడు తుల సీరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈసభలో జిల్లాస్థాయిలో అసోసియేషన్‌ను త్వరలో ఏర్పాటుచేసుకోవాలని ఇందుకు ఈనెల 27న కాకినాడలో మరో సమావేశాన్ని నిర్వహించేందుకు నిర్ణయించారు. సమావేశంలో కాకినాడకు చెందిన లక్ష్మణ్, ప్రసాద్, రాజమహేంద్రవరానికి చెందిన ఈశ్వర్, యానంకు చెందిన మల్లాడి రాజు ఇంకా జిల్లాలోని పలు ప్రాంతాలనుంచి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుధ్య పనులు


కోటిపల్లిలో డ్రైనేజ పనులు పర్యవేక్షిస్తున్న భీమారావు

కె.గంగవరం: కోటిపల్లిలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. గ్రామంలోని మురుగు డ్రైన్లలో పూడిక తీత పనులు వేగంగా చేస్తున్నారు. కాలువలో పూడిక తీసి ట్రాక్టర్ల ద్వారా గ్రామం బయటకు తరలిస్తున్నారు. సర్పంచ్ కర్రి నాగవేణిచిట్టిబాబు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో గిడ్ల భీమారావు పర్యవేక్షించారు. గ్రామ కార్యదర్శి ఆర్.మోహన్ దగ్గరుండి పనులు చేయించారు.

దొరబాబుకు పదవిపై హర్షం

అల్లవరం: నంగవరం గ్రామానికి చెందిన న్యాయవాది, బహుజన సమాజ్‌పార్టీ నాయకుడు యాళ్ల దొరబాబును బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పట్టపు రవి ప్రకటించడంతో పార్టీ జిల్లా కన్వీనర్ జిత్తుగ సత్యనారాయణ, పెచ్చెట్టి రామకృష్ణ, మెండి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.

వైభవంగా లక్షపత్రి పూజ


లక్ష పత్రి పూజను నిర్వహిస్తున్న పండితులు

రామచంద్రపురం: స్థానిక అగస్త్యేశ్వరస్వామివారి ఆలయంలో వైభవంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. ఆదివారం ఆలయంలో స్వామివారికి లక్షపత్రి పూజ, లక్ష కుంకుమార్చన విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేదపండితుడు చీమలకొండ వీరావధాని ఇంకా పలువురు పండితులు ఈపూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మాసశివరాత్రి కమిటీ ఆధ్వర్యంలో 60ఏళ్లుగా క్రమం తప్పకుండా మాసశివరాత్రి పూజలు నిర్వహిస్తున్నామని, ఈపూజాదికాలలో భక్తులు పాల్గొనాలని కమిటీ ప్రతినిధి బీఎస్ రామారావు కోరారు. ఈపూజల్లో కొండేపూడి జోగన్న, మాసశివరాత్రి కమిటీ సభ్యులు, పలువురు భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు


రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కాజులూరు: మండలంలోని ఆర్యవటంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు కోళ్లతూము సెంటర్ వద్ద రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కదలి రాంపండు, మైనార్టీసెల్ నాయకులు షాజహాన్, వనుం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పాదయాత్రల్లో పాల్గొనవద్దు

అమలాపురం టౌన్: పట్టణంలో సెక్షన్ 30 పోలీస్‌యాక్ట్ అమలులో ఉన్నందున విద్యార్థులెవ్వరూ ఎటువంటి అనుమతులు లేని పాదయాత్రల్లో పాల్గొనవద్దని పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సెక్షన్ 30 అమలులో ఉన్నందున సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించేందుకు పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవలసిఉంటుందన్నారు. అనుమతిలేని పాదయాత్రల్లో విద్యార్థులు పాల్గొని బంగారు భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని హితవుపలికారు. పాఠశాల, కళాశాల యాజమాన్యాలు కూడా పరిస్థితులను వివరించాలని కోరారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం:	
అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	---
సూర్య స్క్రీన్-1	నేనే రాజు నేనే మంత్రి
సూర్య స్క్రీన్-2	ఫిదా
ద్రాక్షారామ:	
శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సూర్య	లై

ఘనంగా ఏకాదశ రుద్రాభిషేకం

సీతానగరం: మాసశివరాత్రి సందర్భంగా సీతానగరంలోని ఉమా రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో ఆలయ పురోహితులు శ్యామలరావు, కొడమంచిలి రాంబాబుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమపూజ నిర్వహించారు. అనంతరం సామూహిక లలితా సహస్రనామపారాయణం నిర్వహించారు.


స్వామివారిని అలంకరించిన దృశ్యం

బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోరుకొండ: బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం పలు రకాల సంక్షేమ కార్యక్రమాలను అందిస్తుందని శ్రీలక్ష్మీనరసింహ గాయత్రి బ్రాహ్మణ సమాఖ్య మండల శాఖ అధ్యక్షుడు మర్ల వెంకటగంగాధర సీతారామశాస్త్రి తెలిపారు. కష్యప పథకం పునఃప్రారంభమైందన్నారు. ఈఅవకాశాన్ని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఫొటో, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్‌కార్డు, బ్యాంక్‌ఖాతా, భర్త మృతి చెందిన ధ్రువీకరణ పత్రం, వికలాంగత్వ ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి వాటి నకళ్లను జతపరిచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరూ బ్రాహ్మణ సమాఖ్య మండల శాఖ కార్యాలయంలో సంప్రదించాల్సిందిగా సమాఖ్య అధ్యక్షుడు సీతారామశాస్త్రి సూచించారు.

'మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలి'

జగ్గంపేట: దళితుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవా లని దళిత ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షుడు మురారి రవికుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో నిర్వహిం చిన కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక దళితుడని మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. భారతదేశంలోనే అత్యధిక దళితులు ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నతమైన పదవుల్లో అధికారులుగా ఉన్నారన్నారు. టీడీపీ నాయకులు దళితులకు అండగా ఉన్నామని చెపుతూ వాళ్ల నాయకులతో కలిసి దళితులపై అవమానర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. తక్షణం మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పులి ప్రసాద్, నూకతట్టు వెంకటరమణ, కాకర శేషారావు, కాకర శ్రీనివాస్, వైసీపీ నాయకులు అడబాల పెదబాబు, కృపావరం, దున్నా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రత్తిపాడు: మండలంలోని మురారి జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన అడ్డు దుర్గారావు తలకు తీవ్ర గాయమైనట్టు స్థానికులు తెలిపారు. అడ్డు దుర్గారావు జాతీయరహదారి మీదుగా సైకిల్‌పై వెళుతుండగా రాజమహేంద్రవరం నుంచి జగ్గంపేట బైక్‌పై వస్తున్న బలివాడ కిరణ్ మహేష్ సైకిల్‌పై వెళుతున్న దుర్గారావును ఢీకొట్టాడు. దుర్గారావు తీవ్రంగా గాయపడగా కిరణ్‌మహేష్‌కు గాయాలయ్యాయి.

● సినిమా గైడ్

సీతానగరం:
గీతా బాలాజీ : నక్షత్రం
రామదుర్గ : పటేల్ సార్
కోరుకొండ:
రామకృష్ణ : నేనే రాజు నేనే మంత్రి, జయ జానకీ నాయక

పునా(ఆ)దిలోనే నిలిచిపోయిన

మార్కెట్ యార్డు నిర్మాణం

గగ్గోలుపెడుతున్న వ్యాపారులు - పట్టించుకోని అధికారులు


రాజానగరం: మండల కేంద్రమైన రాజానగరం సంత మార్కెట్ లో రూ.5 లక్షలతో నిర్మించ తలపెట్టిన మార్కెట్ యార్డు నిర్మాణ పనులు ఆదిలోనే నిలిచిపోయాయి. పునాదుల్లో నిలిచిపోయిన నిర్మాణ పనులు గురించి పట్టించుకునే నాథుడు లేకపోతున్నాడని వ్యాపారులు, గ్రామస్థులు వాపోతున్నారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగరం ఆర్టీసీ బస్టాండ్ వెనుకప్రాంతంలో ఉన్న కూరగాయలు మార్కెట్‌లో ఐదేళ్ల కిందట మార్కెట్ భవన నిర్మాణ పనులు చేపట్టారు. పునాది మాత్రమే వేసిన కాంట్రాక్టర్ అర్థాంతరంగా పనులు నిలిపివేశాడు. నిర్మాణ పనులు నిలిచిపోయి ఐదేళ్లు గడిచినా అధికారులు సైతం నోరు మెదపకపోవడం ఆశ్చర్యకరం. ఇందుకు అప్పటి పంచాయతీ అధికారులు, కాంట్రాక్టర్ తప్పిదమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. సంత మార్కెట్‌లో ఐదేళ్ల కిందట మార్కెట్ యార్డు నిర్మాణం కోసం రూ.5 లక్షలు నాబార్డు నిధులు మంజూరయ్యాయి. ఇందుకుగాను పంచాయతీ రూ.50 వేలు కంట్రిబ్యూషన్ కూడా చెల్లించింది. ఈమొత్తం రూ.5.5లక్షలతో మార్కెట్ యార్డును నిర్మించేందుకు అప్పటి పంచాయతీ పాలకులు హడావిడిగా కొబ్బరికాయలు కొట్టి చేతులు దులుపుకున్నారు.

అసలేం జరిగిందంటే...

నిబంధనల ప్రకారం 20మీటర్లు పొడవు, 4మీటర్లు వెడల్పు కొలతలతో కూడిన మార్కెట్ యార్డును నిర్మించాల్సి ఉంది. అయితే సంబంధిత కాంట్రాక్టర్, పాలకులు, అధికారులు కుమ్మక్కై దీనిని నిబంధనలకు విరుద్ధంగా 20మీటర్లు పొడవును 16మీటర్లకే కుందించి గుట్టుచప్పుడు కాకుండా నిర్మాణ పనులు ప్రారంభించారు. పనులు చేపట్టి మూడేళ్లు గడిచినా ఇంకా పునాదిలోనే దర్శనమిస్తోంది. మార్కెట్ యార్డు భవన నిర్మాణ కొలతల్లో వ్యత్యాసం రావడంతో నాబార్డు జీఎం అభ్యంతరం వ్యక్తం చేసినట్లుగా పంచాయతీ అధికారులు చెప్పారు.


ఊచల స్తంభాలతో దర్శనమిస్తున్న మార్కెట్ యార్డు పునాది


మట్టి వినాయక బొమ్మలు తయారుచేస్తున్న విద్యార్థులు


తయారైన మట్టి వినాయక బొమ్మలు

శ్రీప్రకాష్ విద్యార్థులచే మట్టి వినాయక ప్రతిమల తయారీ

దివాన్‌చెరువు: వినాయక చవితిని పురస్కరించుకుని దివాన్‌చెరువు గ్రామంలోని శ్రీప్రకాష్ విద్యా నికేతన్ విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తయారుచేయడంలో నిమగ్నమయ్యారు. మట్టితో తయారుచేసిన గణపయ్య బొమ్మలను పంపిణీ చేసి వాటిని పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ప్రజలను కోరేందుకు విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఏఎస్ఎన్ మూర్తి ఆదివారం మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఇప్పటి వరకు 800మట్టి వినాయక ప్రతిమలను తయారుచేశారన్నారు. ఐదేళ్లుగా శ్రీప్రకాష్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోందని చెప్పారు. ఈ బొమ్మలను అధికార్లకు, ప్రజలకు, హితులకు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లి దండ్రులకు ఈ బొజ్జ గణపయ్య ప్రతిమలను విద్యార్థులు పంపిణీ చేస్తారన్నారు.

రోడ్లు ఊడ్చి నిరసన తెలిపిన కాపులు

జగ్గంపేట/కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మ నాభ నికి మద్దతుగా ఆదివారం జగ్గంపేటలో కాపులు ఆందోళన చేశారు. కాపు జేఏసీ నేత తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట సెంటర్‌లో రోడ్డును చీపుర్లతో ఊడుస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో గండం పెద్దకాపు, కురుమళ్ల నాగేశ్వరరావు, మాదారపు వీరబాబు, నీలం శ్రీను, కర్రి గంగాధర్, మండపాక అప్పన్నదొర, పొనగంటి కామరాజు తదితరులు పాల్గొన్నారు.



రేపు జానపద విజ్ఞాన దినోత్సవం

దివాన్‌చెరువు: నన్నయ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ జానపద విజ్ఞాన దినోత్సవాన్ని ఈనెల 22న ఘనంగా నిర్వహించనున్నట్టు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ సహాయాచార్యులు, అంతర్జాతీయ జానపద విజ్ఞాన దినోత్సవం కన్వీనర్ డాక్టర్ తరపట్ల సత్యనారాయణ తెలిపారు. స్థానిక విలేఖర్లతో ఆదివారం ఆయన మాట్లాడారు. ఆగస్టు 22న రాజరాజ నరేంద్రుని పట్టాభిషేక దినోత్సవంగా కూడా భావిస్తారని చెప్పారు. నన్నయ తెలుగుశాఖ, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ముద్ర ముత్యాలనాయుడు సభను ప్రారంభిస్తారని తెలిపారు. సభ అనంతరం వీరనాట్యం, డప్పు, గరగ నృత్యం కళా ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన దాదాపు 30మంది కళాకారులకు ఈసందర్భంగా సన్మానించడం జరుగుతుందని తెలిపారు. అయిదేళ్లగా నన్నయ విశ్వవిద్యాలయంలో జానపద విజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా జరుపనున్నామని చెప్పారు. జానపద సాహిత్యానికి నేదునూరి గంగాధరం విశేష సేవలు అందించారని, వారి సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ జానపద విజ్ఞాన దినోత్సవ వేదికకు నేదునూరి వేదికగా నామకరణం చేసినట్టు సత్యనారాయణ తెలిపారు.

సూర్యనారాయణమూర్తికి ప్రత్యేక పూజలు

కోరుకొండ: పవిత్ర శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో సూర్యనారాయణమూర్తికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. స్థానిక దేవుని కోనేటి వద్ద గల సూర్యనారాయణమూర్తి దేవాలయంలో స్వామివారికి పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం ఆలయ ప్రధానార్చకులు ఇరగవరపు రఘురామ్ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, సహస్రతులసీదళ అర్చనలు, అమ్మవారికి సహస్రకుంకుమార్చన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ఆలయ ముఖమండపంలో విష్ణుసహస్రనామ పారాయణం, సూర్యాష్టకం, లలితాసహస్రనామం, గోవిందనామం, పారాయణ జరిగింది. అనంతరం సేవాకాలం, తీర్థ ప్రసాదగోష్ఠి నిర్వహించారు. ఈకార్యక్రమంలో కోరుకొండ ఎంపీపీ బుద్దా నూకరత్నం, వైఎస్ఆర్సీపీ మాదినీడి లక్ష్మణరావు, జెడ్పీటీసీ మళ్లా వెంకటరత్నం మళ్లా అప్పలనరసారావు, కోరుకొండ సర్పంచ్ కటకం అన్నపూర్ణ, కాపవరం సర్పంచ్ తెలగంశెట్టి వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వ్యాను, బస్సును ఢీకొన్న కారు

కోరుకొండ: కోరుకొండ మండలం బూరుగుపూడి గేటు సమీపంలో ఒక కారు ఆర్టీసీ బస్సును, వ్యానును ఢీకొట్టింది. కోరుకొండ నుంచి రాజమహేంద్రవరం వైపు అతివేగంగా వెళ్తున్న మారుతీకారు ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును, వ్యాన్‌ను ఢీకొట్టింది. తొలుత వ్యాన్ పక్క భాగాన్ని ఢీకొట్టడంతో వ్యాన్ రహదారి పక్కకు వెళ్లిపోయింది. ఇదే సమయంలో వ్యాన్ వెనుక వైపునుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ముందు భాగాన్ని కారు బలంగా ఢీకొట్టడంతో కారు ముందుభాగం తునాతునకలైంది. ఈసంఘటనలో కారు డ్రైవర్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. ప్రధాన రహదారిపై ఈ ప్రమాదం జరగటంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. కారు అతివేగంగా వెళ్లడం వల్లే అదుపుతప్పి ఈ ప్రమాదానికి కారణం అయిందని స్థానికులు తెలిపారు.

క్రీడా విజేతలకు బహుమతుల ప్రదానం

గండేపల్లి: మండలంలోని మల్లేపల్లి, కొత్తూరులో ఈ నెల 19,20 తేదీల్లో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ కాకినాడ ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. పది టీమ్‌లు పాల్గొనగా ఫైనల్‌లో కబడ్డీలో సుబ్బయ్యమ్మపేట టీమ్, వాలీబాల్‌లో మల్లేపల్లి టీమ్ గెలుపొందింది. ఈ ఇరుజట్లకు నెహ్రూ యువ కేంద్ర వలంటీర్ గొల్లవిల్లి సత్తిబాబు బహుమతులు అందించారు. ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తుందని సత్తిబాబు అన్నారు.

కంబాలపార్కులో వినాయక చవితి రాట ముహూర్తం

గోదావరి సిటీ: స్థానిక కంబాలచెరువు పార్కు లోపల ఉన్న వరసిద్ధి వినాయక ఆలయం వద్ద వినాయక చవితి సందర్భంగా ఆదివారం ఉదయం అర్చకులు శ్రీనివాస్ పూజా కార్యక్రమాలు నిర్వహించి రాట ముహూర్త మహోత్సవం జరిపారు. కార్యక్రమానికి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు బండారు మధుసూదనరావు, వాకర్స్ మాజీ అధ్యక్షుడు తోట గోవిందరాజు, గండుబోయిన అచ్చుతం దంపతులు, కేవీస్ ప్రకాశరావు, వి.రమేష్, గోపు అప్పారావు, సాంబమూర్తి, బసవ రాజు, గణేష్, జేకే సుబ్బారావు, శివ, శ్రీను పాల్గొన్నారు.

అమ్మ ఆరోగ్యానికి 5 సేవలు

సద్వినియోగం చేసుకుంటే ఎంతో మేలు

కోరుకొండ: వైద్యరంగంలో సరికొత్త ఆవిష్కరణలు వస్తున్నా ఇప్పటికీ మాతా శిశు మరణాలు జరుగుతుండటం సోచనీయం. వీటిని నివారించేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పలు చర్యలు చేపట్టాయి. వీటిలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులను ప్రోత్సహిస్తున్నాయి. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నాయి. వైద్యఆరోగ్యశాఖ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాయి. దీంతోపాటు పలు ప్రోత్సాహకాలు ప్రవేశపెట్టాయి. నియోజకవర్గంలోని కోరుకొండ, దోసకాయలపల్లి, కోటికేశవరం, రాజనగరం, పాలచర్ల, సీతానగరం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ద్వారా అవసరమైన సేవలను అందిస్తున్నాయి.

జననీ సురక్ష యోజన

జననీ సురక్ష యోజన పథకం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం అయ్యే వారికి ప్రభుత్వం రూ.వెయ్యి ప్రోత్సాహం అందిస్తోంది. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ మొత్తాన్ని రూ.6వేలకు పెంచారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి వచ్చే వారికి వారితోపాటువచ్చే సహాయకులకు ఉచితభోజన వసతి ఏర్పాటుచేశారు. ప్రసవమైన తర్వాత ఇంటికి వెళ్లే మహిళలకు ఎన్టీఆర్ బేబీ కిట్టు ఉచితంగా అందిస్తున్నారు.

తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పురుడు పోసుకుని ఇంటికి చేరేందుకు బాలింతలు గతంలో అనేక అవస్థలు పడేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. గత సంవత్సరం ప్రవేశపెట్టిన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ క్లస్టర్ పరిధిలో ఒక వాహనాన్ని అందుబాటులో ఉంచారు. దానిలో ఉచితంగా తల్లీబిడ్డ, సహాయకులు ఇంటికి వెళ్లవచ్చు.

వైద్యసేవలపై ఆశ

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఉండే ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో పనిచేసే సిబ్బందితోపాటు ఆశాకార్యకర్తలు కూడా తోడుగా ఉంటంతో పేదలకు వైద్య సేవలు మరింత చేరువయ్యాయి. ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో ఇద్దరూ లేక ముగ్గురు ఆశా కార్యకర్తలు ఉంటున్నారు. వీరివద్ద అత్యవసర మందులు కూడా ఉంటున్నాయి. సాధారణ వ్యాధులకు వీరు మందులు ఇస్తున్నారు. గర్భిణులను ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు తీసుకువస్తున్నారు. దీంతో ఇటీవల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యపెరిగింది.

నెలలా ఉచిత పరీక్షలు

మాతా శిశు మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వం ప్రతినెలా 9వ తేదీన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో మాతృత్వ సురక్ష యోజన పథకంద్వారా అవసరమైన వైద్యసేవలు అందిస్తున్నారు. గర్భం దాల్చి న నాటినుంచి ప్రసవం అయ్యే వరకు వైద్యఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉం టూ వారికి అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్‌ద్వారా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ప్రతినెలా పరీక్ష నివేదికలను ఉన్నతాధికారులు పరిశీలించేలా అంతర్జాలంలో పొందుపరుస్తున్నారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా హైరిస్కు కేసులను గుర్తించి జిల్లా ఆస్పత్రులకు పంపిస్తున్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 80కిపైగా హైరిస్కు కేసులను గుర్తించారు.

ప్రతిరోజూ పౌష్టికాహారం

నియోజకవర్గంలో గల 6 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో 300లకు పైగా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటి పరిధిలో గర్భిణులు, బాలింతలు, 3నెలల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నారు. త్వరలోనే అన్న అమృత హస్తం పథకం ద్వారా మరింతగా పోషకాహారం పెంచనున్నారు. ప్రస్తుతం ఈ కేంద్రాల ద్వారా 500లకు పైగా గర్భిణులు పోషకాహారం అందుకుంటున్నారు. 3వ నెల గరిణీ అని నిర్ధారణ కాగానే సమీప అంగన్‌వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకుంటే పౌష్టికాహారం అందుకోవచ్చు. దీనిద్వారా నెలకు సరిపడే బియ్యం, కందిపప్పు, పాలు, గుడ్లు అందిస్తారు.

అత్యవసరానికి 108

గర్భిణీ నెలలు నిండిన తర్వాత ప్రసవానికి వెళ్లాలని అనుకున్నా లేదా అనారోగ్యపరిస్థితి తలెత్తినా అత్యవసరంగా ఆసుపత్రికి వెళ్లేందుకు 108 వాహనాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. 108కి ఫోన్‌చేసి సమాచారం ఇస్తే సకాలంలో కోరుకొండ, గోకవరం ప్రాంతాలనుంచి 108 వాహనం వచ్చి గర్భిణీని ఆసుపత్రికి చేరుస్తారు. వాహనంలో ఉన్న సిబ్బంది అవసరమైన వైద్యసేవలు అందిస్తారు.

'అగ్రిగోల్డ్ బాధితుల యాత్రను జయప్రదం చేయండి'

గోదావరి సిటీ: అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16న ఇచ్ఛాపురం నుంచి బయలుదేరిన అగ్రిగోల్డ్ బాధితుల బస్సు యాత్ర 23వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు రాజమహేంద్రవరం చేరుకుంటుందని, ఈ యాత్రను విజయవంతం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ గౌరవ అధ్యక్షుడు మీసాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో ఆదివారం కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖాతాదారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా అధ్యక్షుడు పురెడ్ల శేషకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్యనారాయణ మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదన్నారు. ఉద్యమంలో బాధితులంతా భాగస్వాములవ్వాలని, చైతన్యయాత్ర రోజు సీపీఐ కార్యాలయం వద్దకు తరలి రావాలని కోరారు. దేశం మొత్తంమీద 32లక్షలమంది బాధితులకు న్యాయం చేయాలని, 142మంది మృతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏజెంట్లు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మూల్‌నివాసీల ఆధ్వర్యంలో నారాయణగురు జయంతి



నారాయణ గురు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక కోరుకొండ రోడ్‌లోని బాలుర వసతిగృహంలో ఆదివారం మూల్ నివాసీ సంఘం ఆధ్వర్యంలో నారాయణగురు జయంతి నిర్వహించారు. దీనికి మూల్‌నివాసీ కేంద్ర కమిటీ సభ్యులు నయనాల కృష్ణారావు, హాస్టల్ వార్డెన్ అబ్దుల్ సుకుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. నారాయణగురు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ దేవుడికి కులమతాలు లేవని, దేవుడ్ని పూజించే అర్హత అట్టడుగు కులాల వారికి ఉందని, ఆచరణాత్మకంగా చేసి చూపిన మహోన్నతుడు మహర్షి నారాయణగురు అని అన్నారు. కార్యక్రమంలో మూల్‌నివాసీ సంఘ్ నగర కన్వీనర్ బి.శ్యామ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.కళ్యాణ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు డి.రామ్‌కుమార్ పాల్గొన్నారు.

బ్రాందీషాపు తొలగించాలని ఆందోళన

జగ్గంపేట: గోకవరం రోడ్డులో సాయిబాబా ఆలయం పక్కనే ఉన్న బ్రాందీషాపును తొలగించాలని ఆదివారం వ్యాపారులు, గృహిణులు ఆందోళన నిర్వహించారు. బ్రాందీ షాపు ఎదుట దీక్షా శిబిరం ఏర్పాటుచేసుకుని నిరసన వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో మరో బ్రాందీషాపు ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారని వెంటనే నిలుపుదల చేయాలన్నారు. ఈ దారిలో నాలుగు దేవాలయాలున్నాయన్నారు. మద్యంషాపు మీదుగా నెహ్రూ కాలనీ, టీచర్స్ కాలనీ, అన్నపూర్ణ పౌల్ట్రీ కాంప్లెక్స్‌కు వెళ్లే మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బంగారు, వస్త్ర దుకాణాలు, ఇతర ఫ్యాన్సీ, స్టేషనరీ షాపులు కూడా ఉన్నాయి. మద్యంషాపు వల్ల దుకాణాలకు వచ్చే కొను గోలుదారులు, ఆలయాలకు వెళ్లే భక్తులు తగ్గిపోతున్నారని ఆందోళనకారులు తెలిపారు. తక్షణం బ్రాందీషాపు తొలగించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు జగ్గం పేట సీఐ, ఎస్ఐకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో టీవీస్ సుందరం, ఎ.దుర్గారావు, ఎ.వెంకట రమణ, గంగరాజు, సూరిబాబు, పి.వెంకట్, వాసు, రాజు, శ్రీను, సూరిబాబు, నగేష్ పాల్గొన్నారు.

చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

దేవీచౌక్: రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏడిద బాబి ఆధ్వర్యంలో గుండువారి వీధి గోదావరి రోటరీ కమ్యూనిటీ హాలులో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. చిరంజీవి సినీ జీవితంలో 40ఏళ్లు పూర్తిచేసుకోవడం, జన్మదినం సందర్భంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ పంతం రజనీ శేషసాయి మాట్లాడుతూ సినీ హీరో అభిమానులను సేవామార్గం వైపు చిరంజీవి నడిపించారన్నారు. అనంతరం వింటేజ్ క్రియేషన్స్ సినీ డిస్ట్రిబ్యూటర్ జెకె.రామకృష్ణ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఏడిద తాతారావు నాయుడు, ఏడిద శ్రీనివాస్, వైవిడి.ప్రసాద్, వానపల్లి ఆంజనేయులు, ఎస్‌కె.బాబా, మెగాఅభిమానులు పాల్గొన్నారు.



మూసుకుపోయిన డ్రైనేజీ, పక్కనే రోడ్డుపై చెత్త



ప్రధాన రహదారి పక్కనే చెత్త డంపింగ్

కంపుకొడుతున్న గ్రామాలు

సీతానగరం: మండలంలో గ్రామాలు కంపుగొడుతున్నాయి. ఎక్కడ చూసినా, ఏ వీధికి వెళ్లినా చెత్తం డంపింగ్, మూసుకుపోయి కుళ్లి దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీలు కనిపిస్తున్నాయి. రోడ్డుపై వెళ్లాలంటే ముక్కు మూసుకోవలసిందే. రోడ్డు పక్కన చెత్త వేస్తుండడంతో డంపింగ్ యార్డుగా మారుతున్నాయి. చెత్తా చెదారంతోపాటు ఇళ్లలో మిగిలిన పదార్థాలు మాంసపు ముద్దలు పడేస్తుండడంతో అవి కాస్త కుళ్లి కంపుకొడుతున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో కురుస్తున్న వర్షాలకు రోడ్లపక్కనున్న చెత్త రోడ్లపైకి చేరుతోంది. ఆ చెత్త మురికి నీళ్లలో నుంచే నడిచి వెళ్లవలసి రావడంతో ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడు మాత్రం ప్రధాన రహదార్లు శుభ్రతకు నోచుకుంటున్నాయి. గ్రామాల్లోకి వెళితే అంతా కంపుకొడుతున్నాయి. చెత్తనుంచి సంపద తయారీ అని చెబుతున్నా మేజర్ పంచాయతీ అయిన రఘుదేవపురంలో ఎక్కడా కానరావడం లేదు. గ్రామంలో సరిగా డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం, ఉన్న డ్రైనేజీలు శుభ్రతకు నోచుకోకపోవడం, కనీసం ఇంకుడు గుంతలు కూడా లేకపోవడంతో ఇళ్లలోని వాడకం నీరు కూడా రోడ్ల పైకి చేరుతోంది. ప్రస్తుతం అంటువ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున మండలంలోని నల్లగొండ, రఘుదేవపురం, ముగ్గళ్ల, బొబ్బిల్లంక గ్రామాలలో ఇప్పటికే ఈ అంటువ్యాధులతో గ్రామస్థులు భయందోళనలు చెందుతున్నారు. మరణాలు నమోదు అవుతున్నాయి. అయినా పంచాయతీ అధికారులు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టక పోవడం వల్ల అంటువ్యాధులు ప్రభలుతాయని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులుస్పందించి రోడ్లపక్కనున్న చెత్తను తొలగించి, డ్రైనేజీలు శుభ్రపర్చాలని, బ్లీచింగ్ చల్లాలని కోరుతున్నారు.

పేకాట శిబిరంపై దాడి



రాజమహేంద్రవరం సిటీ: తాడితోట సమీపంలోని ఒక ఇంట్లో పేకాట శిబిరంపై ఏజీఎస్ పోలీసులు మెరుపుదాడి చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏజీఎస్ ఎస్ఐ సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేసి 9మందిని అదుపులోకి తీసుకున్నారు. వారినుంచి రూ.13,500, 4సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.

ఆంధ్రజ్యోతి 3
రాజమహేంద్రవరం సిటీ
సోమవారం 21/8/2017
రాజమహేంద్రవరం సిటీ । అర్బన్ । దేవీచౌక్ । ప్రకాష్‌నగర్ । కల్చరల్ । లీగల్

పేకాట శిబిరంపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: తాడితోట సమీపంలోని ఒక ఇంట్లో పేకాట శిబిరంపై ఏజీఎస్ పోలీసులు మెరుపుదాడి చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏజీఎస్ ఎస్ఐ సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేసి 9మందిని అదుపులోకి తీసుకున్నారు. వారినుంచి రూ.13,500, 4సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్ని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.



● మినీ ఇంటర్వ్యూ



రైతుబజార్లతో బహిరంగ మార్కెట్ ధరల నియంత్రణ

రామచంద్రరావు, రైతుబజార్ల జిల్లా కోఆర్డినేటర్

ప్రశ్న:రైతుబజార్ల లక్ష్యం నెరవేరుతోందా?
నూరుశాతంలక్ష్యాలను సాధిస్తున్నాం. రైతుబజార్లవల్ల నిత్యం మార్కెట్‌లోని కూరగాయలు, ఆకుకూరల ధరలను స్థిరీకరించే అవకాశం ఉంటుంది. బహిరంగ మార్కెట్లో వీటి ధరలు అనూహ్యంగా పెరగకుండా రైతుబజార్లలోని ధరలు నియంత్రిస్తాయి. పండించే రైతుకు గిట్టుబాటు ధర కల్పించడం, వినియోగదారులకు తాజా కూరగాయలు అందుబాటు ధరల్లో విక్రయిస్తారు.

ప్రశ్న: రైతు బజార్ల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు ఏంటి ?
అన్ని రైతుబజార్లలోనూ వినియోగదారులు సులభంగా ధరల సమాచారం తెలుసుకోడానికి ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం. కాకినాడ రైతుబజార్లలో డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటు ఇప్పటికే పూర్తయింది. సురక్షితమైన తాగునీటికోసం ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశాం. రైతులు, వినియోగదారుల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకున్నాం. ఇటీవలే కొత్త కంప్యూటర్లు అందజేశాం. వీటి సర్వర్‌లను విజయవాడలోని కేంద్రసర్వర్‌తో అనుసంధానించాం.

ప్రశ్న: కొత్త రైతుబజార్లు ఏర్పాటు ఎప్పుడు?
కొత్త రైతు బజార్లకు స్థల సమస్య తీవ్రంగా ఉంది.రాజమహేంద్రవరం రూరల్ ఏరియా శాటిలైట్‌సిటీలో రైతుబజారుఏర్పాటు చేస్తున్నాం. దీనికి గతంలోనే సీఎం శంకుస్థాపన చేశారు. ధవళేశ్వరంలోను మరో రైతుబజార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. వీటికి స్థలం ప్రధాన సమస్యగా మారింది. పంచాయతీలు స్థలాన్ని కేటాయిస్తే రైతుబజార్ల ఏర్పాటుకు అభ్యంతరం లేదు.

● రాజమహేంద్రవరం అర్బన్

‘మట్టి విగ్రహాలనే వినియోగించండి’

రాజమహేంద్రవరం సిటీ: ఈనెల 25న జరిగే వినాయక ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ మట్టి గణపతులనే వినియోగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ విజయరామరాజు కోరారు. స్థానిక పుష్కరాలరేవు సమీపంలో ఆదివారం స్వాతి ప్రమోటర్స్ మేడపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. దీనికి కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరై మట్టి ప్రతిమలను అందజేశారు. రాజమహేంద్రవరంలో 30వేల మట్టి విగ్రహాలను స్వాతి ప్రమోటర్స్ పంపిణీ చేయడంపై ప్రత్యేకంగా అభినందించారు. స్వాతి ప్రమోటర్స్ ప్రతినిధి టి.ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిఏడాదిలాగే రాజమహేంద్రవరంలో పెద్దఎత్తున మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ట్రైనీ కలెక్టర్ ఆనంద్, కార్పొరేటర్ ఇన్నమూరి రాంబాబు. అదనపు కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ శ్రీనివాస్, స్వాతి ప్రమోటర్ ప్రతినిధులు పి.శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కమిషనర్

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లు పంపిణీ

రాజమహేంద్రవరం సిటీ: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లాలాచెరువు స్వర్ణాంధ్రలో ఇటీవల కంటి వైద్యపరీక్షలు చేయించుకున్న పేదలకు కళ్లజోళ్లను ఆదివారం ఉచితంగా పంపిణీ చేశారు. దీనికి లయన్స్‌క్లబ్ పూర్వపు గవర్నర్ గ్రంధి వెంకటేశ్వరరావు, ప్రస్తుత అధ్యక్షుడు గుబ్బల రాంబాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. 63మందికి కళ్లజోళ్లను అందజేశారు. వీటికి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని తుమ్మిడి చారిటబుల్ ట్రస్ట్ అందజేసినట్టుగా వారు తెలిపారు. 18మందికి కేటరాక్ట్ శస్త్రచికిత్స చేయించి వారికి ఆర్థికసహాయాన్ని అందించారు. క్లబ్‌సభ్యులు బుచ్చిరాజు, తుమ్మిడి అరుణ్‌కుమార్, చక్రధర్,పరమహంస హాస్పటల్స్,సీఆర్‌డీ క్లినిక్ యాజమాన్యాలు పాల్గొన్నారు.



కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కంబాలపార్కులో వినాయక చవితి రాట ముహూర్తం

గోదావరి సిటీ: స్థానిక కంబాలచెరువు పార్కు లోపల ఉన్న వరసిద్ధి వినాయక ఆలయం వద్ద వినాయక చవితి సందర్భంగా ఆదివారం ఉదయం అర్చకులు శ్రీనివాస్ పూజా కార్యక్రమాలు నిర్వహించి రాట ముహూర్త మహోత్సవం జరిపారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు బండారు మధుసూదనరావు, వాకర్స్ మాజీ అధ్యక్షుడు తోట గోవిందరాజు, గండుబోయిన అచ్యుతం దంపతులు, కేఎస్ ప్రకాశరావు, వి.రమేష్, గోపు అప్పారావు, సాంబమూర్తి, బసవరాజు, గణేష్, జేకే సుబ్బారావు, శివ, శ్రీను, నారాయణమూర్తి, పితాని పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



ఆలయంవద్ద పూజా కార్యక్రమాల దృశ్యం

చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

దేవీచౌక్: రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏడిద బాబి ఆధ్వర్యంలో గుండువారి వీధి గోదావరి రోటరీ కమ్యూనిటీ హాలులో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. చిరంజీవి సినీ జీవితంలో 40ఏళ్లు పూర్తిచేసుకోవడం, జన్మదినం సందర్భంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ పంతం రజనీ శేషసాయి మాట్లాడుతూ సినీ హీరో అభిమానులను సేవామార్గం వైపు చిరంజీవి నడిపించారన్నారు. అనంతరం వింటేజ్ క్రియేషన్స్ సినీ డిస్ట్రిబ్యూటర్ జెకె.రామకృష్ణ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఏడిద తాతారావు నాయుడు, ఏడిద శ్రీనివాస్, వైవిడి.ప్రసాద్, వానపల్లి ఆంజనేయులు, ఎస్‌కె.బాబా, మెగా అభిమానులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మేయర్ రజనీ శేషసాయి

రైతు బజార్లలో కూరగాయల ధరలు

20-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	40-00
వంకాయలు (నలుపు, గులాబి)	22-00
తెల్ల వంకాయలు	26-00
దొమ్మేరు వంకాయలు	30-00
పచ్చిమిర్చి	26-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	24-00
బీరకాయలు	14-00
క్యాబేజీ	18-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	14-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	66-00
చేమదుంపలు	30-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	20-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	26-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	24-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	44-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

మూల్‌నివాసీల ఆధ్వర్యంలో నారాయణగురు జయంతి



నారాయణ గురు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక కోరుకొండ రోడ్‌లోని బాలుర వసతిగృహంలో ఆదివారం మూల్ నివాసీ సంఘం ఆధ్వర్యంలో నారాయణగురు జయంతి నిర్వహించారు. దీనికి మూల్‌నివాసీ కేంద్ర కమిటీ సభ్యులు నయనాల కృష్ణారావు, హాస్టల్ వార్డెన్ అబ్దుల్ సుకుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. నారాయణగురు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ దేవుడికి కులమతాలు లేవని, దేవుడ్ని పూజించే అర్హత అట్టడుగు కులాల వారికి ఉందని, ఆచరణాత్మకంగా చేసి చూపిన మహోన్నతుడు మహర్షి నారాయణగురు అని అన్నారు. కార్యక్రమంలో మూల్‌నివాసీ సంఘ్ నగర కన్వీనర్ బి.శ్యామ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.కళ్యాణ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు డి.రామ్‌కుమార్ పాల్గొన్నారు.

‘అగ్రిగోల్డ్ బాధితుల యాత్రను జయప్రదం చేయండి’

గోదావరి సిటీ: అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16న ఇచ్ఛాపురం నుంచి బయలుదేరిన అగ్రిగోల్డ్ బాధితుల బస్సుయాత్ర 23వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు రాజమహేంద్రవరం చేరుకుంటుందని, ఈ యాత్రను విజయవంతం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ గౌరవ అధ్యక్షుడు మీసాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో ఆదివారం కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖాతాదారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా అధ్యక్షుడు పురెడ్ల శేషకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్యనారాయణ మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదన్నారు. ఉద్యమంలో బాధితులంతా భాగస్వాములవ్వాలని, చైతన్యయాత్ర రోజు సీపీఐ కార్యాలయం వద్దకు తరలి రావాలని కోరారు. దేశం మొత్తంమీద 32లక్షలమంది బాధితులకు న్యాయం చేయాలని, 142మంది మృతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏజెంట్లు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	ప్రతిక్షణం
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	ఆనబెల్ క్రియేషన్
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	ఆనబెల్ క్రియేషన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	ఆనందోబ్రహ్మ

చంద్రన్న బీమాతో అందరికీ ధీమా

రాజోలు: చంద్రన్న బీమా అందరికీ ధీమాలాంటిదని తాటిపాక సర్పంచ్ సరెళ్ల వరలక్ష్మి అన్నారు. తాటిపాకకు చెందిన మన్నేపల్లి సత్యనారాయణ(45) ఇటీవల మృతి చెందారు. చంద్రన్నబీమా పథకంలో మంజూరైన నగదును భార్య కనకదుర్గకు ఆదివారం అందజేశారు.

అదుపుతప్పిన వ్యాన్- ఒకరికి గాయాలు

అంతర్వేది: పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నుంచి అంతర్వేది వచ్చే భక్తుల వ్యాన్ దండుపుంతలో అదుపు తప్పింది. వ్యాన్‌లో ఆరుగురు ప్రయాణిస్తున్నట్టు తెలిసింది. ఈ ప్రమాదంలో ఒకరికి గాయాలై ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

అదమరిస్తే అంతే..

• రక్షణగోడ లేక ప్రయాణికుల ఆందోళన • పట్టించుకోని అధికారులు

రాజోలు: రాజోలు, తాటిపాక, గెద్దాడలో ఉన్న వంతెనలకు రక్షణగోడలు లేకపోవడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. రాజోలు మార్కెట్ వద్ద ఉన్న వంతెనకు రక్షణగోడలు లేక వాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలున్నాయి. తాటిపాకలో ఓరు వంతెన వద్ద ఉన్న వంతెనకు రక్షణగోడలు కూలి ఏళ్లు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. తాటిపాక నుంచి మొగలికుదురు, గెద్దాడ వంతెన మీదుగా వేగివారిపాలెం, కడలి, ములికిపల్లి, పొన్నమండకు నిత్యం వందలాది మంది ప్రయాణిస్తుంటారు. గెద్దాడ వంతెనకు రక్షణగోడ లేకపోవడంతో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. ఏ సమయాన ఎప్పుడు కూలిపోతుందోనని బిక్కుబిక్కుమంటూ వాహనదారులు, ప్రయాణికులు, విద్యార్థులు ఈ వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు స్పందించి వంతెనలకు రక్షణగోడలు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.


రక్షణ గోడ లేకపోవడంతో బోడిగా కన్పిస్తున్న వంతెన

• మినీ ఇంటర్వ్యూ



274 పెన్షన్లు అందజేస్తున్నాం

రాయుడు భాగ్యలక్ష్మి, పొదలాడ సర్పంచ్

మీ గ్రామంలో ఎంత మందికి పెన్షన్లు అందజేస్తున్నారు?
ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా 274 మంది పెన్షన్‌దారులకు రూ.2.84లక్షలు అందజేస్తున్నాం.

కల్లుగీత కార్మికులకు ఎంతమందికి అందజేస్తున్నారు?
ఆరుగురు కల్లుగీత కార్మికులకు రూ.6వేలు, 31 మందికి అభయహస్తం పెన్షన్లు రూ.29,500 ఇస్తున్నాం.

• వృద్ధాప్య పెన్షన్లు ఎంత మందికి ఇస్తున్నారు?
వృద్ధాప్య పెన్షన్లు 86 మందికి రూ.86వేలు, వితంతువులకు 104 మందికి రూ.1.04లక్షలు అందజేస్తున్నాం.

దివ్యాంగులకు ఎంతమందికి పెన్షన్లు ఇస్తున్నారు?
దివ్యాంగులు 44 మందికి రూ.55,500, ఆరుగురు చేనేత కార్మికులకు రూ.3వేలు అందజేస్తున్నాం.

• పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారా?
ముగ్గు, బ్లీచింగ్, ఎబెట్ పిచికారీ చేసి ఆయా కాలనీల్లో చల్లిస్తున్నాం.

● రాజోలు


స్వామివారి ఆలయంలో ఏకాహం నిర్వహిస్తున్న దృశ్యం

అంతర్వేది ఆలయంలో ఏకాహం

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కోనసీమ భజన మండలి బాపన్ననాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు ఏకాహం నిర్వహించారు. 24 గంటలు నిర్వహించే ఈ ఏకాహం వార్షికంగా నిర్వహిస్తున్నామని భజన మండలి సభ్యులు తెలిపారు. ఆదివారం సెలవురోజు కావడంతో భక్తులు పోటెత్తారు. ఏకాహంలో పలువురు భజన గీతాలాపనలు ఆలకించారు.

31 నుంచి పవిత్రోత్సవాలు: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 31 నుంచి సెప్టెంబరు 3వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ పవిత్రోత్సవాల్లో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.


స్వామివారి ఆలయంలో ఇన్‌కమ్ ట్యాక్స్ అదనపు కమిషనర్ పవన్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకస్వాములు

ఆలయంలో ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్ పూజలు

అంతర్వేది: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఇన్‌కమ్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ పీవీ పవన్‌కుమార్ విచ్చేశారు. ఆయనకు ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ, అర్చకస్వాములు స్వాగతం పలికారు. స్వామివారి అంతరాలయంలో దర్శనం నిర్వహించి వేద పండితులతో మహాదాశీర్వచనం జరిపించారు. అదేవిధంగా పీవీ పవన్‌కుమార్ కుటుంబ సభ్యులతో స్వామివారి నిత్యసుదర్శన హోమంలో పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు వీరా మల్లిబాబు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు 23న ఇంటర్వ్యూలు

మలికిపురం: ఈనెల 22న బ్యాంకర్ల సమ్మె సందర్భంగా మలికిపురం ఆంధ్రాబ్యాంకులో జరగాల్సిన ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్ల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 23న ఇంటర్వ్యూలు జరగనున్నట్టు ఎంపీడీవో పీవీఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. ఈ మార్పును అభ్యర్థులు గమనించాలని కోరారు.

విద్యార్థుల శ్రేయస్సే ఏఐఎస్ఎఫ్ లక్ష్యం

మలికిపురం: ఏఐఎస్ఎఫ్ 1936 నుంచి విద్యార్థుల కోసం ఎన్నో పోరాటాలు చేసిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి దేవ రాజేంద్రప్రసాద్ అన్నారు. మలికిపురం పూలే అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం చేయడం మాని కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో రాపాక మహేష్, పి.మోహన్, ఈద రాజశేఖర్, తాడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



చాంబర్ ఆఫ్ కామర్స్ వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న లేబర్ ఆఫీసర్ విజయసారధి

నిబంధనలు పాటిస్తూ వ్యాపారం నిర్వహించాలి

మలికిపురం: వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ వ్యాపారం కొనసాగించాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ విజయసారధి అన్నారు. ఆదివారం లక్కవరం ఎంజె గార్డెన్స్‌లో లక్కవరం చాంబర్ ఆఫ్ కామర్స్ 4వ వార్షికోత్సవం సందర్భంగా రుద్రరాజు గోపాలకృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఎస్టీ అమలులో ఉన్నందున వ్యాపారస్తులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ నిబంధనలు తెలుసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా మరలా రుద్రరాజు గోపాలకృష్ణంరాజును ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బొడ్డపల్లి రవి, ఉపాధ్యక్షుడుగా వేగిరౌతు శ్రీరామ్మూర్తిలతోపాటు మరో పదిమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో బోనం సాయిరాం, ఎ.బాబులు, మంగెన సింహాద్రి, చెల్లుబోయిన ధర్మారావు, అడబాల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.


రక్త శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మి

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

రాజోలు: రాజోలులో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు రాజోలు తాలూకా చిరువన్ సేవా సమితి అధ్యక్షుడు గుండాబత్తుల తాతాజీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజోలు ప్రభుత్వాసుపత్రిలో పద్మభూషణ్, మెగాస్టార్ చిరంజీవి 40వ సంతాల సినీ కెరీర్‌ను పూర్తి చేసుకుని 62వ జన్మదినోత్సవ సేవా కార్యక్రమాల్లో ప్రపంచవ్యాప్తంగా 400 రక్తదాన శిబిరాల్లో భాగంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.లక్ష్మి, సర్పంచ్ మట్టా కృష్ణకుమారి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో చిరంజీవి అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో మట్టా ఏడుకొండలు, అడబాల తాతకాపు, దారపురెడ్డి శ్రీవెంకటకుమార్, పామర్తి రమణ, రావి మురళి, యేడిద నానాజీ, ఆకుల మధు, తుమ్మలపల్లి నారాయణ, తోరం బాబి, కటికరెడ్డి బుజ్జి, సాధనాల రమేష్, అడబాల రాజప్ప, తులా ఆది, ఇంటిపల్లి ఆనందరాజు, ఆకుల రమేష్, యేడిద దొరబాబు, ఆకుల సత్తిబాబు, కోళ్ల బాబి, ఆకుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



రాజోలు: కేన్సర్‌తో బాధపడుతున్న చిన్నారి పితాని గీతాకుమారికి రాజోలు తాలూకా శెట్టిబలిజ సేవా సమితి సభ్యులు ఆర్థికసాయం అందించారు. రాజోలు తాలూకా శెట్టిబలిజ సంఘం కార్యదర్శి గుబ్బల శ్రీనివాస్ రూ.25వేలు చెక్కును గీతాకుమారి తాతయ్య సత్యనారాయణకు అందజేశారు. రాజోలు తాలూకా శెట్టిబలిజ సేవాసమితి వాట్సాప్ గ్రూపును కడలి గంగాధర్, బొంతురాజు, కట్టా ప్రసాద్, కడలి శివరామకృష్ణలు ఏర్పాటుచేసి పేదప్రజలు, రోగులకు ఆర్థికసాయం అందించడంపట్ల శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో చెల్లుబోయిన పరమేశ్వరరావు, దొంగ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

మలికిపురం:	
వెంకటనారాయణ	ఆనందో బ్రహ్మ
శంకర్	నేనే రాజు నేనే మంత్రి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	ఫిద్ధ ప్రేమ
లక్కవరం:	
వేణుగోపాల	జయ జానకి నాయక

గణనాథుల ముస్తాబు

- విగ్రహాలకు అడ్వాన్స్ బుకింగ్‌లు
- రూ. 500 నుంచి 15వేల వరకు ధర

తుని: వినాయక చవితి వచ్చిందంటే చాలు ప్రతీ వీధిలో ఓ వినాయక మండపం తప్పనిసరి చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వినాయక నవరాత్రులను ఉత్సాహంగా జరుపుకుంటారు. మండపంలో పెట్టె విగ్రహాలకి సంబంధించి నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంటారు. పట్టణంలోని విగ్రహాల విక్రయాల దుకాణాల్లో పలు ఆకారాల్లో వినాయక విగ్రహాలను సిద్ధం చేశారు. చవితికి ఐదు రోజులే వ్యవధి ఉండడంతో విగ్రహాలకు తుది మెరుగులు దిద్దే పనిలో కళాకారులు నిమగ్నమై ఉన్నారు. చవితి ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు తమకు కావలసిన విగ్రహాలను ఎంచుకుని అడ్వాన్సులు చెల్లిస్తున్నారు. విశాఖ జిల్లా పాయకరావుపేట, నాతవరం, నక్కపల్లి తదితర మండలాల నుంచి తుని వచ్చి విగ్రహాలను కొనుగోలు చేస్తుంటారు. రూ.500 నుంచి రూ.15వేల వరకు ధరలు ఉన్నాయి. రెండు అడుగుల ఎత్తు నుంచి 15 అడుగుల వరకు విగ్రహాలను తయారీదారులు సిద్ధం చేశారు. ఏటా 5లక్షల నుంచి 7లక్షల వర కు వ్యాపారం జరుగుతుందని వ్యాపారులు అంటున్నారు.



పలు ఆకృతులతో ఆకట్టుకుంటున్న గణనాథుల విగ్రహాలు

విగ్రహాలకు వేసే రంగు ధరలు పెరిగాయని ఈ ప్రభావం విగ్రహం ధరపై ఉంటుందని నిర్వాహకులు చెప్పారు. కాగా పట్టణంలో వినాయక ఉత్సవాలకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. వీధుల్లో ఇప్పటికే పందిరి వేసేందుకు పందిర రాటలను వేశారు.

15ఏళ్లుగా ఇదే వ్యాపారం



15ఏళ్లుగా వినాయక విగ్రహాల వ్యాపారం చేస్తున్నాం. అయితే ఈ ఏడాది ముడిసరుకుల ధరలు పెరగడంతో పాటు కూలీల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ఈ ఏడాది ఎక్కువ వ్యాపారం జరుగుతుందని ఆశిస్తున్నాం.

-ములంపాక శేషు, వ్యాపారి

అనుకూలించిన వాతావరణంతో ఏపుగా పెరిగిన పత్తి పంట

తొండంగి రూరల్: ఈ ఏడాది ఇప్పటి వరకు పత్తి పంటకు అనుకూల వాతావరణం సమకూరడంతో పంట ఏపుగా పెరుగుతోంది. ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన వర్షాలకు రైతులు పత్తి విత్తనాలను నాటారు. అప్పటినంచి అనువైన వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో ఈఏడాది పత్తి రైతులకు ఇంత వరకు ఎటువంటి ఇబ్బంది తలెత్త లేదు. చీడ పీడలు కూడా పెద్దగా ఆశించక పోవడంతో మొక్కలు ఏపుగా పెరిగాయి. పత్తికి అవసరమైన కొద్దిపాటి వర్షం పలు మార్లు కురిసింది. ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు రసాయన ఎరువులు వేసి సస్య రక్షణ చర్యలు చేపట్టారు. ఎ.కొత్తపల్లి, సీతారాంపురం, పీఈ చిన్నయ్యపాలెం, రావికంపాడు, బెండపూడి తదితర గ్రామాల్లో పత్తి పంట సాగవుతోంది. సుమారు 250 ఎకరాలలో ఇప్పటి వరకూ రైతులు పత్తి పంట సాగుచేస్తున్నారు. మిగిలిన రైతులు పత్తిపై విముఖతతో వరిపంట వేసేందుకు నారుమళ్ల సిద్ధం చేసుకుని నాట్ల కోసం ఎదురు చూస్తున్నారు.



ఏపుగా పెరిగిన పత్తిపంట

'ఆదినారాయణరెడ్డిని భర్తరఫ్ చేయాలి'

తునిరూరల్: దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలని, దళితులకు మంత్రిక క్షమాపణ చెప్పాలని మాలమహానాడు రాష్ట్రాధ్యక్షుడు నల్లి రమేష్ డిమాండ్ చేశారు. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డిపై ఇంతవరకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసు కోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో దళిత ప్రజలకు చెప్పాలన్నారు. మంత్రిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ ఫిర్యాదు పత్రం రూరల్ ఎస్.సుధాకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొల్లపువేణు, బీవీ రాజు, జిల్లా కార్యదర్శి దారా సురేష్; యింజరపు కిషోర్, బోనీ, ఉదయ్‌కుమార్, కర్రి పాపురాజు, తోటే సుందరం, పాలపర్తి కృపానాద్, తడా ఇసాక్ రాజా, తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదు పత్రాన్ని రూరల్ ఎస్ఐకు అందజేస్తున్న మాలమహానాడు సభ్యులు

తుని-నర్సీపట్నం రహదారికి మహర్దశ

- జాతీయ రహదారిగా చేసేందుకు చర్యలు
- 100 అడుగుల వెడల్పు

కోటనందూరు: తుని-నర్సీపట్నం రహదారిని జాతీయ రహదారిగా చేసేందుకు చర్యలు చేపట్టామని ఆర్అండ్‌బీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించడంతో మండలంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పది సంవత్సరాల కాలం నుంచి రోడ్డు పూర్తిగా శిథిలమైంది. అప్పటి నుంచి రోడ్డును పాడేరు డివిజన్ ఆధ్వర్యంలో మెయింటెన్స్ చేసి చేతులు దులుపుకొనేవారు. ఎక్కడ గోతులు అక్కడే ఉండడంతో ప్రయాణీకులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డులో తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. మంత్రి అయ్యన్నపాత్రుడు తరుచూ ఈ రహదారిపై వెళ్తుండం ఇబ్బందికరంగా మారింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన రెండో ఏడాది ఈ రోడ్డుపై దృష్టి పెట్టారు. అయితే అప్పట్లో తుని-కోటనందూరు రోడ్డును అభివృద్ధి చేసే లక్ష్యంతో రూ.18కోట్లతో టెండర్లు పిలిచారు. కాని టెండర్ అధికంగా వేయడంతో రద్దు చేశారు. మంత్రి అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చర్యలు తీసుకొన్నారు. దీంతో రెండు జిల్లాలు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



జాతీయ రహదారిగా మారనున్న తుని- నర్సీపట్నం రహదారి

టీడీపీ హయాంలో తుని-నర్సీపట్నం రోడ్డును జాతీయ రహదారిగా అభివృద్ధి చేస్తున్నామని ప్రకటించడంపై రెండు జిల్లాల ప్రజలు, ప్రయాణీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ రహదారిపై ప్రత్యేక చర్యలు చేపట్టి పనులు వేగవంతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రశ్నా పత్రాలతో సామర్థ్యాల మదింపు

- నేషనల్ అచీవ్‌మెంట్ టెస్ట్‌తో విద్యార్థుల అభ్యసన ఫలితాల పరీక్ష
- ఎస్ఎస్ఏ ఏఎంవో నాగేశ్వరరావు



తొండంగి రూరల్: నేషనల్ అచీవ్‌మెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలు పరీక్షిస్తామని సర్వశిక్షాభియాన్ అకాడమిక్ మానిటరింగ్ అధికార చామంతి నాగేశ్వరరావు తెలిపారు. దేశవ్యాప్తంగా కేంద్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో సర్వే నిర్వహిస్తోందన్నారు. నవంబర్‌లో జరిగే సర్వే నిమిత్తం ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలో తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానంపై శిక్షణ ఉంటుందన్నారు. కేంద్రప్రభుత్వం రూపొందించిన ప్రశ్నా పత్రాల ద్వారా విద్యార్థుల సామర్థ్యాల మదింపు ఉంటుందన్నారు. తరగతి వారీగా అభ్యసన ఫలితాలను అంచనావేసి నివేదిక రూపొందిస్తామన్నారు. దీని నిమిత్తం ఉపాధ్యాయులకు 1నుంచి 8వ తరగతి వరకూ కాన్ఫరెన్స్‌లో నిపుణులు తగిన సూచనలు సలహాలు అందిస్తారన్నారు. 6నుంచి 8వ తరగతి వరకూ గణితం, తెలుగు, సైన్స్, సోషల్ సబ్జెక్టులపై అవగాహన కల్పిస్తారన్నారు. ఉపాధ్యాయులంతా విధిగా టెలికాన్ఫరెన్స్‌కు హాజరు కావాలన్నారు.

నేటి నుంచి ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్

తొండంగి రూరల్: నేషనల్ అచీవ్‌మెంట్ టెస్టు నిమిత్తం ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న టెలికాన్ఫరెన్స్ కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఎంఈవో షేక్ బాబ్జి తెలిపారు. సోమ, మంగళవారాలు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు, బుధవారం హైస్కూల్ ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకూ కార్యక్రమం జరుగుతుందన్నారు. సింగిల్ టీచర్ పాఠశాలల ఉపాధ్యాయులు సోమవారమే శిక్షణకు హాజరుకావాలన్నారు. ఆయా పాఠశాలలకు సమీప పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై నియమిం.చామన్నారు. ప్రాథమిక, పాఠశాలల ఉపాధ్యాయులకు బెండపూడి, పెరుమాళ్ళపురం, తొండంగి, అద్దరిపేట కాంప్లెక్స్‌లలో టెలికాన్ఫరెన్స్ జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

తలుపులమ్మ సన్నిధిలో భక్తుల కోలాహలం

తునిరూరల్: తలుపులమ్మ అమ్మవారి లోవదేవస్థానానికి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. వేకువజామునే తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం రద్దీగా మారింది. ప్రత్యేక లైన్‌లో భక్తులు బారులుతీరారు. కుటుంబ సమేతంగా తరలివచ్చిన భక్తులకు సరిపడ వసతి గదులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆరుబయట మామిడి తోటల్లోనే వంటావార్పులు చేసుకుని సహాఫంక్తి భోజనాలు చేశారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల ద్వారా తలుపులమ్మ ఆలయానికి వివిధ మార్గాల ద్వారా 2.36 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.



అమ్మవారిని దర్శనానికి బారులు దీరిన భక్తులు



ఆరుబయట వంటావార్పులు చేసుకుంటున్న భక్తులు

ఆంధ్రజ్యోతి
తుని
4
సోమవారం 21/ 8/ 2017
తుని । తుని రూరల్ । తొండంగి అర్బన్ । తొండంగి రూరల్ । కోటనందూరు

తునిరూరల్: మండలంలో 18 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న జాతీయరహదారిపై నిర్వహిస్తున్న భోజన హోటల్స్, డాబాలలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో రూరల్ ఎస్.ఐ సుధాకర్ తనిఖీలు నిర్వహించారు. ఎర్రకోనేరు సమీపంలో ఒక హోటల్‌లో తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. రాత్రి

హైవే హోటల్స్ లో తనిఖీలు

వేళల్లో నిర్ణీతకాలంలో విక్రయాలు ముగించుకుని హోటల్స్ ను మూసివేయలన్నారు. హోటల్స్ ముందు నిలిపిఉన్న వాహనాలు కారణంగానే జాతీయరహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాల పార్కింగ్‌లకు వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

● మినీ ఇంటర్వ్యూ



ఈ-క్రాప్ విధానంతో రైతులకు మేలు

మల్లిఖార్జునరావు, ఏడీఏ

● **ఈ-క్రాప్ బుకింగ్ ఎంతవరకూ వచ్చింది?**

ఇప్పటి వరకు నియోజకవర్గంలో తుని మండలంలో 4932 హెక్టార్లు, తొండంగి 6689 హెక్టార్లు, కోటనందూరు 4395 హెక్టార్లు రౌతులపూడి 3846 హెక్టార్లు శంఖవరం 2605 హెక్టార్లు లక్ష్యంగా ఈ-క్రాప్ బుకింగ్ చేపట్టాం

● **ప్రస్తుతం గ్రామాల్లో రైతులకు అందిస్తున్న ఎలాంటి సేవలు అందిస్తున్నారు ?**

గ్రామాల్లో వ్యవసాయశాఖ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి భూపరీక్షలు,పంట దిగుబడులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

● **ప్రకృతి సాగులో రైతులకిస్తున్న సూచనలేంటి?**

ప్రకృతి సాగువైపుగా రైతులను చైతన్య పరుస్తున్నాం. ప్రభుత్వం అందిస్తున్న పలు ప్రోత్సాహకాలను రైతులకు చేరవేసి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసే దిశగా చర్యలు చేపడుతున్నాం.

పరిశ్రమగా ఎదుగుతున్న ఫైబర్ ఉపకరణాల తయారీ

● తీరంలోని హేచరీల్లో విరివిగా వినియోగం
● అందుబాటులో ముడి సరుకులు
● సులభంగా తయారీ

తొండంగి అర్బన్: తీరప్రాంతంలో ఫైబర్ ఉపకరణాల తయారీ క్రమేపీ పరిశ్రమగా ఎదుగుతోంది. తీరంలో ఉన్న హేచరీల్లో కేవలం ఫైబర్ ఉపకరణాలనే వినియోగించాల్సి రావడం దీనికి కలిసి వస్తోంది. ఇందులో ముడిసరుకుగా ఉపయోగించే మ్యాట్, రిజన్ వంటి వాటితో తమకు కావల్సిన వస్తువులను సులభంగా తయారు చేసే అవకాశం ఉండడంతో పాటు హేచరీల్లో ఫైబర్ ఉపకరణాలను మాత్రమే ఉపయోగించడమే శ్రేయస్కరం కావడం వల్ల వీటి వినియోగం అధికంగా ఉంది. దీంతో కొంత మంది యువత తీరం వెంబడి వీటి తయారీ కేంద్రాలను నెలకొల్పి తాము



ఫైబర్ ఉపకరణాలను తయారు చేస్తున్న పనివారు

ఉపాధి పొందడంతో పాటు తోటి వారికీ ఉపాధి కల్పిస్తున్నారు. తీరప్రాంతంలో సుమారు 200లకు పైగా రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలు(హేచరీలు) ఉన్నాయి. రొయ్య పిల్లలు పెరిగే తొట్టెలు, నీటి ట్యాంకుల్లో వినియోగించేందుకు తేలికైన, బ్యాక్టీరియాను నిరోధించే గుణం ఉన్న ఫైబర్ ఉపకరణాలనే వినియోగించాలి. దీంతో ఫైబర్ వస్తువులకు డిమాండ్ అధికంగా ఉంది. ఇటువంటి వస్తువుల తయారీ ఒకపుడు ఒకట్రెండు మాత్రమే ఉండగా ఇప్పుడవి 25 వరకు ఉన్నాయి. కాకినాడ, హైదరాబాదు, ఉప్పాడల్లో లభించే ముడిసరుకు మ్యాట్, రిజను వంటి వాటిని సమకూర్చుకుని వీటిని తయారు చేస్తున్నారు. తమకు కావల్సిన వస్తువులను ముందుగా ఒక ఆకారంలో, సైజు లో ఫైబర్‌ను తయారు చేసుకుని వాటిని ప్రత్యేక జిగురుతో అంటించేస్తే అనుకున్న వస్తువు అత్యంత సులభంగా తయారవుతుంది. దీని ధర కూడా బయట దొరికే ఇతర లోహాల వస్తువుల కన్నా తక్కువకు దొరుకుతోంది. దీంతో ఇవి ఇళ్ల వద్ద గేట్లు, ఇంటి పైకప్పులకు వాడే షీట్లు, వస్తువులకు కూడా వాడుతున్నారు. భవిష్యత్తులో మరింత ఆదరణతో ఫైబర్ ఉపకరణాల తయారీ పెద్ద పరిశ్రమగా ఎదుగుతుందని తయారీ దారులు ఆశిస్తున్నారు.



తయారు చేసిన ఫైబర్ బోటు

మరింత మందికి ఉపాధి



ఫైబర్ ఉపకరణాల తయారీకి ఇపుడు ఆదరణ బాగానే ఉంది. ఇపుడు కేవలం హేచరీల్లోనే వాడుతుండగా ఇపుడిపుడే ఇతర అవసరాలకూ వినియోగించడానికి అలవాటు పడుతున్నారు. ఇది మరింత పెరిగితే భవిష్యత్తులో పరిశ్రమగా ఎదిగే అవకాశం ఉంది. ఇదే జరిగితే మరింత మందికి ఈరంగంలో ఉపాధి దొరుకుతుంది.

-ఎస్.వీరబాబు, యల్లయ్యపేట

డయేరియా కేసుల తగ్గుముఖం

కోటనందూరు: డయేరియా కేసులు ఎక్కువగా వస్తున్నాయనే ఉద్దేశ్యంతో మండలంలోని జగన్నాథపురం గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. కోటనందూరు పీహెచ్ సీ వైద్యురాలు సూర్యప్రభ అన్నారు. గ్రామంలో రెండు రోజులు నుంచి డయేరియా కేసులు నమోదవుతున్నాయి. దీంతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఆర్‌డబ్ల్యూఎస్ వైద్య సిబ్బంది వాడవాడలా తిరిగి పరిస్థితి సమీక్షించారు. వాటర్ ట్యాంకులు, బావులు క్లోరినేషన్ చేశారు. రోడ్లు, డ్రైయిన్‌లను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పి.కృష్ణ, తెలుగు యువత అధ్యక్షుడు లెక్కల భాస్కరరావు, మాజీ సర్పంచ్ యర్ర చినసత్యనారాయణ, రాజేంద్ర, వైద్య సిబ్బంది రాధాకృష్ణ, రాజ్‌కుమార్, అప్పారావు, భద్రకాశి, సరోజిని, విద్యావ్యమ్మ, అనంతలక్ష్మి, సుభాషిని, విద్యా కమిటీ ఛైర్మన్ యర్ర సత్యవరహాలబాబు, గుడివాడ శ్రీను, ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.



జగన్నాథపురంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మెట్టలో మూడు రోజులుగా ముసురు

జలకళను సంతరించుకున్న సాగునీటి చెరువులు

తొండంగి అర్బన్: మూడు రోజులుగా వీడని ముసురుతో మెట్టలో మోస్తరు వర్షాలు కురిసాయి. సాగునీటి చెరువులన్నీ జల కళను సంతరించుకున్నాయి. తొలకరి తొలిదశలో మోస్తరు వర్షాలు కురిశాయి. ఆ స్థాయిలో మళ్లీ రెండురోజుల నుంచే వర్షాలు కురుస్తున్నాయి. పుష్కర ఎత్తిపోతల కాలువ, అసంపూర్ణ పోలవరం కాలువలన్నీ నీటితో నిండాయి. పోలవరం అసంపూర్ణ కాలువలు నీటితో నిండడం వల్ల ఖరీఫ్‌లో వర్షాలు ముఖం చాటేసినా పంటలను కాపాడుకునేందుకు ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని తోడుకునేందుకు రైతులకు వీలు చిక్కింది. దశాబ్ద కాలంగా రైతులు ఈ విధానం ద్వారానే అత్యవసర సమయాల్లో పంటలను కాపాడుకుంటున్నారు. తొలిదశలో వరినాట్లు చురుగ్గా మొదలైనా తదుపరి వర్షాలు తగ్గు ముఖం పట్టడంతో నాట్లు ఆగిపోయాయి. కొన్ని చోట్ల నాట్లు ఎండిపోయాయి. దీంతో రెండు రోజులుగా కురిసిన వర్షంతో పంటలు జీవం పోసుకున్నాయి. రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. ప్రస్తుతం నాట్లు ఊపందుకున్నాయి. కొన్ని చోట్ల చెరువుల్లోకి పూర్తిగా నీరు చేరకున్నా ఇప్పట్లో ఇంకా రెండు, మూడు వర్షాలు పడి చెరువులు నిండితే ఇక నీటికి ఢోకా ఉండదని రైతులు అంటున్నారు.



రెండు రోజులుగా కురిసిన వర్షానికి ఎర్ర నీటితో నిండిన సాగునీటి చెరువు

● **తునిరూరల్**

వివాహిత ఆత్మహత్య

తుని: స్థానిక రాజీవ్ గృహకల్పలో నివాసముంటున్న నాగమణి(25) ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొంది. నాగమణి పట్టణంలోని నాగలక్ష్మీ ఆసుపత్రిలో పనిచేస్తోంది. మూడు రోజులుగా ఆమె పనికి వెళ్లడం లేదు. ఆదివారం ఉదయం నాగమణి భర్త లోవరాజు పనికి వెళ్లిన అనంతరం ఫ్యాన్ కు చీరతో ఉరివేసుంది. ఉదయం నుంచి నాగమణి బయటకు రాకపోవడంతో స్థానికులు గమనించి కిటికీలోంచి చూడగా ఆమె ఉరి వేసుకున్నట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న ఎస్సై జగన్మోహనరావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

‘మదర్ థెరిస్సా’కు చీరల అందజేత

అన్నవరం: సత్యదేవా స్వచ్ఛంద సంస్థ చేసిన హెల్త్‌కేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం చీరలను పంపిణీ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా కోడమవేలులోని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్టుకు అందజేశారు. ట్రస్టు ప్రతినిధి సీహెచ్ స్వామికి హెల్త్ కేర్ సొసైటీ కార్యదర్శి పడిలం బెనబాబు, సత్యదేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దేవాక వీర్రాజు అందజేశారు. సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఇండుగబిల్లి నూకరాజు, దాసరి స్వామి, బళ్ళ కృష్ణ, గంపల మణికుమార్ పాల్గొన్నారు.



మదర్‌థెరిస్సా ట్రస్టుకు చీరలు అందిస్తున్న బెనబాబు

‘సాయి అన్నపూర్ణ’ వార్షికోత్సవం

తుని: సాయి అన్నపూర్ణ సేవా సంస్థ వార్షికోత్సవ స్థానిక పెంటకోట రోడ్డులోని వృద్ధాశ్రమంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కలిదిండి సత్యనారాయణ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు బుచ్చిరాజు హాజరై మాట్లాడారు. సాయి అన్నపూర్ణ సేవా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. భవిష్యత్ లో మరింత మందికి సేవలందించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి అందరికి పంచారు. కార్యక్రమంలో టీవీ శ్రీనివాసరావు, కిషోర్‌రెడ్డి, సూరిపండు తదితరులు పాల్గొన్నారు.



వార్షికోత్సవంలో కేక్ కట్‌చేస్తున్న దృశ్యం

● సినిమా గైడ్

తుని:	
వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం
పాయకరావుపేట:	
గౌతమ్	దర్శకుడు
సాయిమహల్	గౌతమ్
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సబ్‌కలెక్టర్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉందని సబ్‌కలెక్టర్ విజయరామరాజు తెలిపారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డివిజన్‌లోని అన్నిశాఖల అధికారులు ఉన్నతాధికారులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని మండలాలు, పంచాయతీ అధికారులు, సిబ్బంది అనుమతి లేకుండా వారి పరిధి దాటి వెళ్లరాదని సూచించారు. వర్షాభావంవల్ల ఇబ్బందులుఉంటే ఆయా ప్రాంతాల్లో సహాయ కచర్యలు చేపట్టేందుకు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

చింతలేని జీవితం ఆనందదాయకం

● చింతా నిశ్చింతా పుస్తకావిష్కరణలో పలువురు వక్తలు



పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరంరూరల్: చింతలేని జీవితం ఆనందదాయకం అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. రాజమహేంద్రవరంరూరల్ మండలం కోలమూరు పంచాయతీ పరిధిలోగల కొంతమూరులో విశ్వనాథం అచ్యుతరామయ్య కళ్యాణ మండపంలో తెలుగు రథం నిర్వహణలో సాహిత్య సాంస్కృతిక సామాజిక వికాశ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చింతా నిశ్చింతా పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం పీఠాధిపతి యండ్లూరి సుధాకర్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆదాయపు పన్ను శాఖాధికారి వీవీఎస్ రామావతారం గ్రంధావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలేని జీవితం ప్రతిమనిషికీ ఆనందదాయకంతోపాటు ఆయుష్షు కూడా పెంచుతుందన్నారు. మనిషిలో కోరికలు ఉండాలిగాని మితిమీరిన కోరికలు ఉండకూడదన్నారు. అసూయ ద్వేషాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రొవ్విడి పట్టాభిరామారావు రచించిన చింతా నిశ్చింతా పుస్తకం ప్రతి ఒక్కరూ చదవాలని దీనిద్వారా విలువలు నేర్చుకునేందుకు ఈ పుస్తకం దోహదపడుతుందని సాహితీవేత్త డాక్టర్ ఆర్.నాగేశ్వరరావు అన్నారు. పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

సిద్ధమైన సిద్ధి వినాయకులు

● ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో అద్భుత శిల్పాలు

కడియం: వీధివీధినా ఏటేటా వినాయక చవితి ఉత్సవ పందిళ్లు పెరిగాయి. ఈ నేపథ్యంలో ప్రతి ప్రాంతంలో ఓ ఉత్సవ గణపతిని నిలబెడుతున్నారు. తొమ్మిది రోజుల చవితి వేడుకలు చేయడం, చివరిరోజున విగ్రహాన్ని నిమజ్జనం చేయడం ఎక్కడచూసినా వైభంగా జరుగుతోంది. ఈనేపథ్యంలో రాజస్థాన్‌కళాకారులు మన రాష్ట్రంలో జీవనోపాధి కోసంవచ్చి శిబిరాలను ఏర్పాటు చేసుకొని ఏడాది పొడవునా విగ్రహాలు తయారుచేసి వాటిని చవితి పండుగకు అమ్ముతున్నారు. కడియం మండలంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట, వేమగిరి గట్టు ప్రాంతంలో గత పదేళ్లగా రాజస్థాన్ శిల్పులు రెండు శిబిరాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవ గణపతుల ను తయారు చేస్తున్నారు. పది కుటుంబాలు కలిపి బృందంగా ఏర్పడి ఏడాది పొడవునా బొమ్మలుచేసే పనిలో నిమగ్నమవుతున్నారు. మంచి ఉపాధి లభించడంతో గణేశుని బొమ్మలతోపాటు రకరకాల బొమ్మలు తయారు చేస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో నీటిలో వేయగా కరిగేలా చేయడంలో వీరు సిద్ధహస్తులు.

చాలా తేలిగ్గా ఉండి గణపతిని ప్రతిష్ఠించడానికి, నవరాత్రులు అనంతరం నిమజ్జనానికి అనువుగా ఉండే బొమ్మలు తయారు చేస్తున్నారు. ఆధునిక చిత్రకళకు అనుగుణంగా కోకొల్లలు రూపాల్లో గణపతిని చిత్రీకరించి చిత్రానికి అనుగుణంగా బొమ్మలను శిల్పులుగా మలిచి ఆధునిక ఫ్లోరెస్సెంట్ కలర్‌లో చూడగానే కనువిందు చేసేట్టు బొమ్మలను తయారుచేస్తున్నారు. ఏడాది అంతా తయారుచేసిన బొమ్మలకు చివరి వారంలో రంగులు అద్దుతారు.





కడియంలో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్న దృశ్యం

రంగు రంగుల వివిధ ఆకారాల్లో ..

ఎంత పెద్ద బొమ్మ అయినా క్షణాల్లో రంగులువేసి తయారు చేయడంలో వీరికి ఉగ్గుపాలతో పెట్టిన విద్య. భక్తులు కోరిన విధంగా బొమ్మలను తయారుచేసి కావలసిన రంగులు అద్ది చక్కని గణపతులను అందిస్తారు. ఈ నేపథ్యంలో కడియం, వేమగిరి వినాయక విగ్రహాల శిబిరాలవద్ద కొనుగోలుదారులు, భక్తులు, వాహనాలతో కళకళలాడుతున్నాయి. రెండు అడుగుల విగ్రహం నుంచి 15అడుగుల విగ్రహం వరకు వీరు తయారు చేస్తున్నారు. ఉత్సవస్థాయిని బట్టి భక్తులు వారికి కావలసిన గణపతి విగ్రహన్ని కొనుగోలు చేసి 'గణపతి బప్పా మోరియా' అంటూ వాహనాలపై తీసుకెళుతున్నారు.

విద్యాలయాల వద్ద చెత్త

దుర్గంధంతో విద్యార్థుల ఇబ్బంది

మధ్యాహ్నం భోజన వేళలో అవస్థలు

వ్యర్థాల్లో తిరిగాడుతున్న పందులు



చున్నీలాల్ స్కూల్ వద్ద చెత్త

దేవీచౌక్(రాజమహేంద్రవరం): ఎక్కడా చోటే కరువైనట్టు నగరంలోని పలు విద్యాలయాలవద్దే చెత్త వేస్తున్నారు. విద్యాలయాలు అంటే భావిభారత పౌరులను తీర్చిదిద్దే ఆలయాలు. ఎంతోమంది పిల్లలు విజ్ఞానంతోపాటుగా బుద్ధులు, సుద్దులు నేర్చుకునే పవిత్ర ప్రదేశాలు. పూర్వంతో పోల్చుకుంటే కొంత కాలంగా పాఠశాలలపై ప్రభుత్వాలు ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నాయి. ప్రతి బడిఈడు పిల్లవాడు పాఠశాలలో ఉండే విధంగా చర్యలు చేపడుతున్నారు. బడి ప్రాంగణాలు పరిశుభ్రంగా పచ్చదనంతో ఉంటే విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పడి విద్యల్లో మరింతగా రాణించే అవకాశం ఉందనేది నిపుణులు చెబుతున్న మాట. ఆ మేరకు ప్రభుత్వం బడిని అందంగా, ఆహ్లాదంగా మలచడానికి ప్రాధాన్యమిస్తోంది. పిల్లలను ఆకర్షించే రంగురంగుల పెయింటింగ్స్ వేసి మంచి మొక్కలు నాటుతున్నారు.

ఈ స్పృహ కోల్పోయిన కొంతమంది విద్యాలయాల పక్కనే చెత్త, వ్యర్థాలను పారవేస్తున్నారు. వారించాల్సిన సంబంధిత సిబ్బంది, వారూ అదే పనిచేస్తుండడం గమనార్హం. ఈ విధానం పలు ప్రభుత్వ పాఠశాలలవద్ద కనిపిస్తుంది. ప్రైవేటు విద్యా సంస్థలు, పాఠశాలల దగ్గర చెత్త వేస్తే ఊరుకునే పరిస్థితి ఉండదు. అదే ప్రభుత్వ పాఠశాలలైతే పట్టించుకునేవారు దాదాపుగా ఉండరు. పారిశుద్య సిబ్బంది, అధికారులకు కూడా ఈ చెత్త కనబడకపోవడంపై స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

దుర్గంధం, పందులు..

మనం వెళ్లేటప్పుడు రహదారి పక్కన వ్యర్థాలు ఉంటే ముక్కు మూసుకుని కొంత అసహనానికి గురవుతాం. అలాంటి చెత్త విద్యాలయాల పక్కన ఉంటుంది. దీంతో దుర్గంధం వెదజల్లి పిల్లల ఏకాగ్రతపై ప్రభావం చూపెడుతుందని పలువురు ఉపాధ్యాయులు వాపోతున్నారు. పాఠశాల, ప్రాంగణం ఎంత పరిశుభ్రంగా ఉంచుతున్నప్పటికీ ఈ దుర్వాసన ఆహ్లాద వాతావరణాన్ని పాడుచేస్తుందని అంటున్నారు. కనీస ఆలోచన లేకుండా తరగతి గదులకు ఆనుకుని ఉండే ప్రహరీ పక్కన వ్యర్థాలను పడేస్తున్నారు. వర్షంపడి కొద్దిగా తడిస్తే వెలువడే చెడు వాసనతో విద్యార్థులు తరగతి గదుల్లో కూర్చోలేని పరిస్థితి. దీంతో పాఠాలపై దృష్టి కంపువైపుగా వెళ్తోంది. మధ్యాహ్న భోజన సమయంలో ఇబ్బందిగా ఉంటుందని విద్యార్థులు చెబుతున్నారు.



బర్మా కాలనీ పాఠశాల వద్ద చెత్తలో తిరిగాడుతున్న పంది

నగరంలో ఈమధ్య కాలంలో విపరీతంగా పెరిగిన పందుల సంతతి విద్యాలయాలవద్ద వ్యర్థాలకు చెల్లాచెదురు చేస్తూ తిరుగాడుతున్నాయి. ఈ పందులు పెద్దవాళ్లపైకే దురుసుగా వస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ ఉంటాయి. అలాంటిది పిల్లలపైకి వచ్చి ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరనేది పలువురి ప్రశ్న. ఇటీవల కావలి సంఘటన దృష్టిలో పెట్టుకునైనా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం గుర్తుచేస్తున్నారు.

ఇంకెక్కడా చోటే లేదా?

చెత్త వేయడానికి కొద్దిపాటి స్థలమే లేనట్టు పాఠశాలల పక్కన వేస్తుండడంపై పలువురు విమర్శిస్తున్నారు. పిల్లలు ఉదయం పాఠశాలకు వచ్చేప్పుడు కూడా అసౌకర్యానికి గురతున్నారని అంటున్నారు. వెంటనే అన్ని పాఠశాలలవద్ద పరిశీలించి చెత్తను తొలగించడంతోపాటుగా పాఠశాల పరిసరాల్లో వ్యర్థాలను వేస్తూ అపరిశుభ్రం చేస్తున్న వారిపై, దాన్ని చూసీచూడనట్లు వదిలేస్తున్న సంబంధిత సిబ్బందిపై కఠినచర్యలు తీసుకోవాలని, ఉన్నతాధికారులు ఈ విషయంలో వెంటనే కల్పించుకోవాలని కోరుతున్నారు.

దివంగత ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి



రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పిస్తున్న గోలి రవి

రాజమహేంద్రవరం సిటీ: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి రాజమహేంద్రవరంలో పలు ప్రాంతాల్లో నిర్వహించారు. 36వ డివిజన్‌లో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గోలి రవి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక చర్చిగేట్ వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్‌వీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఎన్‌వీ శ్రీనివాస్, అంకం గోపి, అబ్దుల్ షరీఫ్, ముళ్ల మాధవ్, ఉసురుమర్తి ఆనంద్ పూలమాలలతో నివాళులర్పించారు. నలబాటి శ్యామ్, సైలాపు సతీష్, మర్రి రాజారావు, చాపల చినరాజు, వెంకటేశ్వరరావు, జిలానీ, కొవ్వూరు శ్రీనివాస్, రవీంద్ర, పట్నాల శ్రీనివాస్, దాసి ప్రవీణ్, రవి, కిరణ్, అనంతకుమారి, ఎంఎస్ చౌదరి, ప్రభు పాల్గొన్నారు.

ఘనంగా శ్యామలాంబ అమ్మవారి అన్న సమారాధన

గోదావరి సిటీ: స్థానిక ఐదో డివిజన్ శ్రీవేంకటేశ్వర మఠం వీధిలో 66వ శ్రీశ్యామలాంబ అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా మూడువేల మందికి భారీ అన్నదానం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా వైసీపీ సిటీ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు అన్నసమారాధన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు బోసు సాయిబాబా, కుక్క తాతాబ్బాయి, కనికినీడి వెంకటేశ్వరరావు, పిల్లా వెంకటేశ్వరరావు, ముక్కా బాలరాజు, నీలంశెట్టి సూరిబాబు, కర్రి నాగేంద్రరావు, అమరపల్లి వారబాబు, కుడుపూడి వెంకట చలపతిరావు, బల్లా ప్రసాద్ యాదవ్, ముచ్చకర్ల రాజు, పిల్లా ప్రసాద్, బట్లంకి దుర్గ, బూడిద మహాలక్ష్మి పాల్గొన్నారు.



బీపీ, షుగరు వ్యాధుల చికిత్సా శిబిరం

రాజమహేంద్రవరం అర్బన్: హెల్త్ ఎడ్యుకేషన్, ఎయిడ్స్ అవేర్‌నెస్ లిటరరీ సొసైటీ (హీల్స్) ఆధ్వర్యంలో శాటిలైట్ సిటీలో ఆదివారం ఉచిత రక్తపోటు, షుగరు వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించారు. హీల్స్ అధ్యక్షుడు డాక్టర్ వివి కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్యశిబిరాన్ని ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకాశం గౌరీష్‌బాబు పర్యవేక్షించారు.

ఈ వైద్యశిబిరంలో సుమారు రెండు వందలమందికిపైగా షుగరు, బీపీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసినట్టు గౌరీష్‌బాబు తెలిపారు.

● మినీ ఇంటర్వ్యూ



రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం

ఎల్.గౌరినాయుడు,
సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కడియం

●ప్రమాదాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. వేమగిరి జాతీయరహదారి ప్రక్కన శిబిరాన్ని ఏర్పాటు చేశాం.

● ఏమేమి చర్యలు తీసుకుంటున్నారు?

హెల్మెట్ లేకుండా, సీటుబెల్టు ధరించకుండా కారు నడపడం, ట్రిపుల్ రైడింగ్, మద్యం తాగి, అతివేగంగా వాహనం నడపడం వంటి వారిని గుర్తించి అవగాహన కల్పిస్తున్నాం.

●ఎటువంటి అవగాహన కల్పిస్తున్నారు?

ప్రమాదాల అనర్థాలను వివరిస్తున్నాం. వారి చేత సంతకం తీసుకుని రాజమహేంద్రవరం అర్బన్ పోలీసుశాఖవారి ప్రమాణపత్రం ఇస్తున్నాం.

● వాహనదారుల వివరాలు సేకరిస్తున్నారా ?

వాహనదారుల వివరాలు, చిరునామా, సెల్ నెంబర్, వాహనం నెంబర్, వివరాలు తీసుకుని పోలీసుశాఖ వారి ప్రమాణపత్రం పుస్తకంలో పొందుపరుస్తున్నాం. అదే వివరాలతో వాహనదారులకు కౌంటర్ ఫైల్ ఇస్తాం.

● కడియం

నర్సరీలకు తీరని విద్యుత్ సమస్య

● తగ్గిన అమ్మకాలు

కడియం: మొక్కల ఉత్పత్తిలో దేశవ్యాప్తంగా ప్రాముఖ్యత ఉన్న కడియం నర్సరీలకు వరుస సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈఏడాది వర్షపాతం ఆశాజనకంగానే ఉన్నప్పటికీ దేశంలో మారిన ఆర్థిక సంస్కరణల ప్రభావం నర్సరీ రంగంపై పడింది. గత ఏడాది చివరిలో పెద్దనోట్ల మార్పిడి నుంచి మొదలైన సమస్య ఇప్పటికీ సర్దుకోలేదనే విషయం ప్రస్తుతం నర్సరీ మార్కెట్‌ను చూస్తే అర్థమవుతోంది.

తగ్గిన ఎగుమతులు

నిత్యం కడియం మండలంనుంచి సుమారు 200నుంచి 300 లారీల మొక్కలు ఎగుమతి అయ్యేవి. ప్రస్తుతం అవి 100లోపే పరిమితం అయ్యాయని నర్సరీ రైతులు చెబుతున్నారు. మరో ప్రక్క కడియం మండలానికే పరిమితమయ్యే నర్సరీలు ఆలమూరు, మండపేటరూరల్, రాజానగరంమండలాలకు విస్తరించాయి. మూడువేల ఎకరాల్లో ఉండే నర్సరీల విస్తీర్ణం 5వేల ఎకరాలకుపైగా దాటింది. అమ్మకాలు 30నుంచి 40శాతం మాత్రమే జరుగుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నర్సరీ రైతులకు అందని సాంకేతిక సలహాలు

ఆర్నమెంటల్ రకాల ఉత్పత్తికి సాంకేతిక నైపుణ్యం నర్సరీరైతులకు అందించాల్సి ఉంది. దీంతో పూనే, కలకత్తా, బెంగుళూరు తదితర ప్రాంతాల నుంచి పలు రకాలను ఇక్కడకు తీసుకొచ్చి వాటిని పెద్ద బ్యాగుల్లోకి మారుస్తూ ఉత్పత్తి నైపుణ్యాన్ని నర్సరీ రైతులు సాధించారు. ఈవిధంగానే పెద్దఎత్తున ఆర్నమెంటల్ రకాల మొక్కలను నర్సరీ రైతాంగం తయారు చేస్తున్నారు. వాటికి మార్కెట్లో విపరీతమైన గిరాకీ ఉన్నప్పటికీ నర్సరీ వ్యాపారులలో మాత్రం పోటీ ఉంది. ఒకప్పుడు పండ్ల రకాల తయారీకి పెట్టింది పేరుగా నిలిచిన కడియంలో ఆ మొక్కల ఉత్పత్తి కొంతమేర తగ్గింది. పశ్చిమగోదావరి జిల్లా పరిసర ప్రాంతాల నుంచి కొబ్బరి, మామిడి తదితర పండ్ల రకాలను దిగుమతి చేసుకునే పరిస్థితి తలెత్తింది.

బ్యాంకు రుణాలపైనే నర్సరీలు

కడియం నర్సరీ రైతులు ఎక్కువ బ్యాంకు రుణాలపైనే ఆధారపడి వ్యాపారం కొనసాగిస్తుంటారు. ప్రస్తుతం ఆర్థికసంవత్సరం సమీపిస్తున్న తరుణంలో బ్యాంకులు కూడా రుణాల చెల్లింపుపై ఒత్తిడి తెస్తున్నారు. జీఎస్‌టీ నుంచి మొక్కలకు మినహాయింపు లభించింది. ఈ అంశం ఈఏడాది కొంత ఊరట కలిగించిందని చెప్పవచ్చు.

వెంటాడుతున్న విద్యుత్ సమస్య

విద్యుత్ సమస్య కడియంనర్సరీ రైతాంగానికి భారంగా మారింది. తెలంగాణా ప్రభుత్వం మాదిరిగా తమకు కూడా ఉచిత విద్యుత్ అమలు చేయాలని నర్సరీ రైతులు పోరాడుతున్నారు.

అందని ఉద్యానవనశాఖ సహాయం

ఉద్యానవనశాఖ నుంచి నర్సరీ రైతులకు ఏ మాత్రం సహాయంగానీ, సూచనలు, సలహాలు ఇవ్వలేదని నర్సరీ రైతులు చెబుతున్నారు. నర్సరీ రైతులకు అవగాహన కల్పించలేని స్థితిలో ఉద్యానవనశాఖ ఉందని చెప్పవచ్చు.



కడియం నర్సరీలు







మండలంలో పాడైపోయిన రోడ్లు

అస్తవ్యస్తంగా రహదారులు

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

కడియం: మండలంలో దున్నపోతుల పుంత నుంచి మాధవరాయుడుపాలెం, గుబ్బలవారిపాలెం, దామిరెడ్డిపల్లి గ్రామాలకువెళ్లే రహదారి, కడియపులంక క్రాసురోడ్డు నుంచి దామిరెడ్డిపల్లి, మాదవరాయుడుపాలెం, మురమండ, గ్రామాలకు చేరుకునే రోడ్లు పూర్తిగా పాడైపోయాయి. ఈ రోడ్డుగుండా నిత్యం నర్సరీలకు మొక్కల కోసం వెళ్లే లారీలతో ఈ రహదారులు పూర్తిగా పాడైపోయాయి. వర్షాకాలం కావడం భారీగా గోతులుపడి, రోడ్డు బురద మట్టితో జారిపోతూ ఈ రోడ్డులో అనేకమంది పడిపోయి క్షతగాత్రులు అవుతున్నారు. దీంతో వాహనదారులు అవస్థలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు నానా ఇక్కట్లు పడే పరిస్థితి నెలకొంది. మండలంలో రహదారులు పుష్కరాలను పురస్కరించుకుని బాగుపడ్డాయని, ఈరోడ్లను కూడా మెరుగుపర్చాలని పలువురు కోరుతున్నారు. తమ గ్రామాలకు వెళ్లాలంటే దగ్గరిదారి అని ఈరోడ్డు పాడవడంతో ఇబ్బందులకు గురికావల్సివస్తోందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.

వర్షాలతో రోడ్డు బురదమయంగా మారడంతో ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ రోడ్ల విషయంలో చర్యలు తీసుకుని రోడ్లను మెరుగుపరచాలని రైతులు, పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

● మహిళలకు చీరలు, స్వీట్లు పంపిణీ

ధవళేశ్వరం: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ధవళేశ్వరం రథం వీధి సెంటర్లో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్, కార్పొరేటర్ రాయుడు సతీష్, పార్టీ పట్టణాధ్యక్షుడు దంగుడుబియ్యం నారాయణ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహిళలకు చీరలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశం మరువలేని నాయకుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. తెలుగురాష్ట్రాలలో కాంగ్రెస్‌పార్టీకి పూర్వవైభవం తీసుకురావడమే రాజీవ్‌గాంధీకి ఘనమైన నివాళి అని దీనికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మస్తాన్ బేక్, దేవదాసి త్రిమూర్తులు, దోమా విజయభాస్కర్, బొడ్డేటి శివాజీ, మెండా చినబాబు, బటానీ జోషిబాయ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పేదల కోసమే 'పేదల సంఘం'

గోకవరం: నిరుపేదలను ఆదుకునేందుకు గోకవరంలో పేదల సంఘం ఏర్పాటైంది. రమాసత్యనారాయణస్వామి ఆలయంలో ఆదివారం సంఘానికి సంబంధించిన కార్యవర్గం ఏకగ్రీవమైంది. గౌరవ అధ్యక్షుడిగా దాసరి ధర్మరాజు, అధ్యక్షుడిగా వరసాల ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా బొర్రా రాజేష్, కార్యదర్శిగా అల్లాడ హరికృష్ణ, కోశాధికారిగాకొలపాకుల ప్రకాష్, జాయింట్ కోశాధికారిగా జయవరపు శ్రీనువాస్ ఎన్నికయ్యారు. ప్రసాద్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం తమ సంఘం పాటుపడుతుందన్నారు. గ్రామానికి చెందిన గుర్రం జ్యోత్స్న అనే ఇంటర్ విద్యార్థినికి రూ.2వేలు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మానవ హక్కుల చైర్మన్‌గా ఏడుకొండలు

గోకవరం: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మానవ హక్కుల డిపార్ట్‌మెంట్ చైర్మన్‌గా గోకవరం మాజీ జడ్పీటీసీ గుల్లా ఏడుకొండలు నియమితులయ్యారు. పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి నుంచి ఆదివారం నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు.

● సినిమా గైడ్

వీఎస్ మహల్	ఫిదా
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	నేనే రాజు నేనే మంత్రి
మురళీకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి

బీసీల్లో చేర్చాలని కాపు యువత నిరసన



కాపు యువత ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న దృశ్యం

కడియం: తమను బీసీల్లో చేర్చాలని ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా బుర్రిలంకలో కాపు యువత ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపులను బీసీల్లో చేరుస్తామని ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. న్యాయమైన కోర్కెల కోసం శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న తమ జాతిని పోలీసులచేత అణగదొక్కించడం దారుణం అన్నారు. కాగడాలు పట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో బుర్రిలంకకు చెందిన పలువురు కాపుయువత పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

కడియం: దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేమని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తాడాలకొండ్రాజు పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ 74వ జయంతి కార్యక్రమం పురస్కరించుకుని ఆదివారం కడియం దేవీచౌక్ సెంటర్లో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చిలుకూరి నాగేశ్వరరావు, తాడాల రాదాకృష్ణ, తీగిరెడ్డి సూరిబాబు, తాతబాబు, రాజీవ్, విజయరాయుడు తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కొండ్రాజు